

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 301, పేజీలు : 12 వెల : 6.50


పార్లమెంట్ సందర్భంగా రేపు అఖిలపక్ష భేటీ

కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు: ఏడుగురు సజీవ దహనం

5లో

# జలయజ్ఞంలో మరో మైలురాయి



గురువారం అవుకు టన్నెల్ వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలు సస్యశ్యామలం

### ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సాగునీరు

### అవుకు ప్రాజెక్టు కోసం రూ. 1501.74 కోట్లు

### రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేసిన సిఎం జగన్

**అవుకు/బనగానపల్లె,నవంబర్30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అవుకు ప్రాజెక్టుకు సంబంధించిన అవుకు టన్నెల్-2ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేయడానికి చేపట్టిన అవుకు టన్నెల్-2ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేశారు.గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం ద్వారా గోరుకల్లు జలాశయానికి మరియు అవుకు జలాశయానికి తరువాత గండికోట జలాశయానికి తరలించే ప్రక్రియలో అంతర్గతమైన అవుకు టన్నెల్‌ను రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. రాయలసీమ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ గాలేరు-నగరి సుజలస్రవంతిలోభాగంగా రూ.567. 74కోట్ల వ్యయంతో పూర్తిచేసిన అవుకు ప్రాజెక్టు మొదటి మరియు రెండుటన్నెళ్లను ఇతర అనుబంధ పనుల్లో భాగంగా కూడా ఇప్పటికే రూ.934కోట్ల విలువైన పనులు పూర్తిచేసిన పనులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితంచేసి గోరుకల్లు రిజర్వాయర్ నుండి అవుకు రిజర్వాయర్‌కు 20వేల క్యూసెక్కుల నీటిని అవుకు మండలంలోని మెట్టుపల్లి వద్ద విడుదల చేశారు.

ఈ పథకం ద్వారా శ్రీశైలం కుడిగట్టు కాలువ కింద 1.5లక్షల ఎకరాలకు సాగునీటి సరఫరా, గాలేరు-నగరి సుజలస్రవంతి పథకం కింద గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, మైల వరం, పైడిపాలెం తదితర రిజర్వాయర్లకు ≫2

# మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో సర్కార్లు తారుమారు!

## తెలంగాణలోనూ అదేతీరు!

### చత్తీస్‌ఘర్‌లో పోటాపోటీ, మిజోరమ్‌లో ఎంఎన్ఎఫ్, జడ్పిఎందే హవా?

## ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశవ్యాప్తంగాఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో ఫలితాల అంచనాలను సర్వే సంస్థలు వెల్లడించాయి. మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ; మిజోరమ్ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో అంచనాలు తారుమారు అవుతున్నాయి. గతంవరకూ ఉన్న ప్రభుత్వాలస్థానంలో కొత్త పార్టీప్రభుత్వాలు వస్తాయన్న అంచనాలు అభ్యర్థులను కలవరపెడుతున్నాయి. మొత్తం ఐదు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ సరళి అధారంగా వివిధ సర్వేసంస్థలు విభిన్న ఫలితాలు ప్రకటించాయి. రాజస్థాన్‌లో అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ముఠా రాజకీయాలు, వేరుకుంపట్లు వెంటాడుతున్నాయి. బిజెపికే అక్కడ ఎక్కువ మెజార్టీ లభిస్తుందని సర్వేలు చెపుతున్నాయి.

ఇక ఛతీస్‌ఘర్‌లో కూడా కాంగ్రెస్‌ను వెన్నంటే బిజెపి నడుస్తోంది. పోటాపోటీగా రెండుపార్టీలున్నాయి. ఇక మధ్యప్రదేశ్‌పరంగాచూస్తే అధికార బిజెపికి కాంగ్రెస్ గట్టిపోటీ ఇస్తోంది. ప్రస్తుతపోలింగ్ సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్‌కే ఎక్కువస్థానాలు లభించేటట్లుగా ఉంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయడం ద్వారా బిజెపి అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుం అంచనాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. ఇక ఈశాన్యంలోనిమిజోరమ్‌లో అయితే మిజోప్రాబల్యం ఎక్కువ ఉంది. ఎంఎన్ఎఫ్, జడ్‌పిఎంలే ఎక్కువస్థానాలు గెలుచుకోగలవన్న అంచనాలున్నాయి. కాంగ్రెస్, బిజెపిలకు నామమాత్రంగా మాత్రమే సీట్లు లభించే ఛాన్స్‌లు ఎక్కువ ఉన్నట్లు సర్వేలు చెపుతున్నాయి.

**రాజస్థాన్‌లో..**

| మొత్తం 199 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సిసర్వేలో | 94-114 | 71-91 | 00 |
| ఇండియాటుడే | 80-100 | 86-106 | 1-2 |

≫2

# ఇక విలేజి డిజిటల్ లైబ్రరీలు

## త్వరలో పలు పంచాయితీల్లో అందుబాటులోకి

### తొలి విడతలో 4530 గ్రామాల్లో ఏర్పాటు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అంతర్జాలం (ఇంట ర్నెట్) ఏర్పాటు,డిజిటల్ గ్రంథాలయాల నిర్మాణం దిశలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం వేగవంతంగా అడుగులు ముందుకు వేస్తోంది, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకునే దిశలో గ్రామాలకు ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని సిఎం జగన్ ప్రకటించారు.ఆ దిశలోనే పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సాంకేతిక అంశాలపై ఇకపై గ్రామాలు పట్టణాలపై ఆధారపడే పరిస్థితి ఉండదన్నారు.అనుకున్న నిర్దేశిత వ్యవధిలో డిజిటల్ లైబ్రరీలను పూర్తి చేయాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.

అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు.అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు. వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వివరాలు తీసుకున్నారు.ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటి ప్రగతి ఎంత వరకువచ్చిందని అధికారులను సిఎంజగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేది కనేఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్ తెలిపారు.

తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతిత్వరలో పూర్తిస్థాయిలో పూర్తవు తుందన్నారు.ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుం దన్నారు.ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్,సిస్టం చెయిర్స్,ఫ్యాన్లు,ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించు కున్నట్లు వెల్లడించారు. అంత వరకు బాగానే ఉందని వీటిప్రగతి ఎంత వరకు వచ్చిందని అధికారులను సిఎం జగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనే ఉటంకిస్తూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ అతి త్వరలో పూర్తి స్థాయిలో పూర్తవుతుం దన్నారు. ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుంద న్నారు.ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్. యూపీఎస్, ఇంటర్నెట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్ టాప్ టెబుల్స్, సిస్టంచెయిర్స్,ఫ్యాన్లు ,ట్యూబ్ లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు, సిఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నా మ న్నారు. తొలివి డతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.వీటి ఏర్పాటు,నిర్మాణ ప్రగతి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

# అమీర్‌పీర్ దర్గా సందర్శించిన సిఎం జగన్

**కడప, నవంబరు 30, ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్‌పీర్ దర్గాను సందర్శిం చడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డుమార్గాన అమీన్‌పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు దర్గా ప్రతి నిధులు దర్గా సాంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ లాంఛనాలతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలచాదర్ సమర్పిం చారు. ముందుగా పెద్దదర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హారిఫుల్లా హుస్సేని, దర్గా కమిటి సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గాసేవలో నిరంతరం పునీతులవు తున్న దర్గా ముజావర్లు, దర్గా కమిటి సభ్యులను చౌదరి కలీఫాలను దర్గా పీఠాధిపతులు హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు.

అనంతరం దర్గా పీఠాధిపతులచే సూఫీ సర్మాస్త సానీ షిలాక్ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా అలంకరణ చేసి మెడలో షేలా, ఇలాచి ధరింపచేశారు. పీఠాధిపతులతో కలిసి ముఖ్య మంత్రి అమీన్‌పీర్ దర్గా గుమ్మం ముందుకు చేరు కుని అక్కడి నారికేళా రాతిపై కొబ్బరికాయ కొట్టి స్వామివారిని సమర్పించుకున్నారు. అనం తరం ముజావర్లు పూలు, వస్త్రచాదర్, ≫2

# తెలంగాణలో 70% పోలింగ్!

## చెదురుమదురు ఘటనల మధ్య ఓటింగ్ ప్రశాంతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు30:** చెదురుమదురు ఘటనల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మందకొడిగాసాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత పుంజుకుంది. సాయంత్రం వరకు పోలింగ్ వేగంగానేసాగింది. పట్టణప్రాంతాల్లో ఉదయం ప్రముఖులు ఓట్లు వేసినప్పటికీ, తర్వాత సాధారణ ఓటర్లు ముందుకు వచ్చారు. ≫2



గురువారం హైదరాబాద్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో బారులుతీరిన ఓటర్లు

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత

## తెలంగాణ, ఏపి పోలీసుల హైడ్రామా

### ఒకరినొకరు అడ్డుకోవడంతో టెన్షన్, టెన్షన్

### టెంట్లు, ముళ్లకంచెలతో 500 మంది పోలీసులు పహారా

### ఎన్నికల రోజున సెంటిమెంట్ రగిల్చే యత్నం: రేవంత్



డ్యాంపై ముళ్లకంచెను ఏర్పాటు చేసిన దృశ్యం

**హైదరాబాద్,నవంబరు 30,ప్రభాతవార్త :** తెలంగాణలో బుధవారం ఓవైపు బ్యాలెట్ పోరుకు ఇవిఎంలు సన్నద్ధం చేస్తున్న సమయంలో నాగార్జున సాగర్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. సాగర్ డ్యామ్‌పైకి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అధికారులను, పోలీసులను వెళ్లకుండా తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణ పోలీసులు నాగార్జునసాగర్ వైపు వెళ్లకుండా గేటువేసి ఆంధ్రప్రదేశ్ అధికారగణంను అడ్డుకు న్నారు. గేటు తీయమని శాంతి యుతంగా ఎపి అధికారులు చెప్పినా తెలంగాణ పోలీసులు వినలేదు. ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న గేటుకు సంబంధించిన సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగలగొట్టారు. ఎపి ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు వారి సెక్యూరిటీ కల్పించారు. పోలీసుల సహకారంతో సాగర్ డ్యామ్‌పై ఎపి సరిహద్దుల్లో తమ పరిధిలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్రామ్ వద్ద ఇంకా ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. అర్థరాత్రి నుంచి డ్యామ్‌పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు పెద్ద ఎత్తనుచేరుకున్నారు. 26గేట్లులో మధ్యలో 13గేట్ల వద్ద ముళ్ల కంచె, టెంట్లు వేసుకొని మోహరించారు. విద్యుత్ ఉత్పతి చేస్తూ కుడికాల్వకు అధికారులు నీటిని విడుదల చేసుకున్నారు. 5వ గేట్ ద్వారా గంటలకు 500 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ≫2



డ్యాంపై పహారాకాస్తున్న పోలీసులు

# తడలో భారీ వర్షం

## పొంగుతున్న పంట కాలువలు

### జాతీయ రహదారిపైకి నీళ్లు

**తడ, నవంబరు 30 ప్రభాతవార్త:** తమిళనాడులో గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మీద ప్రభావం చూపాయి. గత రెండు రోజులుగా అధిక వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా మండలంలోని పల్లపు ప్రాంతాల్లో జలమయం అయ్యాయి. పంట కాలువలకు వరదనీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పులికాట్ సరస్సు సముద్రంలా నీటి నురగలను సంతరించుకుంది. దీనితో జాలర్లంతా వేట మానుకొని కుప్పాలలోనే ఉంటున్నారు. పులి కాట్ సరస్సు మధ్యలో ఉన్న ఇరకం, వేనాడు దీవులు తుపాను భయంతో అల్లాడుతున్నాయి. తడలో జాతీయ రహదారిపై నీళ్ల ప్రవహిం చాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు వాహ నాల రాకపోకలను క్రమబద్ధీకరించడానికి నడుంకట్టారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సహాయ చర్యలు చేపడుతు న్నారు. ఇదిలావుంటే తడ మండలంలో ఆల స్యంగా వరినాట్లు వేసుకున్న రైతులకు ఈ వర్షం కన్నీళ్లు తెప్పించింది. ఇప్పుడిప్పుడే మందులు వేసుకుంటున్న రైతులు కుండపోత వర్షంతో అవికొట్టుకుపోవడంతో దిగాలు పడ్డారు. పైగా పాముల కాలువ సమీపంలో, కాళంగినది ఒడ్డున నెర్రికాలువ ఆయకట్టు దారులైన తీరప్రాంత గ్రామాల రైతులు పంట పూర్తిగా మునిగిపోవడంతో తీవ్రంగా నష్టపోయి నట్లు చెప్పారు.



## ఫైబర్ నెట్ కేసు : బాబు ముందస్తు బెయిలుపై

# 'సుప్రీం' విచారణ 12కు వాయిదా

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిల ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణ డిసెంబరు 12వ తేదికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.12వ తేదీ మధ్యాహ్నం 2 గంట లకు పిటిషన్‌ను విచారిస్తామని, అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి గత నెల 13,17,20 తేదిల్లోను,నవంబరు 9 తేదిల్లో ఇదే పిటిసన్ సుప్రీం కోర్టు ధర్మాసనం ముందుకు వచ్చింది.అయితే ఈకేసు విచారణకు సంబంధించి నిర్ణయం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో క్వాష్ పిటషన్ దాఖలు చేసి ఉన్నారు.ఈ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు చేసి ఉంచింది,ఈ తీర్పు వెలువడిన తరువాత ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది. ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టును ఎపి సీఐడీ ఆశ్ర యించింది.అయితే చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చు నని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఈ కేసుకు సంబం ధించిన కీలక అంశం క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉండటం,దీనితోనే ఫైబర్‌నెట్ ≫2



గోరుకల్లు నుంచి టన్నెల్ ద్వారా అవుకు రిజర్వాయర్‌లోకి వెళుతున్న నీటిని పరిశీలిస్తున్న సిఎం, ప్రతినిధులు

# జలయజ్ఞంలో మరో మైలురాయి

రోజుకు 1 టీఎంసీ చొప్పున అదనపు నీటి సరఫరాను వెసులుబాటు ఉంటుందని సిఎం జగన్ మోహన్‌రెడ్డి తెలియజేశారు. ఉమ్మడి కడప, చిత్తూరు,నెల్లూరు జిల్లాల్లో 2.60లక్షల ఎకరాలకు సాగునీరు, 1.31లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 640 గ్రామాల్లోని 20లక్షల మందికి తాగు నీరు అందుతుందని ఆయన తెలియజేశారు. అవుకు ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.1501.74కోట్లను ఖర్చుచేసినట్లు ఆయన తెలియజేశారు.గోరుకల్లు నుండి 20వేల క్యూసెక్కుల సామర్ధ్యంతో 60కిలో మీటర్ల పొడవునా వరద కాలువ కొనసాగింపుగా సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయని అన్ని అవాంతరాలను అధిగమించి ఫాల్ట్ జోన్‌లో 180 మీటర్ల సొరంగ నిర్మాణంతోపాటు లైనింగ్ పనులు పూర్తయ్యాయని కుడి,ఎడమ టన్నెళ్లల్లో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు పూర్తయ్యాయని ఈ పథకంద్వారా రాయలసీమకు మరో 10వేల క్యూసెక్కుల నీరు తరలించే వెసులుబాటు ఉంటుందని గాలేరు-నగరి కాలువద్వారా 15 రోజుల్లోనే గండికోట రిజర్వాయర్ నింపేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు.శ్రీశైలం జలాశయానికి వరద వచ్చే సమయంలో 20వేల క్యూసెక్కుల చొప్పున రాయలసీమకు రోజుకు 2టీఎంసీల నీటిని సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు.ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో ఒక మైలురాయి అని ఆయన తెలియజేశారు. రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం కింద అవుకు రిజర్వాయర్ ద్వారా తక్కువ సమయంలో సాగునీరు సరఫరా చేయవచ్చునని ఆయన తెలియజేశారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యల్లో అవుకు ప్రాజెక్టు ఒకటని ఆయన తెలియజేశారు. ఎస్సార్బీసీ,జీఎన్ఎస్ఎస్ సామర్ధ్యం రెండు కలిపి 30వేల క్యూసెక్కులకు పెంచేందుకు చురుగ్గా పనులు సాగుతున్నాయని ఆయన తెలియజేశారు. రూ.253 కోట్లతో లక్కసాగరం వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ పంప్‌హౌస్ ప్రాజెక్టు చేపట్టి ఇప్పటికే పూర్తిచేసి కర్నూలు,నంద్యాల జిల్లాలకు 77 చెరువులకు సాగునీరు అందించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వేల ఎకరాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం సస్యశ్యామలం చేసిందని ఆయన తెలియజేశారు.

## 12కు వాయిదా

కేసును కలిపి చూడాలని చంద్రబాబు న్యాయవాదులు వాదించిన పరిస్థితుల్లో సుప్రీం కోర్టు ధర్మాసనం ఎపి ఫైబర్‌నెట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబర్12కి వాయిదా వేసినట్లు సమాచారం. ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిసెంబరు 6కి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.ఇసుకకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారన్న అభియోగాలు ఎదుర్కొంటున్న కేసులో చంద్రబాబు హైకోర్టులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారించింది. ఏజీ శ్రీరామ్ అభ్యర్ధన మేరకు బెయిల్ విచారణను డిసెంబరు 6వ తేదికి హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# సర్కార్ తారుమారు!

ఛత్తీస్‌ఘర్‌లో

| మొత్తం సీట్లు 90 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 36-48 | 41-53 | 00 |
| ఇండియా టుడే | 36-46 | 40-50 | 00 |

మిజోరామ్‌లో..

| మొత్తం సీట్లు 40 | కాంగ్రెస్ | ఎంఎన్ఎఫ్ | జడ్‌పిఎం | |
|---|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | | 2-8 | 15-21 | 12-18 |
| ఇండియా టివి సిఎన్ఎక్స్ | 8-10 | 15-21 | 12-18 | |

మధ్యప్రదేశ్‌లో..

| మొత్తం సీట్లు 230 | బిజెపి | కాంగ్రెస్ | బీఎస్పీ |
|---|---|---|---|
| దైనిక్ భాస్కర్ | 95-115 | 105-120 | 00 |
| ఇండియా టుడే | 140-162 | 68-90 | 0-2 |

తెలంగాణలో..

| మొత్తం సీట్లు 119 | బిఆర్ఎస్ | కాంగ్రెస్ | బిజెపి |
|---|---|---|---|
| ఆరా ఎగ్జిట్ పోల్ | 41-49 | 58-67 | 5-7 |
| సిఎన్ఎన్ న్యూస్ | 48 | 56 | 10 |

# 'సాగర్'వద్ద ఉద్రిక్తత

రెండు రోజుల్లో డ్యామ్ డెడ్ స్టోరేజీకు చేరుకోనున్నది. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతాంగం ఆందోళన గురవుతున్నారు. డ్యామ్‌పై ఎపి వైపు వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. సుమారు 500 మంది పోలీసులతో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారులు కలిసి వచ్చిన ఆశాఖ ఉన్నతాధికారులు తమను అడ్డుకున్న డ్యామ్ సిబ్బందిపై అడ్డుకున్నారు. మొబైల్ ఫోన్‌లతో పాటు అక్కడి సిసిటివి కెమెరాలను ధ్వంసం చేశారు. మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి డ్యామ్ వద్ద చేరుకుని ఏపి పోలీసులతో మాట్లాడి ముళ్ల కంచె తొలగించాలని కోరారు. ఏపి పోలీసులు ససేమిరా అన్నారు దీనితో ఆయన వెనక్కి వెళ్లారు .నాగార్జునసాగర్ డ్యామ్ నిర్వహణను కృష్ణా నది యాజమాన్య బోర్డు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది.

నాగార్జునసాగర్ ఘటనపై రేవంత్ స్పందిస్తూ 'ఎన్నికలు వచ్చినప్పుడల్లా తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని రాజకీయ లబ్ది కోసం కెసిఆర్ పన్నాగాలు పన్నుతున్నారు.ఏం ఆశించి ఇలా చేస్తున్నారో కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నది. ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం కేసీఆర్‌కు అలవాటే. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాగర్ డ్యామ్ అక్కడ ఉంటుందని, నీళ్లెక్కడికీ పోవు, సామరస్యపూర్వకంగా ఇలాంటి సమస్య పరిష్కరించుకోవాలి. ఎన్నికలపై ఇలాంటి కుట్రలు పనిచేయవు. దేశంలో నీటి సమస్యలు పరిష్కరించుకుంటున్నప్పుడు రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించుకోలేమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తి ఉన్న వాళ్లని, సమస్యను అర్థం చేసుకోలేరనే భ్రమలో ఉన్నారు. పోలింగ్‌కు ముందురోజు సెంటిమెంట్ రగిల్చేందుకు యత్నించారు అని విమర్శించారు.

కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఘటనపై స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని బిఆర్ఎస్ చేసి ఇంకా తెలంగాణ సెంటిమెంట్ ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ, ఆంధ్ర ఫీలింగ్ తీసుకొచ్చే కెసిఆర్ అండ్ టీమ్ రెచ్చగొట్టే యత్నం చేస్తోంది. నాగార్జునసాగర్ ఇష్యూ ఇప్పుడే ఎందుకు తెరపైకివచ్చింది? తెరవెనుక ఎవరున్నారు? కెసిఆర్ ఫాల్స్ రాజకీయాలు అంటూ తీవ్ర విమర్శలుచేశారు.



అమీన్‌పీర్ దర్గావద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతున్న సిఎం జగన్

# దర్గా సందర్శించిన సిఎం జగన్

సుగంధ పరిమళాల అత్తరుతో కూడిన తట్టను ముఖ్యమంత్రికి అందజేయగా ఆయన తలపై పెట్టుకుని భక్తి పారవశ్యమైన మనసుతో ప్రధాన దర్గాలోపలికి ప్రవేశించారు. అక్కడ పీరుల్లా మాలిక్ జీవసమాధి వద్ద గుడ్డచాదర్, పూలమాల, అత్తరు సమర్పించిన అనంతరం వారు ఫాతెహ నిర్వహించి ప్రార్ధనలు చేశారు. అనంతరం అక్కడి నుండి నేరుగా ఆరీఫుల్లా మాలిక్, అమీన్‌స్వామి మొదలైన 16మంది పూర్వపు పీఠాధిపతుల మజార్ల వద్దకు చేరుకుని గంధం, గుడ్డచాదర్, పూలు సమర్పించారు. అక్కడ ఉన్న పూర్వ పీఠాధిపతుల మజార్లకు పూలు సమర్పించి గురువులకే ప్రార్ధనలు చేయించారు. అక్కడి నుండి అమీన్‌పీర్ దర్గా గ్రంథాలయం చేరుకున్న ముఖ్యమంత్రికి పీఠాధిపతుల వారు దర్గా విశిష్టత, ప్రాశస్త్యాన్ని, చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన సొంత జిల్లాలో ఇలాంటి మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతకుమించి అమీన్‌పీర్ దర్గాను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదరిస్తున్న ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, నగర మేయర్ సురేష్‌బాబు, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, కడప నగరపాలక కమీషనరు ప్రవీణ్‌చంద్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్‌కౌశల్ ఆధ్వర్యంలో అమీన్‌పీర్ దర్గా ప్రాంగణమంతా గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, డీఎస్పీ షరీఫ్, దర్గా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వీర రాణా

**భోపాల్,నవంబరు 30 :** మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారిణి వీర రాణా నియమితులయ్యారు. రాష్ట్ర సిఎస్ గురువారం ఆమె అదనపు బాధ్యతలు స్వీకరి స్తున్నారు. ఈ మేరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వీర రాణా ప్రస్తుతం మధ్య ప్రదేశ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఛైర్ పర్సన్‌గా ఉన్నారు. ఆమె రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు.

రెండుసార్లు పొడిగింపుల తర్వాత పదవీ విరమణ చేయనున్న అవుట్‌గోయింగ్ సీఎస్ ఇక్బాల్ సింగ్ బెయిన్స్ స్థానంలో 1988 బ్యాచ్‌కు చెందిన వీర రాణా నియమితులయ్యారు. 1985 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన బెయిన్స్ పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్ధన మేరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. 2022 డిసెంబర్ 1 నుంచి 2023 మే 31 వరకూ మొదటిసారి పదవీ కాలాన్ని పొడిగించగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 2023 జూన్ 1నుంచి 2023 నవంబర్ 30 వరకు మరోసారి పొడిగించారు.

మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రెండో మహిళగా వీర రాణా రికార్డు సృష్టించారు. 1990 వ దశకం ప్రారంభంలో మధ్యప్రదేశ్‌కు తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఐఎఎస్ అధికారిణి నిర్మలా బుచ్ నియమితులయ్యారు.

ఈమె ఈ ఏడాది జులైలో కన్నుమూ శారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం బెయిన్స్‌కు వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశాన్ని కూడాఏర్పాటు చేసింది. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ నవంబర్ 17న ఎన్నికలు నిర్వహించారు. డిసెంబర్3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# తెలంగాణలో 70% పోలింగ్!

గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లే కూలీలు ఉదయమే ఓటింగ్‌లో పాల్గొని పనులకు వెళ్లారు. ఉదయం 9 గంటల వరకు 8 శాతం పోలింగ్ జరగ్గా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 36.69శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 63.94 శాతం పోలింగ్ జరిగింది. తర్వాత లైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో పోలింగ్ శాతం 70శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత 2018లో 73శాతం పోలింగ్ జరిగింది. సరిహద్దులోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సిర్పూర్, చెన్నూరు,బెల్లంపల్లి,మంచిర్యాల,ఆసిఫాబాద్,మంథని,భూపాలపల్లి,ములుగు, పినపాక,ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. మిగిలిన 106 నియోజకవర్గాల్లో... సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎన్నికల్లో మొత్తం 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అందులో 2068 మంది పురుషులు 221 మంది మహిళలు కాగా... ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. బిఆర్ఎస్ మొత్తం 119 స్థానాల్లో పోటీ చేయగా.. 118 చోట్ల కాంగ్రెస్, 111 చోట్ల బిజెపి పోటీ చేశాయి. భారతీయ జనతా పార్టీ మిత్రం పక్షం జనసేన 8 స్థానాల్లో బరిలో నిలిచింది. సిపిఎం 19,సిపిఐ ఒకచోట,బిఎస్పీ నుంచి 108 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇతర పార్టీలు,స్వతంత్రులు పెద్ద సంఖ్యలో పోటీలో నిలిచారు. అత్యధికంగా ఎల్‌బి నగర్‌లో 48 మంది పోటీ చేస్తుండగా... అత్యల్పంగా నారాయణపేట,బాన్సువాలో కేవలం ఏడుగురు మాత్రమే బరిలో నిలిచారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. 27,094 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాటు చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 80 ఏళ్లు పైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. బ్రెయిలీ లిపిలోనూ ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు ముద్రించారు. ఓటింగ్ శాతం పెంచేందుకు స్థానిక సంస్కృతిని చాటేలా 644 మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 120 కేంద్రాలను దివ్యాంగులు, 597 కేంద్రాలను మహిళలు, 119 కేంద్రాలను పూర్తిగా యువ ఉద్యోగులే నిర్వహించారు. ఎన్నికల పరిశీలన కోసం 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు,స్క్వాడ్లను ఎన్నికల కమిషన్ నియమించుకుంది. దీంతో ఈ ఎన్నికల్లో దాదాపు 1.85 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనున్నట్లు సమాచారం. 22వేల మంది మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను, రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది. ఎన్నికల కోసం 12,570 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టారు. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్త ఘటనలు చోటు చేసుకున్నా... మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగానే ముగిసినట్లు అధికారులు తెలిపారు.

కాగా, అన్ని నియోజకవర్గాల్లోని బూత్‌లలో పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాలు ముందు అంటే ఉదయం 5 గంటలా 30 నిమిషాలకు మాక్ పోలింగ్ చేపట్టారు. ఉదయం పోలింగ్ సమయాల్లో పలు పోలింగ్ యంత్రాలు మొరాయించాయి. తర్వాత వాటి స్థానాల్లో వెంటనే మరో పోలింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి పోలింగ్‌కు అంతరాయం కలగకుండా చేశారు. రాష్ట్రంలో మొత్తం 3కోట్ల 26లక్షల 2వేల 799 మంది ఓటర్లు ఉండగా,. అందులో పురుషులు ఒక కోటీ 62లక్షల 98వేల 418 ఓట్లు, మహిళలు ఒక కోటీ 63లక్షల ఒక వెయ్యి 705 ఓట్లు ఉన్నాయి.

అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా 2676 ట్రాన్స్‌జెండర్ ఓట్లు ఉన్నాయి. కొత్తగా యువ ఓటర్లు(18-19) 9లక్షల 99వేల 667 మంది ఉన్నారు. అందులో అబ్బాయిలు 5లక్షల 70వేల 274 మంది, అమ్మాయిలు 4లక్షల 29వేల 273 ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 120 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్ ఓటర్లు (80వేల పైబడి) 4లక్షల 40వేల 371 మంది ఉన్నారు. వీరి కోసం ఉచిత రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 2,944,దివ్యాంగులు 5లక్షల 6వేల 921 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయస్సువారి సంఖ్య 9 లక్షల 99వేల 667 ఉన్నారు. అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని 59వేల 779 బ్యాలెట్ యూనిట్లను పోలింగ్ కోసం వినియోగించారు. రిజర్వ్ బ్యాలెట్ యూనిట్లు కలిపి 75వేల 464 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉంచారు. 44వేల 828 కంట్రోల్ యూనిట్లు, 49వేల 460 వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించారు. ఈవీఎం యంత్రాలకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిచేసేందుకు వీలుగా 400కు పైగా ఈసీఐఎల్ ఇంజనీర్లు తమ సేవలు అందించారు.

ఉదయం పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కాసేపు పోలింగ్ నిలిచిపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ 33వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయలేదు, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని 63వ నంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని 117వ బూత్‌లో,హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని బిఎస్ఎన్ఎల్ పోలింగ్ బూత్ 153లో ఓటింగ్ యంత్రాలు పనిచేయలేదు.

అధికారులు తక్షణమే స్పందించి దానిని సరిచేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బూత్ నెంబర్ 209 ఈవీఎం మొరాయించింది. దీంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలోని 199వ బూత్‌లో ఈవీఎం మొరాయించింది,. దీంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మరోవైపు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సండోన్‌పల్లి గ్రామంలోని 85వ నంబర్ పోలింగ్ కేంద్రంలో వీవీ ప్యాట్ యంత్రం మొరాయించింది. దీంతో సుమారు గంట సేపు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. వెంటనే అక్కడ చేరుకున్న అధికారులు వీవీ ప్యాట్ యంత్రాన్ని సరిచేశారు.

## వారం - వర్జ్యం

తేది : 01-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.చవితి మ.3.31, పునర్వసు సా.4.40,
వ.రా.1.25-3.10, దు.ఉ.8.34-9.19,
2) మ.12.18-1.03, అనురాధ కార్తె
శుభసమయం ఉ.9.35-10.15
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు. ఉద్యోగంలో చికాకులు సమసిపోతాయి.

**వృషభం :** గతంలో పొదుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**మిథునం :** మీ మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. వస్తులాభం.

**కర్కాటకం :** ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. స్వల్ప అనారోగ్య సూచన.

**సింహం :** అనేకాంశాలలో అనుభవం మిమ్మలను ముందుకు నడుపుతుంది. వస్తులాభం.

**కన్య :** విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల :** స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోధిక సహాయం అందిస్తారు.

**వృశ్చికం :** విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి. సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు.

**ధనుస్సు :** కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి. తనఖా వస్తువులు విడిపిస్తారు. ధనలాభం.

**మకరం :** ప్రతి విషయంలోనూ ఎంతోకొంత స్వంతలాభం పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** క్రీడారంగంలోని వారికి ప్రఖ్యాతి లభిస్తుంది. సంఘంలో పేరు ప్రఖ్యాతలు ఇనుమడిస్తాయి.

**మీనం :** భూములు కొనుగోలు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యపరంగా నలతగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:30/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 526487
2nd Prize Rs.7000/- 56456
3rd Prize Rs.3500/-
06779 21837 26496 28895 37683
44106 47373 49147 55245 64818
4th Prize Rs.200/-
1158 1970 3059 4180 4734 5022 6327
6483 7674 8163
5th Prize Rs.100/-
0826 1921 2317 3094 4048 6392 6709
8538 9178 9512
6th Prize Rs.50/-
0152 2111 3404 4572 5882 7333 8907
0212 2138 3447 4592 5948 7369 9072
0260 2207 3487 4637 6047 7487 9133
0268 2466 3516 4736 6075 7714 9294
0479 2511 3617 4794 6085 7746 9420
0486 2585 3874 4956 6124 7861 9441
0497 2726 3953 4972 6287 7868 9573
0633 2790 4026 5040 6314 7871 9671
1017 2890 4152 5076 6351 8206 9826
1213 3058 4284 5103 6613 8210 9917
1331 3179 4378 5362 6736 8300
1506 3271 4389 5597 6835 8546
1647 3369 4514 5603 6838 8556
2036 3378 4525 5811 7155 8712
2051 3397 4554 5855 7162 8777

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 251694
2nd Prize Rs.7000/- 98296
3rd Prize Rs.3500/-
02521 05450 06850 07704 17413
45392 48872 70292 75450 98675
4th Prize Rs.200/-
0018 0400 0675 1565 2374 3375 3803
5734 7734 8564
5th Prize Rs.100/-
1213 1234 2262 3139 3491 3564 3702
3989 4573 6078
6th Prize Rs.50/-
0198 1963 3369 4637 5836 7728 9272
0273 1980 3381 4690 6116 7893 9312
0411 2095 3497 4716 6149 8028 9341
1160 2110 3876 4798 6245 8285 9361
1249 2245 3977 4838 6310 8448 9395
1292 2397 4339 5025 6352 8526 9452
1324 2465 4347 5059 6476 8761 9495
1406 2597 4360 5104 6562 8798 9549
1420 2801 4403 5249 6731 8882 9705
1427 2833 4556 5328 6752 8887 9887
1555 2894 4566 5420 6846 8891
1605 2945 4576 5433 7307 8895
1642 2950 4578 5637 7319 8927
1726 2978 4579 5684 7571 8943
1863 3023 4629 5710 7683 9194

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:30/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 769543
2nd Prize Rs.7000/- 76351
3rd Prize Rs.3500/-
01726 28695 30044 32994 41796
42549 43393 58729 65433 85332
4th Prize Rs.200/-
0025 1599 3550 4869 5863 6106 6366
7549 8407 9498
5th Prize Rs.100/-
0523 0561 2030 2059 2828 6286 6719
8646 9672 9791
6th Prize Rs.50/-
0264 1260 2977 4264 5976 7440 8814
0295 1507 2985 4407 6003 7470 8898
0540 1598 3073 4603 6282 7680 9089
0541 1765 3175 4841 6414 7755 9394
0556 1937 3272 4872 6438 7888 9525
0740 2016 3330 4929 6521 7962 9601
0850 2102 3354 5174 6761 8052 9605
0885 2190 3467 5392 6777 8290 9775
0934 2298 3756 5400 6888 8301 9827
0966 2301 3925 5586 7004 8404 9886
1155 2316 3988 5666 7018 8417
1156 2437 4013 5726 7227 8570
1157 2438 4030 5868 7233 8604
1179 2450 4188 5871 7260 8671
1256 2919 4253 5879 7297 8676

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 942268
2nd Prize Rs.7000/- 33907
3rd Prize Rs.3500/-
00518 04421 10734 29438 32958
48361 60248 78373 89853 96909
4th Prize Rs.200/-
0467 1630 1822 2215 2257 2447 3409
4736 7298 8358
5th Prize Rs.100/-
0017 0393 0631 0715 2017 2614 3385
4623 5095 6388
6th Prize Rs.50/-
0373 1390 3566 5130 6178 7416 9395
0747 1411 3616 5162 6293 7437 9400
0767 1584 3735 5302 6347 7450 9504
0812 1740 3933 5326 6634 7754 9542
0841 1987 3988 5485 6674 8080 9738
0997 2316 4107 5493 6763 8100 9750
1042 2485 4264 5525 6773 8155 9784
1074 2510 4394 5544 6850 8466 9794
1079 2629 4491 5608 6884 8643 9814
1111 2834 4743 5624 6949 8934 9876
1224 3002 4857 5760 6978 9016
1225 3092 4910 5994 7102 9189
1227 3183 4928 6002 7164 9216
1360 3256 5103 6011 7221 9230
1361 3400 5125 6022 7224 9232

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:30/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 345701
2nd Prize Rs.7000/- 80334
3rd Prize Rs.3500/-
06836 14142 15178 20858 31725
32196 32844 42631 56196 96952
4th Prize Rs.200/-
0571 1688 2470 2979 3048 4251 4829
5269 7958 8399
5th Prize Rs.100/-
0604 3037 3167 3276 7158 7658 7893
8526 8952 9161
6th Prize Rs.50/-
0056 2092 3435 4604 6383 7369 8834
0111 2102 3481 4623 6419 7445 8993
0188 2136 3523 4750 6465 7459 9002
0273 2224 3768 4885 6579 7619 9061
0353 2327 3799 4997 6615 7775 9228
0557 2479 3810 5231 6699 7907 9501
0802 2527 3978 5306 6706 7926 9589
0817 2731 4199 5464 6730 8116 9626
1030 2853 4282 5490 6909 8282 9641
1052 3025 4304 5516 6943 8289 9705
1059 3039 4326 5553 6966 8400
1238 3101 4418 5608 7063 8452
1348 3173 4434 6221 7067 8558
1871 3340 4474 6262 7092 8571
2036 3351 4494 6327 7156 8648

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 449292
2nd Prize Rs.7000/- 10685
3rd Prize Rs.3500/-
10641 45489 48405 61610 62872
66195 70226 81278 83413 84260
4th Prize Rs.200/-
0077 2207 2530 2692 3293 4422 6055
6949 8619 9586
5th Prize Rs.100/-
0255 0317 0571 0766 4633 5523 6366
8967 9299 9422
6th Prize Rs.50/-
0078 1833 3546 4670 5988 7428 8879
0107 1845 3628 4696 5998 7461 8881
0164 2115 3658 4700 6048 7647 8997
0212 2293 3733 4750 6070 8022 9012
0586 2304 3755 4947 6106 8026 9483
0592 2317 3914 5050 6258 8222 9591
0767 2439 4078 5334 6574 8241 9727
0815 2607 4182 5361 6663 8280 9889
0922 2802 4280 5402 6693 8406 9908
0972 2860 4424 5411 6836 8422 9973
1142 3011 4431 5474 6928 8447
1254 3461 4502 5659 6950 8518
1295 3497 4596 5764 7069 8639
1543 3508 4638 5854 7192 8711
1607 3545 4647 5875 7221 8818

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:30/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 333866
2nd Prize Rs.7000/- 59166
3rd Prize Rs.3500/-
33815 38124 47052 52008 64750
70082 79594 90865 93804 99844
4th Prize Rs.200/-
0365 0965 1501 3343 4650 5245 5931
7915 9545 9820
5th Prize Rs.100/-
0572 4038 4150 4260 4774 6139 6239
8877 9616 9652
6th Prize Rs.50/-
0027 1474 3236 4299 5606 7051 8611
0049 1485 3294 4336 5714 7060 8640
0129 1519 3348 4506 5840 7258 8817
0217 1549 3385 4599 5941 7317 8915
0241 1567 3389 4652 5949 7466 8945
0242 1653 3445 4711 5970 7652 8988
0406 1812 3529 4760 6043 7720 9065
0681 2045 3533 4833 6173 7723 9276
0782 2315 3650 4905 6318 7727 9657
0799 2497 3725 4966 6444 7750 9821
0826 2578 3855 5096 6615 8011
0934 2701 3924 5407 6801 8036
1106 2804 4144 5423 6810 8264
1181 2807 4282 5448 6852 8450
1422 2855 4295 5453 6976 8597

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 638110
2nd Prize Rs.7000/- 50181
3rd Prize Rs.3500/-
10859 21926 28173 72858 76099
77273 85459 91993 93202 96606
4th Prize Rs.200/-
5601 5986 6008 6144 6289 6368 7637
9301 9367 9447
5th Prize Rs.100/-
1478 2390 3398 3648 3895 5013 5391
5756 6123 6352
6th Prize Rs.50/-
0075 1076 3786 5006 6884 7903 9135
0149 1171 3819 5026 6960 7977 9185
0207 1202 3902 5221 6981 7985 9270
0235 1361 3915 5332 7028 8127 9346
0244 1373 4019 5346 7098 8183 9437
0247 1593 4029 5407 7260 8201 9514
0297 1863 4166 5507 7365 8263 9676
0356 1902 4345 5805 7382 8336 9750
0510 2848 4390 6009 7387 8472 9754
0520 2853 4453 6066 7568 8486 9761
0674 3013 4504 6233 7645 8508
0776 3021 4602 6355 7659 8692
0896 3056 4603 6469 7668 8741
1047 3091 4918 6490 7702 8869
1062 3170 4925 6514 7708 9122

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:30/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 822563
2nd Prize Rs.7000/- 52440
3rd Prize Rs.3500/-
00833 06489 06780 07322 09314
18960 31707 54659 79008 80864
4th Prize Rs.200/-
0180 1673 3707 3986 4131 5212 7113
7180 8046 8124
5th Prize Rs.100/-
0979 3114 3602 4155 4367 5871 6402
6533 8765 9533
6th Prize Rs.50/-
0008 1181 2466 4365 5819 8006 9370
0368 1279 2497 4415 6011 8047 9429
0381 1285 2538 4441 6022 8191 9576
0425 1465 2701 4468 6055 8310 9640
0432 1584 2892 4520 6223 8323 9698
0464 1616 3055 4532 6260 8490 9789
0739 1779 3151 4588 6291 8526 9840
0880 1848 3461 4796 6873 8605 9891
0886 1931 3558 4852 7052 8892 9894
0929 2002 3605 5382 7186 9033 9965
0964 2172 3661 5386 7251 9059
1016 2187 3693 5613 7489 9071
1057 2199 3747 5657 7591 9074
1079 2222 4095 5684 7670 9240
1163 2385 4174 5794 7909 9355

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 437575
2nd Prize Rs.7000/- 48961
3rd Prize Rs.3500/-
04651 07676 26028 34808 35510
69165 72211 74596 75626 83379
4th Prize Rs.200/-
0957 1242 1296 1758 5361 6128 6834
7091 7374 8831
5th Prize Rs.100/-
2276 2490 2920 4137 5312 6941 7327
8044 8269 9046
6th Prize Rs.50/-
0249 1679 3329 4784 6621 8597 9346
0479 1738 3776 4933 6729 8636 9371
0630 1804 3813 4952 6779 8658 9437
0682 1878 3934 4982 6999 8722 9514
0939 1879 4073 4988 7135 8784 9599
1021 1983 4123 5334 7149 8785 9658
1114 2023 4142 5458 7257 8840 9786
1119 2273 4388 5599 7297 8907 9794
1129 2393 4389 5613 7445 8928 9843
1197 2631 4418 5651 7481 8931 9927
1246 2654 4439 5683 7596 8965
1294 2767 4503 5757 8193 9111
1317 2902 4535 6174 8460 9288
1421 3053 4587 6448 8467 9295
1659 3288 4725 6561 8491 9301

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:30/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 139656
2nd Prize Rs.7000/- 85127
3rd Prize Rs.3500/-
17924 28208 39216 41256 52151
52933 63574 74225 85604 96768
4th Prize Rs.200/-
0193 1052 2709 6391 6653 7144 8644
9067 9238 9431
5th Prize Rs.100/-
3159 5271 5357 5420 6561 7622 7854
8848 9403 9775
6th Prize Rs.50/-
0047 0927 2537 4460 6046 7663 8735
0200 0944 2732 4651 6089 7688 8770
0275 1179 2741 5034 6094 7737 8910
0278 1315 2763 5078 6213 7863 8915
0339 1415 2826 5172 6299 7933 9127
0508 1627 2842 5181 6419 7944 9273
0551 1666 2904 5283 6528 7951 9561
0616 1770 3247 5290 6604 7969 9715
0622 1783 3556 5339 6817 7978 9967
0657 1862 3742 5390 6902 8011 9994
0659 1885 3948 5564 7087 8064
0805 2087 4060 5568 7118 8173
0812 2303 4138 5710 7240 8542
0868 2343 4271 5960 7402 8607
0873 2493 4335 6032 7423 8637

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 351930
2nd Prize Rs.7000/- 49378
3rd Prize Rs.3500/-
16663 27646 38473 49984 51204
62281 73749 84409 84876 95339
4th Prize Rs.200/-
2287 2798 3405 6564 7246 7626 7858
8010 9113 9240
5th Prize Rs.100/-
2600 4370 4382 4741 6244 6534 7004
7502 9401 9742
6th Prize Rs.50/-
0212 1457 3124 4576 5541 7310 8852
0238 1597 3136 4590 5683 7397 8964
0492 1777 3151 4613 5768 7437 9211
0549 1821 3220 4623 5896 7472 9246
0551 1932 3323 4648 6091 7683 9328
0561 1968 3459 4751 6295 7748 9476
0562 2188 3520 4997 6454 8037 9769
0599 2235 3542 4999 6641 8168 9797
0613 2273 3636 5096 6708 8458 9816
0682 2364 3941 5132 6723 8469 9997
0847 2457 3958 5160 6731 8495
0991 2584 4079 5252 6754 8519
1020 2590 4290 5408 7138 8647
1161 2716 4329 5480 7179 8716
1408 2851 4485 5535 7285 8828

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఫిక్కీ అవార్డు

## - ఉపాధి కల్పనలో ఉత్తమ యూనిర్సిటీగా గుర్తింపు



**మంగళగిరి,నవంబర్ 30,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మకమైన అవార్డును సొంతం చేసుకుంది. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో సమర్థవంతమైన పనితీరు కనబరిచి ఉత్తమ యూనివర్సిటీగా ప్రతిష్టాత్మక ఫిక్కీ పురస్కారాన్ని దక్కించుకుంది. ఢిల్లీలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ఏటా విద్యా సంబంధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే ఉన్నత విద్యా సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంటారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఫిక్కీ 9వ ఉన్నత విద్యా పురస్కారాల ప్రధాన కార్యక్రమం జరిగింది. వర్సిటీ తరుపున యూనివర్సిటీ అకాడమిక్ అఫైర్స్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయకర్, క్వాలిటి అష్యూరెన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కార్తీక్ రాజేంద్రలు నిర్వాహకుల నుంచి అవార్డును అందుకున్నారు. ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ 2017నుంచి ఏటా విద్యార్థులకు నూరుశాతం ప్లేస్‌మెంట్ కల్పిస్తూ ప్రత్యేక గురింపును సొంతం చేసుకుంది. పరిశ్రమల అంచనాలకు అనుకూలంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపర్చడమే పాఠ్యప్రణాళిక, బోధనల్లో సమగ్రమైన మార్పులు చేపట్టి ఉత్తమ ఫలితాలను సాధిసుంది. ఫిక్కీ అవార్డు రావడానికి కారణమైన కార్పొరేట్ రిలేషన్స్ అండ్ కేరీర్ సర్వీసెస్ డైరెక్టరేట్‌కు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**-డాక్టర్ కార్తీక్‌కు యంగ్ సైంటిస్ట్ అవార్డు**

త్రివేంద్రం లోని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ 2022సంవత్సరానికి గాను పరిశోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్న శాస్త్రవేత్తలకు అవార్డులను వెల్లడించింది. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కార్తీక్ రాజేంద్రను ప్రతిష్టాత్మక యంగ్ సైంటిస్ట్ అవార్డును ప్రకటించింది. త్రివేంద్రంలోని రెసిడెన్సీ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ జిడి యాదవ్ చేతుల మీదుగా కార్తీక్ అవార్డును అందుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో డాక్టర్ కార్తిక్ రాజేంద్రన్ జరుపుతున్న పరిశోధనలు, పబ్లికేషన్లను దృష్టిలో పెట్టుకొని బయోటిక్ రీసెర్చ్ సొసైటీ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ పురస్కారం కింద రూ.25వేల నగదు పారితోషికం, మెమోంటో, ప్రశంసాపత్రాన్ని కార్తీక్ రాజేంద్రన్‌కు అందజేశారు.

# కొత్త యేడాదిలో రాష్ట్రంలో 20 సాధారణ, 17 ఐచ్ఛిక సెలవులు

## - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఏడాది సాధారణ శెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని అనుసరించి మొత్తం 20 సాధారణ శెలవులు, 17 ఐచ్ఛిక శెలవులు వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతాయి. జనవరి15, 16ను సాధారణ శెలవుల జాబితాలో ప్రభుత్వం చేర్చింది. బోగి, అంబేద్కర్ జయంతి ఆదివారం, దుర్గాష్టమి రెండ శనివారం వచ్చినట్లు వివరించింది. ఏప్రిల్ 9ని ఉగాది శెలవుగా ప్రకటించింది. జనవరి 15 మకర సంక్రాంతి, 16న కనుమ, 26న రిపబ్లిక్‌డే, మార్చి8న మహాశివరాత్రి, మార్చి 25న హోలి, మార్చి 29న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్9 ఉగాది, ఏప్రిల్11న రంజాన్, ఏప్రిల్17న శ్రీరామనవమి, జూన్17న బక్రీద్, జూలై17న మెహరం, ఆగస్టు15న స్వాతంత్ర్యదినోత్సవం, ఆగస్టు26న కృష్ణాష్టమి, సెప్టెంబరు 7న వినాయకచవితి, సెప్టెంబరు 16న మహ్మమద్ ప్రవక్తి జయంతి, అక్టోబరు2న మహాత్మాగాంధీ జయంతి, అక్టోబరు 11న దుర్గాష్టమి, అక్టోబరు 31 దీపావళి, డిసెంబరు 25న క్రిస్మస్ శెలవులుగా ప్రభుత్వం ప్రకటించింది. ఐచ్ఛిక శెలవుగా న్యూ ఈయర్స్‌దేగా జనవరి1ని, జనవరి25న హజరత్ ఆలీ జయంతి, ఫిబ్రవరి7న షబ్బీమీరాజ్. ఏప్రిల్1న షాహదాత్ హజరత్ ఆలీ జయంతి, ఏప్రిల్5న జమాతుల్ వేదా, మే 10న బసవజయంతి, మే 23న బుద్ధపుర్ణిమ, జూన్25న ఈద్‌ఈ గదీర్, జూలై7న మోహరం, ఆగస్టు 15న పార్శి జయంతి. ఆగస్టు 16 వరలక్ష్మి వ్రతం,. అక్టోబర్2న మహాలయ అమావాస్య, అక్టోబరు15న యాజ్‌దాహుమ్ షరీఫ్, నవంబరు15న కార్తీక పౌర్ణమి/ గురునానక్ జయంతి, నవంబరు16న హజరత్ సయ్యద్ మహ్మమద్ జయంతి, డిసెంబరు 24న క్రిస్మస్‌ఈవ్, డిసెంబరు216న బాక్సింగ్ డేలను ఐచ్ఛిక శెలవులుగా ప్రభుత్వం స్పష్టీకరించింది.



మాకెన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గిడుగు రుద్రరాజు

# ఎపి ఎన్నికలపై ఎఐసిసితో చర్చలు

**విజయవాడ, నవంబర్ 30, ప్రభాతువార్త' :** ఏఐసిసి కోశాధికారిగా నియమితులైన అజయ్ మాకెన్ గురువారం ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ను ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికలకు సంబంధించి పలు వివరాలు తెలుసుకున్నారు. గురువారం గిడుగు రుద్రరాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందిస్తూ పుష్పగుచ్ఛమందించారు. ఈ సందర్భంగా మాకెన్ ఏపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాల్సి వ్యూహాలు, పార్టీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలను చర్చించారు.

# వేదోక్తంగా గణపయ్యకు పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 30, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో వేంచేసివున్న శ్రీ సిద్ధి, బుద్ధి సమేత గణపతికి గురువారం అర్చకులు వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సంకటహర చతుర్థి సందర్భంగా ఆలయ పాత రాజగోపురం వద్ద వున్న శ్రీ స్వామి అమ్మవార్లకు పూజాది క్రతువులు పూర్తి చేసి, ధూప, దీప, నివేదనలు సమర్పించారు.



**- సహస్ర లింగార్చన లో విశేష పూజలు:** దుర్గమ్మ ఆలయంలో అర్చక స్వాములు లోక సంక్షేమార్థం సహస్ర లింగార్చనను గురువారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూపుణ్యక్షేత్రం తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న శైవాలయం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్షబిల్వార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 3గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అబిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు లక్షబిల్వార్చన సేవ జరిగింది. లక్షబిల్వ పత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు.

కార్తీకమాస విశేషపూజల్లో భాగంగా లక్షకుంకుమార్చన జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పద్మావతి హృదయాలయంకు రూ.1.51కోట్లు వైద్యపరికరాలు విరాళం



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు 1.51కోట్ల రూపాయలు విలువైన వైద్య పరికరాలు కొనుగోలుకు విరాళం అందించారు. బెంగుళూరుకు చెందిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ సిఎండి సిబి అనంతకృష్ణన్ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు గురువారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆధ్వర్యంలోపద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డితో హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ సిఎండి అనంతకృష్ణన్ మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ అద్భుతమైన సేవలందిస్తోందని, ఎంతోమంది పేదలు మెరుగైన గుండె వైద్యసేవలు పొందుతున్నారని కొనియాడారు. ఈ ఆస్పత్రికి అవసరమైన మూడు ఆపరేషన్ థియేటర్ అనస్థీషియా వర్క్‌స్టేషన్ వెంటిలేటర్స్ విత్ మానిటర్స్ కొనుగోలుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, సంస్థ హెచ్ఆర్ డైరెక్టర్ ఎబి ప్రధాన్, సీనియర్ మేనేజర్ సామెన్‌చౌదరి, ఎప్ఎసిఎఒ బాలాజీ, అదనపు ఎప్ఎసిఎఒ రవిప్రసాదు పాల్గొన్నారు.

## తిరుమలలో చంద్రబాబుకు సాదర స్వాగతం - నేటి ఉదయం తిరుమలేశుని దర్శనం



**తిరుమల,నవంబర్30ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి తిరుమలలోని రచన అతిధిగృహం వద్దకు విచ్చేసిన చంద్రబాబుకు టిటిడి నుండి సాదర స్వాగతం లభించింది. టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి అమరనాథరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. తిరుమల స్థానికులు, అభిమానులు పెద్దసంఖ్యలో అతిధిగృహం వద్దకు చేరుకుని అధినేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన శుక్రవారం ఉదయం 7గంటలకు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం ఉదయం 9.30గంటలకు తిరుమలనుండి బయలుదేరి విజయవాడకు వెళతారు. తిరుమలలో ఆయన బసచేసిన ప్రాంతంలో అసాధారణ భద్రత కల్పించారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. అంతకుముందు సాయంత్రం తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న చంద్రబాబుకు పార్టీ నేతలు, అభిమానులు, మాజీ ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. దారిపొడవునా వర్షాన్ని లెక్క చేయకుండా అభిమానులు, కార్యకర్తలు తిరుపతిలో రోడ్లపై నిరీక్షించి తమ నేతకు స్వాగతం పలికారు. కాగా గురువారం రాత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులు తిరుమల క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత వరాహస్వామి ఆలయం చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎన్నికలొస్తున్నాయనే.. జగన్ ఇపుడు బిసిల జపం

## నాలుగేళ్లలో చేసింది శూన్యం - సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించిన సర్కార్

## వైఎస్సార్సీ పాలనలో ఒక్క బిసి నాయకుడికైనా ప్రాధాన్యం ఉందా?

## మీడియా సమావేశంలో టిడిపి నేత బుద్ధా వెంకన్న ధ్వజం

**అమరావతి, నవంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ల పాలనలో జగన్‌రెడ్డి బిసిలకు చేసింది శూన్యమని, ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్నాయనే జగన్ బిసిల జపం మొదలుపెట్టారని టిడిపి మాజీఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఆరోపించారు. తన భజన చేసే 50మంది బిసిలకు పదవులిస్తే మొత్తం బిసివర్గాన్ని ఉద్ధరించినట్టు కాదని జగన్‌రెడ్డి గ్రహించాలన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తడిగుడ్డతో బిసిల గొంతు కోసింది ఎవరయ్యా అంటేచిన్నపిల్లలు కూడ జగన్‌రెడ్డి అని చెబుతారన్నారు.



జగన్ సిఎం అయ్యాక 74 మంది బిసిల్ని దారుణంగా హత్యచేయించి దాదాపు 800మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని వెంకన్న ధ్వజమెత్తారు.. జగన్‌రెడ్డి ముమ్మాటికీ బిసిల ద్రోహి అని అన్నారు. సజ్జల బిసిల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. బిసిల గురించి వైకాపా అధ్యక్షుడిగా, సిఎంగా జగన్ మాట్లాడాలని అన్నారు. బిసిల గురించి మాట్లాడటానికి ప్రభుత్వంలో, వైకాపాలో సరైన బిసి నాయకుడే లేరా? అనిప్రశ్నించారు. బిసిల సంక్షేమానికి వెచ్చించాల్సిన రూ.75 వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధులను ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.. టిడిపి ప్రభుత్వంలో బిసి ఫెడరేషన్లు, కార్పొరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ.3,700 కోట్ల స్వయం ఉపాధి రుణాలు అందిస్తే, జగన్‌రెడ్డి 56 ఉత్తుత్తి బిసి కార్పొరేషన్లు పెట్టి రూపాయి కూడ సాయం చేయంది నిజం కాదా? అని అన్నిప్రశ్నించారు. రాష్ట్రాన్ని 5 భాగాలుగా విడగొట్టి, తనవర్గం వారిని సామంతరాజులుగా నియమంచి, వారి ద్వారా జగన్ తనదోపిడీని సాగిస్తుంది నిజం కాదా? అని నిలదీశారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక్క జిల్లాలో అయినా ఒక్క బిసి నాయకుడికి తగిన ప్రాధాన్యత, ప్రాముఖ్యం జగన్ పాలనలో ఉందా? అని ప్రశ్నించారు. బిసి మంత్రులు బస్సుయాత్రం అనే దానికంటే బేవర్స్ మంత్రుల బస్సుయాత్ర అంటే సముచితంగా ఉంటుందన్నారు. పేరుకే బిసి మంత్రులని వారికి ఎలాంటి అధికారం, హక్కులు లేవన్నది ప్రజలకు కూడ బాగా తెలుసు అని అన్నారు. బిసిల్లో ఎక్కువ మంది పేదలే అని, వారిలో చాలా మంది పూటగడవటమే కష్టంగా జీవిస్తుంటారని అన్నారు. అలాంటి బిసిల కడుపుపై కొట్టేలా జగన్‌రెడ్డి ఇసుకదోపిడీకి తెరతీశారన్నారు. కల్తీమద్యాన్ని అధిక ధరకు నగదు చెల్లింపులకు అమ్ముతూ బిసల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. టిడిపికి పడే బిసి ఓట్లు తొలగించటానికే కులగణన అంటున్న జగన్: త్వరలోనే తమ పార్టీ అధినేత చంద్రబాబుతో టిడిపి బిసి నేతలమైన తాము సమావేశమై. ప్రజల్లోకి వెళ్లేలా కార్యచరణ ప్రకటిస్తామన్నారు.. జగన్‌రెడ్డి ఆయనమంత్రులు బస్సుయాత్ర చేసినా బిసిలుఎవరూ వారిని ఆదరించటం లేదన్నారు.. టిడిపి బిసి నేతలమైన తాము ఆటోల్లో వెళితేనే బిసిలు తమను అక్కున చేర్చుకుంటారని అన్నారు. జగన్‌రెడ్డి చేయిస్తానంటున్న కులగణన ముమ్మాటికీ బిసిల మధ్య చిచ్చుపెట్టటానికే అని అన్నారు. తెలుగుదేశానికి పడే బిసిల ఓట్లు తొలగించడానికే జగన్ ఇపుడు కులగణన అంటున్నారన్నారు. బిసిలు ప్రతిరోజు తమ ఓటు ఉందో లేదో సరిచూసుకోవాలని ఆయన కోరారు..ఓటు లేకుంటే అధికారులకు ఫిర్యాదు చేసి పోరాడైనా ఓటుకార్డుపొందాలన్నారు.



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

ఎపి నీడ్స్ జగన్ సభలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 30, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రం బాగుండాలన్నా, ప్రజలంతా ఆనందంగా జీవించాలన్నా, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగాలన్నా వైఎస్ జగన్మోహనరెడ్డే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లోని 9వ సచివాలయం పరిధిలో 19, 20 వార్డులకు సంబంధించి ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆదేశాలతో గురువారం ఏపి నీడ్స్ జగన్ సభ నిర్వహించారు. సభలో చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికి లక్షకుపైగా లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గంలో ఎంఎల్ఏ ఉదయభాను కృషితో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని, తిరిగి ఉదయభానును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. కాగా కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ లాలు, గృహ సారధులు పాల్గొన్నారు. విప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంతో క్షుద్బాధ తీర్చుకున్నారు.

# కోర్టుకు రండి, కొలతలు తీయిస్తాం

## పోలీసు నియామకాల్లో అవకతవకలపై స్పందించిన హైకోర్టు

విజయవాడ, నవంబరు30, ప్రభాతవార్తప్రతినిధి: సబ్ ఇన్స్‌స్పెక్టరు ఆఫ్ పోలీసు నియామకాల్లో అభ్యర్థుల ఎత్తు కొలతల్లో అవకతవకలు జరిగాయనే అభియోగంపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు స్పందించింది. ఈ కేసు విచారణలో భాగంగా ఫిర్యాదుదారులందరిని డిసెంబరు4న హైకోర్టుకు రావాలని ఆదేశించింది. ఇప్పటికే ఏపీ హైకోర్టు గత విచారణ సందర్భంలో ఎత్తు కొలత విషయంలో అక్రమాలు జరిగాయనే అభియోగాలపై వాస్తవాలను నిర్ధారించడానికి పిటిషన్‌దారులను న్యాయస్థానం పరిధిలో మెజర్‌మెంట్లు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో ఫిర్యాదుదారుల అభియోగం నిరూపణ కాకుంటే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తామని వెల్లడించింది,. ఈ క్రమంలో ఈ కేసులో పిర్యాదుదారుల తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అఫ్‌డవిట్ దాఖలు చేసారు. ఈ పత్రంలో గతంలో రిజర్వుడ్ సబ్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేసిన వ్యక్తిని కుడా ఎత్తు సరిపోలేదంటూ తిరస్కరించారని వివరించారు. అంతే కాకుండా గతంలో హైకోర్టు సమక్షంలో ఎత్తు తీసుకుంటామన్న అంశానికి పిటిషన్‌దారులు సిద్దంగా ఉన్నారని తెలిపారు. 2019లో ఎత్తు విషయంలో క్వాలిఫై అయిన అభ్యర్థులను 2023లో అనర్హులుగా ప్రకటించిన అంశంపై పలువురు పోలీసు ఉద్యోగాభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఎస్ఐ పరీక్షా ఫలితాల వెల్లడిపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌దారులందరిని కొలతల కోసం హైకోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

**ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరల్లో ఇసుక తవ్వకాలు జరపొద్దు** ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరల్లో గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు జరపొద్దు అని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ తవ్వకాలను ఆపివేయాలని ఆదేశించింది. ఇసుక తవ్వకాలను నిలువరించడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది.

# అల్లూరి జిల్లాలో చెట్టుకు వలకు మధ్య వేలాడిన చిరుత

**అడ్డతీగల, నవంబరు 30, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం ఎల్లవరం..పాపంపేట మధ్య ఓరైతు వరిపొలాన్ని కోతులు నుండి రక్షణకు ఏర్పాటు చేసిన వలలో చిక్కుకున్న చిరుత సమీప చెట్టుకు వ్రేలాడి దృశ్యాన్ని ఓరైతు శుక్రవారం ఉదయం చూసి వెంటనే అటవీ, పోలీసు, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రెవిన్యూ అటవీశాఖ అధికారులు, పోలీసులు సుమారు 130 మంది శ్రమించారు. అప్పటికీ చిరుతను రక్షించడానికి మార్గం కన్పించలేదు. వైజాగ్ జూ నుండి డా.పురుషోత్తం, ప్రత్యేక బృందాలను రప్పించి 11 గంటలు శ్రమించారు. కాని చిరుత చనిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిరుతను ఓరైతు ఉదయం 6గం.లకు చూసి సమాచారం ఇవ్వడంతో రెవిన్యూ, అటవీ, పోలీసులు కాపాడటానికి శ్రమించారు. డిఎఫ్ఓ నరేంద్రన్ పర్యవేక్షణలో సబ్‌డిఫ్ఓ రామారావు, అడ్డతీగల రేంజర్ షేఫ్హా కృషి చేసారు. రాజమండ్రి, వైజాగ్ అటవీశాఖ అధికారులకు చిరుత పరిస్థితిపై సమాచారం ఇచ్చారు. వైజాగ్ జూ నుండి వచ్చిన వైద్యులు డా.పురుషోత్తం, నలుగురు రెస్క్యూటీమ్ సభ్యులు ప్రణాళిక పద్ధతిలో చిరుతను దూరం నుండి పరిశీలించారు. గన్ ద్వారా చిరుతకు మత్తు మందును ఇచ్చారు. బోనులో బందించిన చిరుతను అరగంట తరువాత పరిశీలించారు. జూ డా.పురుషోత్తం, రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్‌లు సంయుక్తంగా చిరుతను పరిశీలించి చనిపోయినట్లుగా ధ్రువీకరించారు. అడ్డతీగల మండల తహశీల్దారు తాతరావు, సెక్రటరీ శ్రీనివాస్, విఆర్వో బాలయ్యల సమక్షంలో చిరుత మృతదేహానికి శవపంచనామాను నిర్వహించారు. అనంతరం చిరుత దొరికిన ప్రాంతానికి 40 మీటర్లు దూరంలో చిరుత దేహానికి దహన సంస్కారాలను నిర్వహించారు.

# గంగమ్మ తల్లి సరిహద్దురాళ్లు పునఃప్రతిష్ఠ

## - 5,6న ఏడుగంగమ్మల జాతర

**శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 6వ తేదీన రాష్ట్రంలో ఎక్కడా నిర్వహించని విధంగా ఏడుగంగమ్మల జాతర నిర్వహించనున్నారు. ఇందుకు సంబందించి పట్టణంలో ఏడుచోట్ల సరిహదు రాళ్ళకు పూజలు నిర్వహించడం ఆనవాయితీ. గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి సకలశుభాలు చేకూరేలా తెట్టుసరిహద్దు రాళ్ళను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరుతాకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, బాబుఅగ్రహారం అంకమ్మ తెట్టురాళ్ళ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి బియ్యపు శ్రీవాణి ముఖ్యఅతిధిగా విచ్చేసి తెట్టురాళ్ళకు భూమిపూజ చేశారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 5,6తేదీల్లో ఏడుగంగమ్మల జాతరను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఆలయ ఛైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ సరిహద్దులు తెలియజేసి గంగమ్మ తెట్టు రాళ్ళు కొన్ని కాల క్రమేనా శిధిలం కాగా వాటిని పునఃప్రతిష్టించే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఏడుగంగమ్మల కమిటీ చేపట్టిందన్నారు. పట్టణంలోని కోర్టు సమీపంలో పెండ్లి మండపం పొన్నాలమ్మ, సరిహద్దురాయి, అలాగే విజ్ఞానగిరి కుమారస్వామి తిప్ప సరిహద్దు, బాబుఅగ్రహారం అంకమ్మ, తెట్టురాయి పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత ఏడుగంగమ్మల ఆలయంలో తెట్టురాళ్ళకు విశేషపూజ కార్యక్రమాలును సంప్రదాయ పద్దతిలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏడుగంగమ్మలను ఏడుచోట్ల ప్రతిష్టించడం ఆనవాయితీ. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంజూరుబాలసుబ్రమణ్యం, పోలస్వామి స్వర్ణమూర్తి, షణ్ముగం, శేఖర్, గణేష్, జగదీష్, కార్తికేయన్, సత్య, కోళ్ళూరుహరనాధ్‌నాయుడు, జలగం కిషోర్‌కుమార్, గిరిప్రసాద్‌గౌడ్, కిరణ్, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

సైన్యానికంటే చక్కని రక్షణ ఇచ్చేది ఉత్తమ శిక్షణ పొంది, నియంత్రణలో ఉన్న మనస్సు.

-స్వామి చిన్మయానంద

# ఖరీదైన వ్యాపారంగా ప్రజాస్వామ్యం?

రాజ్యం వీరభోజ్యం అన్నరాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో, టక్కుటమార విద్యలు ఎన్ని అయినాప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా అధికశాతం నేతలు వ్యవహ రిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెల కొన్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయం కాక పోయినా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగి స్తున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చడానికి వెనుకాడడం లేదు. ప్రజలు ఏమనుకుంటారో, వారికి ఏమని సమా ధానం చెప్పుకోవాలో తదితర విషయాలు ఏమీ పట్టించు కోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా, ఎన్ని చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. ఈ ఆరాటపోరాటంలో చట్టం, నిబంధనలను ఖాతరు చేయడంలేదు. అధికారులన్నా, చట్టమన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగు తున్నఎన్నికల్లో పట్టుబడుతున్న బంగారం,డబ్బు, చీరలు, తదితర వస్తువులను పరిశీలిస్తే ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు అవీఇవీ అనికాదు. ఏవి ఇస్తే వారు తమకు ఓటువేస్తారననే తర్జన భర్జనలు చేసి అందిస్తున్నారు. నువ్వెంత ఇస్తే నేనంత ఇస్తా పోటీపడి డబ్బులు పంచుతున్నారు. అందులోనూ దశలవారీగా డబ్బులు అందిస్తున్నారు. ఇలాంటివి ఎన్నో పోలీసులకు పట్టుబడిన వాటిల్లో ఉన్నాయి. ఇవి ఎవరో ఇచ్చిన సమాచారం మేరకో లేక ఆకస్మిక తనిఖీల్లో పట్టు బడుతున్నవి మాత్రమే. వారి దృష్టికి రాకుండా జరుగుతు న్నవి ఇంతకు వందరెట్లు ఎక్కువగాఉండవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల తనిఖీల్లో దాదాపు ఎనిమిదివందల కోట్ల రూపాయల వరకు విలువ చేసే నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకు న్నారు. మంగళవారం ఒక్కరోజే మూడువందల కోట్ల రూపాయల విలువైన మద్యం, మాదకద్రవ్యాలు, నగదు పట్టుబడింది. బుధ వారం రాత్రి కూడా భారీగానే డబ్బు పంపిణీ జరిగింది.కొందరు పోలీసు అధికారులు కూడా ఈ అక్రమాల్లో భాగస్వాములు కావడం అత్యంత దురదృష్ట కరం. బుధవారం నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు కూడా వేశారు. ఇందుకు ప్రధాన కారణం చట్టం పట్ల భయభక్తులు లేకపోవడమే. ప్రధానంగా ఈ కేసుల పరి ష్కారంలో జరుగుతున్న తీవ్రజాప్యం ఇలాంటి వారికి ధైర్యాన్ని ఇస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన కేసులు యేళ్లతరబడి వివిధ స్థాయిల్లో కోర్టుల్లో పెం డింగులో ఉంటున్నాయి. వాటి తీర్పు వచ్చేసరికి ఐదేళ్ల కాలపరిమితి దాటి మళ్లీ కొత్తగా ఎన్నికలు వస్తు న్నాయి. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్యను, సిబ్బందిని పెంచకపోవడం వల్ల ఇతర కేసులతో పాటు ఈ కేసులు కూడా పెండింగులో ఉంటు న్నాయి. ఈ కేసులన్నీ పూర్తి కావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతాయో చెప్పలేని పరిస్థితి.అందుకే 'సత్వర న్యాయం ముగింట న్యాయం'అనే నినాదంతో 1990లో ప్రారంభ మైన న్యాయ సంస్కరణలు నేటికీ వాస్తవ రూపం దాల్చ లేకపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం కారణమే ఈ వక్ర మార్గానికి దోహదం చేస్తున్నది. రాజకీయాల పట్ల ఏహ్యభావం ఏర్పడుతున్నది. విద్యావంతులు, మేధా వులు రాజకీయాల్లోకి రావడానికి అంతగా ఇష్టపడడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్ది దేశాన్ని పురోగాభివృద్ధివైపు నడిపించాల్సిన వారిపై ఈ భావం నెలకొనడం సమాజా నికి ఏమాత్రం మంచిదికాదు. గతంలో ఎంతో పటిష్టంగా విద్యార్థి సంఘాలు ఉండేవి. వాటికి ఎన్నికలు జరిగేవి. అక్కడి నుంచి నాయకుడు ఉద్భవించేవాడు. విద్యాసమస్య లేకాక సాధారణ పౌరులసమస్యలకు కూడా ఆనాటివిద్యార్థి నాయకులు స్పందించేవారు, ఉద్యమించేవారు. ప్రజా సమస్యలపై విద్యార్థిసంఘాలకు ఒక అవగాహన ఉండేది. విశాఖ ఉక్కు ఉద్యమం విద్యార్థి నాయకులు నిర్వహించిం దే. మొత్తంమీద ఎన్నికలు జరుగుతున్న తీరుచూస్తే ప్రజా స్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. అంగ, ఆర్థికబలం ఉన్నవారి గుత్తసొత్తుగా రూపు దాల్చుకుంటు న్నది. మూటలకొద్దీ నల్లధనం, సంచుల కొద్దీమద్యం, మాదకద్రవ్యాలు సరఫరా చేయగలిగినవారే ఎన్నికలకు అర్హులనే అభిప్రాయం బలపడుతున్నది. దశాబ్దాల తరబడి పార్టీ సేవలో కాలంగడిపిన సామాన్య కార్యకర్తలు ఈ పోటీలకు దూరమైపోతున్నారు. దాదాపు అన్ని పార్టీల్లో ఇదేధోరణి పెరిగిపోతున్నది.కులం,డబ్బుతోపాటు నేరచరిత కలిగినవారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. అ లాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీల్లోకి స్వాగతం పలుకు తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బు తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండాఆదర్శవిధానాలు, నీతినిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి.గెలుపుగుర్రాల కోసమే పార్టీ లు అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా, మరెన్ని తప్పులకు పాల్పడి అయినా విజయందక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుస్సంప్రదాయానికి రాజకీయాలు దిగజారాయి.తాము చేసినతప్పులు ఎక్కడ తమను భూస్థా పితం చేస్తాయో అనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటగలు పుతున్న కొందరు రాజకీయ నేతల చర్యలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్ప డుతున్నాయి.ఈపరిస్థితి పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. దీనికి పరిష్కారం ప్రజాచైతన్యం ఒక్కటే.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



గాంధీజీ

## ప్రజావాక్కు



### సుఖాంతమైన టన్నెల్ ప్రమాదం

ఉత్తరాఖండ్‌లో హైవే నిర్మాణంలో భాగంగా నిర్మితమవుతున్న సిల్క్యారా టన్నెల్ కూలి 41 మంది కార్మికులు చిక్కుకున్న ఉదంతం సుఖాంతం కావడం ఆనందదాయకం. 17 రోజుల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా బిక్కుబిక్కుమంటూ గడి పిన వారంతా క్షేమంగా, ఆరోగ్యంగా తిరిగి రావడంలో కీలక పాత్ర వహించినరెస్క్యూ టీమ్స్‌కు అభినందనలు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన జాతీయ విపత్తు నిర్వహణ శాఖ,రాష్ట్రశాఖ, ఇతరసంబంధిత శాఖలు చక్కటి సమన్వయం తో పనిచేశాయి.అయితే అడుగడుగునా ఊహించని అవాంత రాలు,యంత్రపరికరాల వైఫల్యాలు ఎదురయ్యాయి. ఆపరేషన్ మొదట్లోనే కార్మికులతో కమ్యూనికేషన్ ఏర్పాటు చేయగలిగి, వారికి నిరంతరాయంగా ఆహారం, నీరు సరఫరా చేయగలగ డంతో సహాయ చర్యల విజయంపై ఆశలు నిలిచాయి. పలు మార్లుఆశనిరాశల మధ్య ఊగిసలాట,అవసరానికి అనుగుణం గా మార్చుతూపోయే ప్రణాళికలు, వాటి విజయాలు, వైఫల్యా లు ఉత్కంఠభరితంగా మారాయి. ఏమైనా భద్రతా ప్రమాణాల ఉల్లంఘన జరిగి ఉంటే సరిదిద్దాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వృత్తిపరంగా ఆదుకోవాలి

ప్రభుత్వాలు ఇచ్చే ప్యాకేజీలవల్ల ప్రయోజనంలేదు. ఇచ్చిన రోజే డబ్బుని ఖర్చుచేసేస్తారు. ప్రతిఇంటికి కనీసం ఏదైనా ప్రభుత్వ ఉద్యోగమిస్తే ఆర్థిక భద్రతఉంటుంది. ఆ కుటుం బానికి ఆసరా ఉంటుంది. జాగ్రత్తగాఖర్చు చేస్తూ పొదుపు చేసినట్లయితే ఆ కుటుంబం భవిష్యత్తు బాగుంటుంది. రైతు భరోసా, ఆటో భరోసా వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. చేతివృత్తుల వారికి డబ్బులు ఇవ్వకుండా కిట్‌లు ప్రభుత్వం ఇవ్వాలి. గంగపుత్రులకు వలలు, రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇలా వృత్తిపరంగా అందించాలి.

-కిశోర్‌కుమార్, విశాఖజిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తిం పచేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డుల జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింప చేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా వర్తింప చేయాలి. ఆదర్శపాఠశాలల సిబ్బంది కూడా ఒక రకంగా ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తింపబడతారు.

- పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### పర్యావరణంపై దృష్టి సారించాలి

తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలు పర్యావరణ రహితంగా ఉన్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యను పరిష్కరించే విధాన పత్రాలుగా కాక, వివిధ సామాజిక అస్తిత్వాల కోరికల చిట్టాకు సంబంధించిన వాగ్దాన ప్రకటనలుగా ఉన్నాయి.ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని పర్యావ రణ సంక్షోభం చుట్టుముట్టిన నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అమలు చేయవలసిన పర్యావరణహిత వ్యవసాయ, పారిశ్రామి కవిధానాలపై ఏఒక్క రాజకీయ పార్టీఎన్నికల ప్రణాళికలో దృష్టి కేంద్రీకరించ లేదు. ఓట్లకోసం తక్షణం లబ్ధి చేకూర్చే పింఛన్‌లు ఇస్తామంటూ వాటిని పెంచుతామంటూ అన్ని పార్టీలు పోటా పోటీగా వాగ్దానాలు చేశాయి. మొక్కలు నాటి అడవులను 50 శాతానికి పెంచుతామని ఏఒక్కనాయకుడు చెప్పడంలేదు.వాతా వరణ మార్పులకారణంగా తీవ్రదుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొం టున్నాం. ఎన్నికల సమయంలో ఏఒక్క రాజకీయ పార్టీ కూడా పర్యావరణాన్ని కాపాడుతాం అంటూ వాగ్దానం చేయలేదు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### వంతెనలు నిర్మించాలి

చాలా కల్వర్టులపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. చాలా గ్రామాలకు వేళ్లే రహదారులపై ఉన్న కల్వర్టులపై రక్షణ గోడలు లేవు. కల్వర్టులపై రక్షణ గోడలు లేని కారణంగా ప్రమాదాలు తరచు సంభవిస్తున్నాయి.ప్రజాసంక్షేమం కొరకుఎన్నో పథకాలు పెడుతున్న ప్రభుత్వం ప్రమాదాల భారీనపడుతున్న కల్వర్టలపై వంతెనలు నిర్మించాలి. ఎక్కడెక్కడ కల్వర్టులపై రక్షణ గోడలు అవసరమో అక్కడ సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తీసుకొని అవి నిర్మితం కావడానికి నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుం టున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికా వేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయి చెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం.

-బి.మధుసూదన్, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రేపటి ఉజ్వల భవితవైపు దిశానిర్దేశం

*జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్ని మరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది. అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది. ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.*



ప్రధాని నరేంద్రమోడీ

భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నేటితో 365 రోజులు పూర్తయ్యాయి. వసుదైక కుటుంబం అంటే ' ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు' స్ఫూర్తిని చాటేలా పున రంకితమవుతూ పునరుజ్జీవనానికి బీజం వేసిన క్షణమది. మనం నిరుడు ఈ బాధ్యత స్వీకరించే నాటికి యావత్ ప్రపంచ బహుముఖ సవాళ్లతో సతమతం అవు తోంది. ఆ మేరకు క్షీణిస్తున్న బహుపాక్షికత నడుం కొవిడ్-19 మహమ్మారి దుష్ప్రభావం నుంచి కోలుకోవడం, నానాటికీ పెరు గుతున్న వాతావరణ మార్పుసమస్యలు, ఆర్థిక,అస్థిరత, వర్ధమాన దేశాల్లో రుణభారం తదితరాలన్నీ చోటు చేసుకున్నాయి. అలాగే ఘర్షణలు, వివాదాలు, స్పర్థాత్మకతల మధ్య ప్రగతి సంబంధిత సహకార భావన దెబ్బతిని, పురోగమనం కుంటుపడింది. ఈ నేపథ్యంలో జి20 నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన భారతదేశం ఆనాటి దుస్థితి నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించి ప్రత్యామ్నాయం చూపాలని నిశ్చయించుకుంది. ఇందులో భాగంగా జిడిపి కేంద్రక ప్రగతి నుంచి మానవ కేంద్రక పురోగమనం వైపు మళ్లాల్సిన అవ సరాన్ని స్పష్టం చేసింది. మన మధ్య విభజన తెస్తున్న కారణాన్ని కాకుండా మనల్ని ఏదిఏకం చేయగలదో దానిగురించి గుర్తు చేయ డం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీంతో అంతిమంగా అంతర్జాతీయ చర్చలు పరిణామశీలమై కొందరి స్వార్థానికి కాకుండా అందరి ఆకాంక్షలు, ప్రయోజనాలకు పెద్దపీట వేయక తప్పలేదు. అయితే ఇందుకోసం ముఖ్యంగా చేయాల్సిందల్లా బహుపాక్షికతలో మూ లాల నుంచి సంస్కరణలు తేవడం. 'సార్వజనీనత ఆకాంక్షాత్మకత, కార్యాచరణాత్మకత, నిర్ణయాత్మకత' అనే నాలుగు పదాలు జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో మన విధానమేమిటో సుస్పష్టంగా నిర్వచించాయి.అటుపైన జి20 సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమో దించిన 'న్యూఢిల్లీ దేశాధినేతల తీర్మానం (ఎన్డీఎల్డీ)ఈ సూత్రాల అమలులో మన నిబద్ధతను ప్రస్ఫుటం చేసింది. సార్వజనీనత అన్నది మన అధ్యక్ష పదవికి ఆత్మవంటిది. దీనికి అనుగుణంగా ఆఫ్రికా సమాఖ్య (ఎయు)కు జి20లో శాశ్వతసభ్యత్వం కల్పించడం ద్వారా 55 ఆఫ్రికా దేశాలను ఈ వేదికమీదకు చేర్చాం. దీంతో ప్రపంచ జనాభాలో 80 శాతానికి ప్రాతినిధ్యం వహించే విధంగా జి20 విస్తరించింది. తద్వారా అంతర్జాతీయ సవాళ్లు, అవకాశాలపై మరింత సమగ్ర చర్చలను ఈ క్రియాశీలవైఖరి ప్రోత్సహించింది. ఇక దక్షిణార్థగోళం దేశాల గళం పేరిట భారతదేశం తొలిసారిరెండు దఫాలుగా నిర్వహించిన శిఖరాగ్ర సదస్సు బహుపాక్షికత నవోద యానికి శుభారంభం పలికింది. ఈ విధంగా దక్షిణార్థగోళ దేశాల సమస్యలను భారతదేశం అంతర్జాతీయ చర్చల ప్రధాన స్రవంతి లోకి తెచ్చింది. తద్వారా ప్రపంచ ప్రగతికి మార్గ ప్రణాళికలో వర్ధ మాన దేశాలు తమవంతు ప్రాతినిధ్యం వహించే కొత్త శకానికి నాంది పలికింది. సార్వజనీనత అన్నది భారతదేశీయ విధాన ఉత్తే జాన్ని జి20కి వ్యాపింపచేసింది.ఆ మేరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి తగినట్లుగా జి20కి భారత నాయకత్వం ప్రజా ధ్యక్షతగా రూపొందింది. ఈ మేరకు ప్రజాభాగస్వామ్యం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా 140కోట్ల మంది పౌరు లకు జి20 చేరువైంది. ఇందులో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకూ భాగస్వామ్యం ఇవ్వబడింది.అలాగే జి20 నిర్దేశాలకు అనువుగా వాస్తవిక అంశాలపై అంతర్జాతీయ దృష్టిని విస్తృతప్రగతి లక్ష్యాలవైపు మళ్లించేలా భారత్ బాధ్యత వహించింది. ప్రపంచం సాధించాల్సిన లక్ష్యాలపై 2030 నాటి గడువుకు నేడు మనం అత్యంత కీలకమైన మధ్యకాలంలో ఉన్నాం. అందువల్ల 2023కు సంబంధించి జి20 కార్యాచరణ ప్రణాళికను భారత్ రూపొందిం చింది. ఇది సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేయడంతో పాటు ఆరోగ్యం,విద్య,లింగ, సమానత్వం,పర్యావరణ సమతౌ ల్యం, పరస్పర అనుసంధానిత సమస్యల పరిష్కారం కోసం విస్తృత కార్యాచరణ ఆధారిత విధానం వగైరాలను సూచించింది.




ఈ ప్రగతి ప్రణాళిక పురోగమనానికి జనహిత మౌలిక సదుపా యాలు (డిపిఐ) అత్యంత కీలకం. ఆ మేరకు 'ఆధార్, యుపిఐ, డిజిలాకర్' వంటి డిజిటల్ ఆవిష్కరణల విప్లవాత్మక ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూసిన భారత్ తనవంతుగా నిర్ణయాత్మక సిఫారసు లు చేసింది. జి20 ద్వారా మనం జనహిత మౌలిక సదుపాయాల భాండాగారం ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేశాం. దీన్ని ప్రపంచ సాంకేతిక సహకారంలో గణనీయ పురోగమనంగా పేర్కొ నవచ్చు. ఈ భాండాగారంలో 16దేశాల నుంచి 50కిపైగా దేశాలు 'డిపిఐ'లున్నాయి. సమగ్రాభివృద్ధి శక్తిని సద్వినియోగం చేసుకునే దిశగా దక్షిణార్థగోళ దేశాలు వీటిని అనుసరించడమేకాక తమదైన 'డిపిఐ'ల నిర్మాణం,వినియోగం కోసం ఈ భాండాగారాన్ని చక్కగా వాడుకోవాలి. మన ఏకైక భూగోళం కోసం తక్షణ,శాశ్వత, సమాన మార్పు సృష్టి లక్ష్యంగా మనం ప్రతిష్టాత్మక, సమగ్రమైన లక్ష్యాల ను అనుసరిస్తున్నాం.భూగోళ పరిరక్షణ,పేదరిక నిర్మూలన నడుమ మన ఎంపికకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఎలాగో 'ఎన్డీ ఎల్డీ' నిర్దేశిత 'హరిత ప్రగతి ఒప్పందం' వివరిస్తుంది. పరస్పర పూరకాలైన ఉపాధి-పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ స్పృహతో వినియోగం, భూగోళహిత ఉత్పాదనకు తగిన ప్రణాళికను సూచి స్తుంది. ఇక 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన సామ ర్థ్యాన్ని ప్రతిష్టాత్మక రీతిలో మూడురెట్లు పెంచాలని కూడా జి20 తీర్మానం పిలుపునిచ్చింది. మరోవైపు ప్రపంచ జీవ ఇంధన కూట మి ఏర్పాటు, హరిత ఉదజని కోసం సమిష్టి కృషి, పరిశుభ్ర, హరిత ప్రపంచ నిర్మాణంపై జి20 ఆదర్శాలు కాదనలేని నిజాలు. భారత్ అనాదిగా అనుసరిస్తున్న విలువలు ఇవే. అలాగే సుస్థిర జీవనం కోసం జీవనశైలి (లైఫ్) వంటివాటి ద్వారా ప్రపంచం మన ప్రాచీన అనుసరణీయ సంప్రదాయాల ద్వారా ప్రయోజనం పొంద వచ్చు. ఉత్తరార్థగోళ దేశాల నుంచి గణనీయ ఆర్థిక సహాయంతో పాటుసాంకేతిక చేయూతను కోరడంద్వారా వాతావరణ న్యాయం-సమానత్వం విషయంలో మన నిబద్ధతను కూడా ఎన్డీఎల్డీ నొక్కి చెప్పింది. కాగా అభివృద్ధికి ఆర్థికచేయూత పరిమాణంలో తొలిసారి గా ఆశించిన మేర రెట్టింపు పెరుగుదల నమోదైంది. ఆ మేరకు ఈ సాయం బిలియన్ల స్థాయి నుంచి ట్రిలియన్ల స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో వర్ధమాన దేశాలు 2030 నాటికి తమ దేశీయ ప్రగతి లక్ష్యాల (ఎన్డీసీ)ను సాధించడానికి 5.9ట్రిలియన్ డాలర్లు అవసరమని జి20 అంగీకరించింది.భారీస్థాయిలో నిధులసమీకరణ అవసరం దృష్ట్యా మెరుగైన, విస్తృత, ప్రభావశీల బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ప్రాముఖ్యాన్ని కూడా జి20సుస్పష్టం చేసింది. అంతేకాకుండా ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేపట్టాలన్న డిమాండ్ విషయంలోనూ భారత్ ప్రముఖపాత్ర పోషిస్తోంది. ము ఖ్యంగా ఐరాస భద్రతామండలి వంటిప్రధానాంగాల పునర్నిర్మాణం మరింత సమాన ప్రపంచక్రమాన్ని నిర్ధారిస్తుంది.న్యూఢిల్లీ దేశాధి నేతల తీర్మానం లింగసమానత్వానికి పెద్దపీట వేసింది. ఆ మేరకు ఇది వచ్చే యేడాదికల్లా మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యాచరణ బృందం ఏర్పాటు అవసరాన్ని నొక్కిచెప్పింది. భారత మహిళా రిజర్వేషన్ బిల్లు-2023 ద్వారా పార్లమెంటు రాష్ట్ర శాసనసభలలో మూడింట ఒకవంతు స్థానాలను మహిళలకు కేటాయించడంద్వారా మహిళాచోదక ప్రగతిపై భారత్‌నిబద్ధతను జి20 ప్రతిబింబించింది. విధానపరమైన సమన్వయం, విశ్వసనీయ వాణిజ్యం, ప్రతిష్టాత్మక వాతావరణ కార్యాచరణపై దృష్టిసారిస్తూ ఈ కీలక ప్రాధాన్యాలన్ని టా పరస్పర సహకార స్ఫూర్తిని ఎన్డీఎల్టీ చాటిచెప్పింది.మన అధ్య క్షత సమయంలో జి20 ద్వారా 87నిర్ణయాలుతీసుకోవడంతోపాటు 118పత్రాలకు ఆమోదం సాధించడం గర్వించదగిన అంశం.మును పటితో పోలిస్తే ఇదెంతో గణనీయమైన పెరుగుదల. మన జి20 అధ్యక్షత సమయంలో భౌగోళిక-రాజకీయాంశాలు, ఆర్థికవృద్ధి-ప్రగతిపైవాటి ప్రభావం వగైరాలపైనా చర్చలకుభారత్ నాయకత్వం వహించింది.ఉగ్రవాదం,విచక్షణరహితంగా పౌరుల ప్రాణాలు తీయ డం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేసింది. అంతే కాకుండా ఉగ్రవాదాన్ని తుదముట్టించడమనే విధానంతోనే ఈ బెడ దను నిర్మూలించడం సాధ్యమని స్పష్టంచేసింది. మనం శత్రుత్వం స్థానంలో మానవత్వాన్ని స్వీకరించాలి.ఆమేరకు ఇది యుద్ధయుగం కాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించాలి. జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడంనాకెంతో సంతోషం కలిగిస్తోంది.ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపచేసింది. దక్షిణార్థగోళ దేశాల గళాన్నిమరింతగా వినిపించింది. ప్రగతి సాధన కు ప్రాముఖ్యమిచ్చింది.అన్నిరంగాల్లోనూ మహిళా సాధికారతకోసం పోరాడింది.ఈనేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ ప్రజానీకానికి శాంతి-శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసినకృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసి స్తూ జి20అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం. ●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

మానవాళి మనుగడకు పెనుసవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మంది పడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ దినం. సంభోగాలవల్ల, రక్త మార్పిడి వల్ల,తల్లినుండి బిడ్డకు,కలుషిత సిరంజిలవల్ల ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుంది. ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు.కాని శక్తివంతమైన మందులు,ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలిక, నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి అను వైరస్ వలన వస్తుంది.ఎయిడ్స్ ఏది ఎక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషీయన్సీ సింద్రోం కు పొట్టిపేరు. శరీరంలో రోగనిరోధక శక్తి, బాహ్యకారణాల వల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమే సోకుతుంది.హెచ్ఐవి వైరస్ మనుషుల లో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు.అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గినకొద్దీ ఎయిడ్స్ ఆహ్వా నిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధకశక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటా యి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా, ఆరోగ్యవంతు లెవరికీ రావు.జ్వరం,నోటిపూత,చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరే చనాలు, ఆకలి తగ్గిపోవడం, అలసట, పది శాతం బరువుని కోల్పోవడం,గ్రంథులవాపు, మొదలైనవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు. కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ ఐవి బాధితులపై వివక్ష చూపారు.ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ 2016లో యూకేలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరుతాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది.కానీ తాకడంవల్లో,కన్నీళ్లు, చెమట, లాలాజలం,మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి రక్తం ద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు.హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటి లోపల జీవించగలుగుతుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురి లో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు.దాంతో ఇతరుల కు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ. ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండా ఓ మనిషి 10-15 యేళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలివారంలోకనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తినితగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువస్థాయిలో ఉంటుందని, రక్తపరీక్షల్లో కూడా అది బయటపడదని 'యూఎన్ఎయిడ్స్' చెబుతోంది. ప్రతిసారీ వైరస్ తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ 'సప్రెస్డ్' దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప చేయకుండా కూడా పిల్లలకు జన్మనివ్వొచ్చు. ●

# ప్రాణాలను హరిస్తున్న రోడ్డు ప్రమాదాలు

డి.జె.మోహన్

ఒకదేశం సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థకీలకభాగాన్ని పోషిస్తుంది. సువిశాలమై న భారతదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర,గ్రామీణ రహదారులు గుండా జరుగుతుంది. మనదేశంలో అన్నిరహదారులు కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్డు వ్యవస్థగా ఉన్నది. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71 శాతం, ప్రయాణీకుల రవాణాలో 85 శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్నాయి. ఈ తరుణంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. ఇటీవల జాతీయ రోడ్డు రవాణా,రహదారుల మంత్రిత్వశాఖ న్యూఢిల్లీ వారు 2022 సంవత్సరానికి గాను రోడ్డు ప్రమాదాలపై నివేదికను విడుదల చేశారు. దీనిప్రకారం జాతీయ రహదారులు 1.32 లక్షల కి.మీ (2.1శాతం) రాష్ట్ర రహదారులు 1.80 లక్షల కి.మీ (2.8 శాతం) ఇతర రహదారులు 60.58 లక్షల కి.మీ (95.1శాతం) పొడవు కలిగి ఉన్నాయి. ఈ నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 4,61,312 రోడ్ల ప్రమాదాలలో (జాతీయ రహదారు లలో 1,51,990 రాష్ట్ర రహదారులలో 1,06,682, ఇతర రహ దారులలో 2,05,633) 1,68,491 మంది ప్రాణాలు కోల్పోగా (జాతీయ రహదారులపై 61,038,రాష్ట్ర రహదారులలో 41,012 ఇతర రహదారులలో 66,441) 4,43,366 మంది గాయాల పాలయ్యారు.(జాతీయ రహదారులపై 44,352, రాష్ట్ర రహదారు లలో1,06,485 ఇతర రహదారులలో 1,92,529) అదే 2021 సంవత్సరంలో మొత్తం 4,12,432 రోడ్డుప్రమాదాలలో 1,53, 972మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రుల య్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతం వరుసగా 11.9 శాతం, 9.4 శాతం,15.3 శాతంగాఉంది. సగటున ప్రతి గంటకు 53 ప్రమాదాలలో 10 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదు లుతున్నారు. ఇందులో గుర్తుతెలియని వాహనాల వలనే అత్యధి కంగా 30,486 (18.10శాతం) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 30.3 ఉండగా 2022 సంవత్సరం వచ్చేసరికి ఇది33.5కి పెరిగింది. 100ప్రమాదాల్లో ఎంత మంది చనిపోయా రో తెలియచేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021 సంవత్సరంలో 37.3గా ఉంటే 2022 సంవత్సరం వచ్చేసరికి 36.5కి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85),బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5కంటే తక్కువగానే ఉంది.దేశ సగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్,రాజస్థాన్, ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశం మొత్తంమీద ఉన్న పదివేల వాహ నాలకు 1970 సంవత్సరంలో 103.5 మంది,1980సం॥లో 53.10 మంది, 1990సం॥లో 28.20 మంది, 2000 సం॥లో



16.2మంది, 2010 సం॥లో 10.50 మంది చనిపోగా 2020 సం॥లో వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడా నికి ఇవి తగ్గుతున్నట్లు అనిపిస్తున్నా రానురాను వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువగుతున్నాయి. 31 మార్చి 2020నాటికి రిజిష్టర్ కాబడిన 32.6కోట్ల వాహనాల్లో ద్విచక్ర వాహనాలు 74.7 శాతం కార్లు, జీపులు, టాక్సీలు 13.4 శాతం ఇతర వాహనాలు 6.9 శాతం సరుకు రవాణా వాహనాలు 4.4 శాతం,బస్సులు 0.7శాతం వాటాలు కలిగిఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం ఐదు శాతమే అయినప్పటికీ, మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం. దేశంలో 2022లో జరి గిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5 శాతం) మొదటి స్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 శాతం), ఉత్తరప్రదేశ్ 14990 (9.9శాతం) మధ్యప్రదేశ్ 13,860 (9.1శాతం) కర్ణాటక 13,384 (8.8శాతం) తరువాత నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లోఆంధ్రప్రదేశ్ 8650(5.7శాతం) తెలంగాణా 7505 (4.9శాతం)తో వరుసగా ఏడు,ఎనిమిది స్థానాల్లోఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతివేగం. దీనవలన 2022 సం॥లో 72.3శాతం ప్రమాదాలు జరిగాయి. 71.2 శాతం మంది ప్రాణాలు కోల్పోయారు.72.8 శాతం మంది గాయాలపాలయ్యా రు. తరువాత కారణాలతో మద్యం లేదా డ్రగ్స్ సేవించి డ్రైవింగ్ చేయడం, ఇంకా రాంగ్‌రూట్లలో వెళ్లడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్లతో డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కారులలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం, లైసెన్స్ లేకుండా మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతోపాటుగా గతుకులతో కూడిన రహదా రులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిం చడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం,అర్థరాత్రి తరువాత కూడా వాహ నాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్లిన వారు డ్రైవింగ్ చేయడం, నోపార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతోపాటుగా స్పీడ్‌బ్రేకర్స్ మీద తెలుపుచారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్‌బోర్డు ఏర్పాటు చేయకపో వడం వంటివి కూడా ఇతర కారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధిన పడతారు. నైపుణ్యంగల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది.సరుకులతో వెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికి రాకుండాపోతాయి. బీమా సంస్థలకు కూడా ఎంతోనష్టం వాటిల్లు తుంది.అతివేగంగా వాహనాలు నడుపరాదు. బ్లూటూత్స్, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు,కార్లలో ప్రయాణం చేయువారు సీటుబెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపురంగు చారలు ఉండేటట్లు చూడాలి. అవ సరం లేని వారికి స్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరి మానాతోపాలుగా ఐదు సంవత్సరా ల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టు బడితే వారిపైనే కాకుండా ఆ బండి యజమానులపైనా జరిమా నాతోపాటుగా వారి లైసెన్సులు కూడా రద్దు చేయాలి. ●

# భారత్ నౌకాదళం చేతికి మూడు అత్యాధునిక నౌకలు!



**న్యూఢిల్లీ,నవంబరు 30 :** శత్రు జలాంతర్గములను ఎదుర్కొనేందుకు నౌకదళానికి అదనపు శక్తి లభించింది. మూడు సరికొత్త యుద్ధ నౌకలు నేడు నౌకదళానికి అందుబాటులోకి వచ్చాయి. భారత నౌకదళంచేతికి యాంటి సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉపయోగించే అత్యాధునిక యుద్ధ నౌకలు అందాయి. కొచ్చి షిప్ యార్డులో నిర్మిస్తున్న మొత్తం ఎనిమిది నౌకల్లో భాగంగా తయారైన మూడు షిప్‌లను నేడు ప్రారంభించారు. ఈ నౌకలకు ఐఎన్ఎస్ మహె, ఐఎన్ఎస్ మల్వాన్, ఐఎన్ఎస్ మాంగ్రోల్ అని పేర్లు పెట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్, స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అధిపతి సురాజ్ బెర్రీ, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండంట్ పునీత్ భల్ సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ జె.సింగ్ మాట్లాడుతూ.. భారత్‌కు అద్భుతమైన నౌక నిర్మాణ సంస్థ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది మహె ఏఎస్‌డబ్ల్యూ నౌకలను నిర్మించేందుకు 2019లో కొచ్చిన్ షిప్‌యార్డ్ భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొంది. ఈ నౌకలు ఇప్పటికే నేవీలో ఉన్న అభయ్ శ్రేణి ఎఎస్‌డబ్ల్యూ కార్వెట్టీల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఈ కొత్త నౌకలు తీర ప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లు, సముద్రంలో సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో వినియోగించే రాకెట్లు, మైన్స్, 30 ఎంఎ గన్స్, 12.7 ఎంఎం స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్ ఉన్నాయి. ప్రతినౌక 78 మీటర్ల పొడవు, 11.36 మీటర్ల వెడల్పుతో 896 టన్నుల బరువు ఉన్నాయి. ఇవి సముద్ర జలాల్లో అత్యధికంగా గంటలకు 25 నాట్స్ (45 కిలో మీటర్లు) వేగంగా ప్రయాణించగలవు. ఒక్కసారి ప్రయాణం ప్రారంభిస్తే.. 1800 నాటికల్ మైళ్లు వెళ్లగలవు. ఈనౌకలో 57మందిసిబ్బంది ఉంటారు. దేశ నౌకాశక్తి ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇక షిప్‌యార్డ్ సీఎండీ మధు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి సమస్యలను ఎదుర్కొన్నా, విదేశీ మారకద్రవ్య, ఉక్రెయిన్ యద్ధ సమస్యలున్నా.. ఈనౌకలను తాము నిర్ణీత ధరకే అందజేశామని పేర్కొన్నారు.

**భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు..**

మరిన్ని యుద్ధ విమానాలను భారత్ సమకూర్చుకోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఒకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణమంత్రిత్వ శాఖ గురువారం అమోదం తెలిపింది. భారత్ వైమానిక దళం (ఐఎఎఫ్)కోసం 97తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది.

156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలిక్సార్లు ఐఎఎఫ్‌కు కేటాయించనున్నారు. కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఫ్)కు చెందిన ఎస్‌యూ-30ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ ఆక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దేశీయంగా తయారు చేస్తున్న తేజస్ విమానాలు, ప్రచండ్ హెలికాప్టర్ల డీల్ విలువ రూ.1.1 లక్షల కోట్లు అని రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ 65 శాతానికి పైగా స్వదేశీ భాగాలతో దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేసిన యుద్ధ విమానమని పేర్కొన్నారు.



## బందీలు విడుదలవుతున్న వేళ.. హమాస్ చెరలో
# 10 నెలల చిన్నారి మృతి!

**కివ్, నవంబరు 30:** రెండువైపులా బందీల విడుదల కోసం ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరో మారు పొడిగించారు. ఈ మేరకు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'బందీలను విడుదల కోసం మధ్యవర్తుల ప్రయత్నాల నేపథ్యంలో కాల్పుల విరమణ కొనసాగుతోంది' అని పేర్కొంది. గడువు పూర్తి కావడానికి కొద్ది నిమిషాల ముందు ఈ ప్రకటన వెలువడింది. అయితే ఆ ఒప్పందం గురించి మాత్రం ఏ వివరాలు వెల్లడించలేదు. శుక్రవారం వరకు ఈ సంధి కొనసాగుతుందని ఖతార్ తెలిపింది. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపి దాదాపు 240 మందిని హమాస్ కిడ్నాప్ చేసింది. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఆ పిల్లల్లో 10 నెలల చిన్నారి మృతి చెందినట్లు హమాస్ తాజాగా ప్రకటించింది. ఆ పిల్లాడితో పాటు అతడి తల్లి, నాలుగేళ్ల సోదరుడు కూడా చనిపోయినట్లు తెలిపింది. ప్రస్తుత కాల్పుల విరమణకు కొద్దిరోజుల ముందు గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో వీరు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పింది. హమాస్ ప్రకటనలో వాస్తవాలను అంచనా వేస్తున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. 'గాజాలోని బందీల భద్రతకు హమాస్‌దే పూర్తి బాధ్యత. హమాస్ చర్యలు తొమ్మిది మంది చిన్నారులతో సహా బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయి' అని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ చిన్నారి తొమ్మిది నెలల వయసులో బందీగా మారాడు.

## అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ కన్నుమూత


**వాషింగ్టన్, నవంబరు 30:** అమెరికా విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ దౌత్యవేత్త హెన్రీ కిసింజర్ (100) కన్నుమూశారు. నోబెల్ శాంతిబహుమతి గ్రహీత అయిన ఆయన అమెరికాకు రెండు పర్యాయాలు విదేశాంగ మంత్రి పనిచేశారు. అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, జెరాల్డ్‌ఫోర్డ్ హయాంలో ఆయన ఈ శాఖ బాధ్యతను నిర్వర్తించారు. కనెక్టికట్‌లోని నివాసంలో బుధవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు 'కిసింజర్ అసోసియేట్స్' ప్రకటించింది. 1923 మే 7న జర్మనీలో కిసింజర్ జన్మించారు. 1938లో ఆయన కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యంలో సేవలు అందించారు. హార్వర్డ్ నుంచి పట్టా పొందిన ఆయన అదే యూనివర్శిటీలో 17 యేళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ ఏజెన్సీలకు కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించారు. వియత్నాంలో విదేశాంగ శాఖకు మధ్యవర్తిగా సేవలు అందించారు. నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సత్సంబంధాలను ఉపయోగించుకొని అక్కడి సమాచారాన్ని నిక్సన్ వర్గాలకు చేరవేసేవారు. వియత్నాం యుద్ధానికి ముగింపు పలుకుతానని ప్రకటించి అధికారంలోకి వచ్చిన నిక్సన్, ఆయన్ను జాతీయ భద్రతా సలహాదారు హోదాలో శ్వేతసౌధానికి ఆహ్వానించారు. 1973లో విదేశాంగ బాధ్యతలూ స్వీకరించి అమెరికా దౌత్యవిధానాలపై చెరగని ముద్ర వేశారు. అరబ్-ఇజ్రాయెల్ వివాదాన్ని పరిష్కరించడంలో కిసింజర్ కీలక పాత్ర పోషించారు. దాదాపు 32 రోజుల పాటు జెరూసలెం, డమస్కస్ మధ్య నిరంతర పర్యటనలు చేస్తూ, సిరియా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికారు.

# పట్టపగలు మహిళా టీచర్ కిడ్నాప్

**హాసన్(కర్ణాటక), నవంబరు 30:** రాష్ట్రంలోని హాసన్ జిల్లాలో పట్టపగలు 23 ఏళ్ల మహిళా టీచర్‌ను దుండగులు ఎస్‌యువిలోకి బలవంతంగా ఎక్కించి కిడ్నాప్‌చేసిన వైనం కలకలం సృష్టించింది. సిసిటివి విజువల్స్ చూస్తుంటే ఈ కిడ్నాప్ ఎంతో గగుర్పాటుకు గురిచేసింది. హాసన్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు స్పందించి గాలింపు చేపట్టారు. మహిళా టీచర్ సమీపంలోనే ఎస్‌యువిని నిలిపిఉంచిన దుండగులు అటుగా ఎదురు వస్తున్న ఒక దుండగుడు మరోఇద్దరు కలిసి మహిళా టీచర్‌ను కిడ్నాప్‌చేసారు. మహిళాటీచర్‌పేరు అర్పిత అని తేలింది. ఆమె తల్లి ఈ కిడ్నాప్‌పై స్పందించి సమీప బంధువు రాము అనే యువకుడు ఈ దురాగ తానికి పాల్పడినట్లు తెలిపింది. నాలుగేళ్ల పాటు ఇద్దరూ కలిసిమెలిసి ఉన్నారని కొంతకాలం నుంచి దూరంగా ఉంటుండటంతో సహించలేక రాము ఈ దురాగతానికి ఒడిగట్టాటని తెలిపింది. కిడ్నాప్‌పై స్పందించిన పోలీసులు మూడు గాలింపు బృందాలను రంగంలోనికి దించారు. మహిళ ఒక స్కూలులో పనిచేస్తోంది. స్కూలు మూసివేసిన తర్వాత తిరిగి వస్తున్న తరుణంలోనే ఈ కిడ్నాప్ జరిగింది.

కనకదాస జయంతం సందర్భంగా కర్నాటకలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఈక్రమంలో అటుగా వస్తున్న అర్పితను వెంబడిస్తూ ఒక దుండగుడు కనిపించాడు. మరొక వ్యక్తి పక్కనే నిలుచుని ఉండటం, ఎస్‌యువి నెమ్మదిగా వచ్చి అక్కడ ఆగి ఉండటం ఆ తర్వాత డోర్ తెరిచి ఆమెను అందులోకి బలవంతంగా తోసివేయడం సిసిటివిలో రికార్డు అయింది. పోలీసులు క్రైమ్ సీన్‌ను సందర్శించి స్థానికులను కొంత సమాచారం కోసం వాకబుచేసారు.

## నూతన రామాలయ ప్రారంభోత్సవంలో
# పాక్ కళాకారుల ప్రదర్శనలు



**లక్నో, నవంబరు 30 :** అయోధ్యలో నిర్మితమవుతున్న నూతన రామాయలం వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రామలీల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీని సినిమా ఆర్టిస్టులు ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. అలాగే పాకిస్తాన్‌తో సహా 14 దేశాలకుచెందిన కళాకారులు కూడా దీనిలో భాగస్వాములు కానున్నారు.

రాముని కథను సజీవంగా ప్రదర్శించేందుకు వీరంతా ఇప్పటి నుంచే సాధన చేస్తున్నారు. రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈసారి జనవరిలో అత్యంత వైభవంగా రామలీలను ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా రామలీల కార్యక్రమం ప్రతి సంవత్సరం దసరా రోజు జరుగుతుంది. అయితే ఇప్పుడు 2024 జనవరి 17 నుంచి 22 వరకు సరయూ తీరంలో ఉన్న రామకథా పార్క్‌లో రామలీలను ప్రదర్శించనున్నారు.

రాబోయే జనవరిలో జరిగే రామలీలలో తొలిసారిగా సినీ కళాకారులతో పాటు విదేశా కళాకారులు కూడా కనిపించనున్నారని రామలీల కమిటీ ఛైర్మన్ సుభాష్ మాలిక్ తెలిపారు.

రష్యా, మలేషియా, అమెరికా, లండన్, దుబాయ్, ఇజ్రాయెల్, ఆఫ్ఘనిస్తాన్, జపాన్, చైనా, జర్మనీ, అమెరికా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లకు చెందిన కళాకారులు అయోధ్యలో జరిగే రామలీలలో కనిపించనున్నారని పేర్కొన్నారు.

అనేక దేశాల కళాకారులు, సినీ కళాకారులతో సంయుక్తంగా రామలీలను ప్రదర్శించడం ఇదే తొలిసారి. అది కూడా శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో నిర్వహించడం ఇదే మొదటి సారి అవుతుంది. రామ్‌లీల కార్యక్రమాన్ని పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ప్రారంభిస్తారి కమిటీ ప్రధాన కార్యదర్శి శుభమ్ మాలిక్ తెలిపారు. కాగా ఈ ఏడాది దసరా సందర్భంగా జరిగిన రామలీల కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ఫ్లాట్ ఫారమ్‌లలో 32 కోట్ల మంది వీక్షించారు.

## రేపు అఖిలపక్ష సమావేశం
### 32 పెండింగ్ బిల్లులపైనే ఎన్డీయేపక్షం ఫోకస్

**న్యూఢిల్లీ,నవంబరు 30:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు వచ్చేనెల నాల్గవ తేదీనుంచి ప్రారంభించనున్నదున డిసెంబరు 2వ తేదీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ శీతాకాల సమావేశాల్లోనే కీలక బిల్లుల ముసాయిదాలపై చర్చించి ఆమోదింపచేసుకునేందుకు అధికార ఎన్డీయే యోచనచేస్తుంటే ప్రతిపక్షాలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సార్లు సభల సమావేశాలుంటాయి. డిసెంబరు 22వ తేదీవరకూ కొనసాగుతాయని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఈలోపు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని పార్టీను సంప్రదించి సమన్వయంతో చర్చలు జరిపి కీలక బిల్లులు ఆమోదింపచేసుకోవాలని అధికార బిజెపి యోచిస్తోంది. వీటిలో కొన్ని బ్రిటిష్ కాలంనాటి చట్టాలస్థానంలో వచ్చే కొత్త బిల్లులు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ ఆమోదింప చేసుకునేందుకు శీతాకాల సమావేశాలు ఇపుడు వేదిక అవుతున్నాయి. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్ జోషి ఇందుకు సంబంధించి శనివారం సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. వివిధ పార్టీల సీనియర్ నాయకులతోపాటు రాజ్‌నాథ్, వాణిజ్యమంత్రి పియూష్‌గోయాల్ తదితరులు హాజర వుతారు.

## పన్నూ హత్య కుట్ర కేసు..
# భారత్ వ్యక్తిపై అమెరికా అభియోగాలు



**వాషింగ్టన్, నవంబరు 30:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర జరిగిందంటూ కొద్దిరోజుల క్రితమే తెలిసింది. ఈ హత్య కుట్రలో భారత్‌కు చెందిన నిఖిల్ గుప్తా అనే వ్యక్తి ప్రమేయం ఉందంటూ తాజాగా అమెరికా అటార్నీ కార్యాలయం ఆరోపించింది. 'సిక్కులకు ప్రత్యేక దేశం కావాలని బహిరంగంగా ప్రచారం చేసే భారత సంతతికి చెందిన అమెరికా పౌరుడిపై న్యూయార్క్‌లో హత్యకు కుట్ర జరిగింది. ఈ నిమిత్తం నిందితుడికి భారత్‌నుంచి ఆదేశాలు అందాయి' అని యుఎస్ జస్టిస్ విభాగం అభియోగాలు మోపించింది.

అయితే ఈ అభియోగ పత్రాల్లో పన్నూ పేరును ప్రస్తావించలేదు. నిఖిల్‌గుప్తాను ఈ యేడాది జూన్‌లో చెక్ రిపబ్లిక్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడికి తమకు అప్పగించాలని ఆదేశంపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ కేసును తాము పరిశీలిస్తున్నామని, ఈ హత్యకోసం నిఖిల్‌కు భారత్ నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించడం సరికాదని భారత వర్గాలు పేర్కొన్నాయి. ఈ హత్య కుట్రలో అతడి ప్రమేయం లేకపోవడంతో అమెరికా వద్ద ఎలాంటి ఆధారాలు లేవని వ్యాఖ్యానించాయి. ఈ కేసుల కారణంగా అమెరికా-భారత్ మధ్య సంబంధాలు దెబ్బతినకుండా సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే అవసమైతే, గుప్తాకు న్యాయ సాయం అందిస్తామన్నాయి. ఇక ఈ కేసులో నిఖిల్ గుప్తా దోషిగా తేలితే గరిష్టంగా 20యేళ్ల జైలుశిక్షపడనుంది. పన్నూ హత్య కుట్రను అగ్రరాజ్యం భగ్నం చేసిందని, ఈ విషయాన్ని అమెరికా అధికా రులు భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు గతంలో కథనాలు వెలువడిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ఘటనపై అమెరికా ఎఫ్‌బిఐ దర్యాప్తు చేస్తున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడిం చాయి. దీనిపై అప్పుడు భారత విదేశాంగ స్పందించింది. 'భారత్-అమెరికా భద్రతా సహకారంపై ఇరు దేశాల మధ్య ఇటీవల కొన్ని చర్చలు జరిగాఇ. వీటిలో భాగంగా వ్యవస్థీకృత నేరగాళ్లు, ఉగ్రవా దులు, వారి మధ్య సంబంధాలు తదితర అంశాల గురించి అమెరికా అధికారులు కొంత సమాచార మిచ్చారు. 'ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేశాం. దర్యాప్తులో గుర్తించిన అంశాల ఆధారంగా భారత్ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది' అని తాజాగా భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు.

## కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు
### ఏడుగురు కార్మికులు మృతి

**గాంధీనగర్, నవంబరు 30 :** కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. మంటల్లో కాలి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 27 మంది కార్మికులు కాలిన గాయాలయ్యాయి. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. ఏథర్ ఇండస్ట్రీస్‌లో కెమికల్ స్టోరేజీ ఈ ట్యాంకులో మంటలు చెలరేగాయి. దీంతో భారీగా పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు అదృశ్యమయ్యారు. కాగా, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత అదృశ్యమైన కార్మికుల కోసం గురువారం వెతికారు. ఈ నేపథ్యంలో ఏడుగురు కార్మికులు కాలి బూడిదగా మారినట్లు గుర్తించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ నుండి విడియోకాల్
## రూ.3.7 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు




**బెంగళూరు, నవంబరు 30:** మన దగ్గర సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. వేలు, లక్షలే కాదు కోట్లు కొట్టేసే రేంజ్‌కి సైబర్ మోసగాళ్లు ఎదిగిపోయారు. ఎదుటోడి వీక్ పాయింట్ మీద దెబ్బ కొడుతూ వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా కోట్లు గుంజేస్తున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ఇన్ఫోసిస్ ఉన్నతోద్యోగి దగ్గర్నుంచి అక్షరాలా మూడు కోట్ల డెబ్బై లక్షలు గుంజేశారు. ట్రాయ్ అధికారులు, సిబిఐ అధికారులు, ముంబై పోలీసుల పేరిట బెదిరించి భారీ మొత్తం కొట్టేశారు. మేం టెలికాం రెగ్యులేటరీ అధికారులం, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డ్‌ను దుర్వినియోగం చేశారంటూ బాధితుడికి ఫోన్‌కాల్ వెళ్లింది. చట్టవిరుద్ధమైన ప్రకటనలను ప్రచారం చేశారంటూ ఆయన్ను భయపెట్టారు. ఆ తర్వాత ముంబై పోలీస్ విభాగానికి చెందిన సీనియర్ ఆఫీసర్ మీతో మాట్లాడతారంటూ ఫోన్‌కాల్‌ను మరొకరికి షిఫ్ట్ చేశారు. మీరు విచారణ కోసం ముంబై, ఢిల్లీ రావాల్సి ఉంటుంది. మిమ్మల్ని అరెస్ట్ చేసే అవకాశమూ ఉందని హడలగొట్టారు. మేము చెబుతుంటే మీకు ఆషామాషీగా ఉందనుకుంటాకదా, లైట్ తీసుకుంటే మీరే ఇబ్బంది పడతారు. మేం చెప్పేది మీరు నమ్మడం లేదనుకుంటా. అయితే ఇదిగో చూడండి అంటూ ఓ పోలీస్‌స్టేషన్ నుంచి ఆయనకు వీడియో కాల్ చేశారు. ఆ వీడియో కాల్‌లో ఇన్ఫోసిస్ ఉద్యోగికి ఖాకీ దుస్తుల్లో ఉన్న పోలీసులు కనిపించారు. వారంతా తమ ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీని చూపించారు. మీరు అరెస్ట్ కావద్దంటే మేం చెప్పినంత నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఖాతాల వివరాలు పంపించారు. దీంతో బాధితుడు నవంబర్ 21 నుంచి 23 తేదీల మధ్య ఆ ఖాతాలకు డబ్బును పంపించాడు. ఆ తర్వాత గానీ తాను మోసపోయానని ఆ పోలీస్‌స్టేషన్ అంతా సెట్టింగ్ అని, ఐడి కార్డులు, కంప్లెయింట్ కాపీ ఫేక్ అని ఇన్ఫోసిస్ ఉద్యోగికి తెలియలేదు. దీంతో నవంబర్ 25. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఐటి యాక్ట్, ఐపిసి సెక్షన్లు 419, 420 కింద సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.3 కోట్లకు పైగా మొత్తం కావడంతో కేసును సిఐడికి ట్రాన్స్‌ఫర్ చేయాలని నిర్ణయించారు. బాధితుడు ఏయే ఖాతాలకయితే నగదు పంపించాడో ఆ ఖాతాలను ఫ్రీజ్ చేసేందుకు బ్యాంకు అధికారుల సాయం కోరుతున్నారు. మీకుకూడా ఇలాంటి కాల్స్‌వస్తే స్పందించవద్దని అధికారులు ప్రజలను కోరుతున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇన్ఫోసిస్‌లో పెద్ద స్థాయిలో ఉన్న ఉద్యోగినే బురిడీ కొట్టించారంటే ఈ కేటుగాళ్లు మామూలోళ్లు కాదు మరి.



## తమిళనాడులో కుండపోత వర్షాలు

**చెన్నై, నవంబరు 30:** తమిళనాడులో చెన్నైతో సహా పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతున్నాయి. వరదనీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎక్కడ చూసిన వర్షపు నీరే దర్శనమిస్తున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చెన్నైలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. భారీ వర్షాల నేపథ్యంలో చెన్నై, చెంగల్‌పట్టు, రాణిపేట్, కంచిపురం జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు సెలవులు ప్రకటించారు. అదే విధంగా తిరువళ్లూర్‌లోని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. చెన్నైతో పాటు పలు జిల్లాల్లో బుధవారం రాత్రి కూడా భారీ వర్షం నమోదైంది. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూర్‌లోని అనేక వీధులు దాదాపు మోకాళ్ల లోతు నీటితో నిండిపోయాయి. వర్షానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 2, 3 తేదీల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆ తమిళనాడులోని 25 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.

# చిరంజీవి ఆరోగ్యబీమాను దేశవ్యాప్తంగా అమలుచేస్తాం
## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



**వాయనాడు, నవంబరు 30:** రాజస్థాన్‌లోని తమ పార్టీప్రభుత్వం ప్రవేశపెట్టిన చిరంజీవి ఆరోగ్య పథకానికి మంచి గుర్తింపు లభించిందని, నిరుపేదలకు అత్యంత విలువైన వైద్యసౌకర్యాలు అందాయని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా చిరంజీవి ఆరోగ్యపథకం అమలు చేస్తామని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇదేవిధమైన అనేక పథకాలనుకూడా అధికారంలోనికి వచ్చినవెంటనే అమలుకు తెసానతమన్నారు. సుల్తాన్ బాథేరిలోని ఒకప్రైవేటు ఆసుపత్రిని కొత్తబ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన రాహుల్ గాంధీ ఈసందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి ఆరోగ్యపథకంవల్ల నిరుపేదలు విలువైన సేవలు పొందుతున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్యవ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కారుచౌక ధరలకే ఖరీదైన వైద్యం నిరుపేదలకు అందేటట్లు జాతీయ స్థాయిలో ఒక పథకం అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

రాజస్థాన్‌లో తాము ఇదే తరహా కృషి చేసామని, మంచి ఫలితాలు వచ్చాయన్నారు. 2024లో మేం అధికారంలోకి వస్తే ఇలాంటి అన్ని పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజస్థాన్‌లో అమలుచేసిన చిరంజీవి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీంను ప్రశంసించింది. దేశం మొత్తానికి ఈ పథకం ఒక మోడల్‌గా పనిచేస్తుందని వెల్లడించింది.

మెడికల్ కవరేజిని 50 లక్షలవరకూ పెంచడంతోపాటు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు విలువైన వైద్యం లభించేందుకు తోడ్పడిందని అన్నారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ రాజస్థాన్ ప్రజలు ఈసమగ్ర కవరేజిపట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. వివిద వైద్యవిధానాల్లో ఉచిత చికిత్సలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వీటిలో కిడ్నీ, కాలేయమార్పిడి వంటివి కూడా ఉన్నాయని, కేన్సర్; గుండసంబంధిత వ్యాధుఏలకు కూడా చికిత్సలు, శస్త్రచికిత్స, డయాలసిస్, డెంటల్ ఇంప్లాంట్స్ వంటి వాటిని కూడా రకల్పిస్తున్నారని అందువల్లనే ఈ చిరంజీవి ఆరోగ్యపథకం ఎంతో మేలుచేస్తోందని అన్నారు.

దేశ ఆరోగ్యరంగంలో చిరంజీవి ఆరోగ్యబీమా దేశవ్యాప్త అమలుకు ఏకైక ఉతనంతమ పథకం అని రాజస్థాన్‌లో తాముమళ్లీ అధికారంలోకి వస్తే ఈ బీమా కవరేజిని 50 లక్షలకు పెంచుతా మని, అదేమొత్తం దేశవ్యాప్తంగా అమలుకు తెస్తామన్నారు.

# ఘనంగా శతచండీ సహిత రుద్రయాగం..

**అంబాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త..**



మండలంలోని మాచవరంలో వేంచేసియున్న శ్రీపార్వతీ రాజేశ్వరస్వామి ఆలయంలో శతచండీ

సహిత రుద్రయాగాన్ని యాగ నిర్వాహకులు సుసర్ల బుజ్జి, మాచరి సూర్యనారాయణఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికిగోపూజ, పంచగ వ్యప్రాశన, ప్రధాన మండపారాధన, రుద్రాభిషేకం,చండీసప్తశతిపారాయణ, గణపతి జపం, మహాగణపతి చతురావత్తి తర్పణం, శ్రీచక్రార్చన, చండీ,గణపతి, నవగ్రహ హెూమాలు, మహాబలిహరణ, రుద్రార్చన, లక్షబిల్వార్చన,సాయంత్రం నీరాజన మంత్రపుష్పం, దర్బారుసేవ నిర్వహించారు. మహిళలచేకుంకుమ పూజ చేయించారు.

# వైభవంగా రామలింగేశ్వరునికి లక్ష బిల్వార్చన.

**మామిడికుదురు.నవంబర్30 ప్రభాతవార్త.**

మామిడికుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్ష బిల్వార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. నయినాల తమ్మారావు,హైమావతి దంపతులతో పాటు పలువురు భక్త దంపతులు పూజల్లో కర్తలుగా పాల్గొన్నారు. ఈదరాడ గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ పూజ్యం జగన్నాథ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు చంద్రమౌళి భాస్కరం ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, రామలింగేశ్వరునికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.పార్వతీదేవి కి లక్ష కుంకుమార్చన వైభవంగా జరిపించారు. రామలింగేశ్వరునికి లక్ష మారేడు దళాలతో అర్చన చేశారు.అనంతరం నీరాజన మంత్ర పుష్పం, సూర్య నమస్కారాలు, చండీ హెూమం,రుద్ర హెూమం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు.నయినాల తమ్మారావు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన జరిగింది.



# ప్రతి క్రీడాకారుడు రెండు క్రీడా అంశాల్లో పేర్లు నమోదు చేసుకోవచ్చు

## డిసెంబర్ 13 వరకు పేర్లు నమోదు కు అవకాశం:కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లాలోని అన్ని గ్రామ, వార్డ్ సచివాలయ పరిధిలో "ఆడుదాం ఆంధ్రా " ప్రోగ్రామ్ కు సంబంధించిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ నవంబర్ 27 నుండి ప్రారంభించడం జరిగిందని, ఆయా సచివాలయ పరిధిలోని వాలంటీర్లు 15 సంవత్సరాలు నిండిన వారు క్రీడల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న వారి పేర్లు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత సచివాలయలలో డిసెంబర్ 13 వరకు పేర్లు నమోదు అవకాశం ఉందని పేర్కొన్నారు. నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎంపీడీఓ లు, మునిసిపల్ కమిషనర్ లు ఆయా సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ ల ద్వారా పేర్లు నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. కబడ్డీ, ఖోఖో, బ్యాట్మింటన్, వాలీబాల్, క్రికెట్ వంటి ఐదు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా రెండు క్రీడా పోటీలలో మాత్రమే వారి పేర్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఈ క్రీడల్లో వారి పేర్లు నమోదు చేసుకునే అవకాశం లేదని స్పష్టం చేశారు.ప్రతి గేమ్ కి 2 జట్లను ఎంపిక చేయవలసి ఉంటుందని, రెండు పురుషుల జట్లు, రెండు మహిళల జట్లు ను ఎంపిక చేయాల్సి వస్తుందని కలెక్టర్ తెలియ చేశారు. కబడ్డీ జట్టుకు 12 మంది చొప్పున రెండు జట్లు, ఖోఖో జట్టు కు 16 మంది చొప్పున రెండు జట్లు, క్రికెట్ జట్టుకు 16 మంది చొప్పున రెండు జట్లు, వాలీబాల్ జట్టుకు 12 మంది చొప్పున రెండు జట్లు, బ్యాట్మింటన్ జట్టుకు ఇద్దరు చొప్పున రెండు జట్లను ఎంపిక చెయ్యవలసి ఉంటుందన్నారు. క్రీడా పోటీలు జరిగే షెడ్యూల్ వివరాలు తెలియ చేస్తూ, గ్రామ వార్డు సచివాలయా లలో డిసెంబరు 15 నుండి 20 వరకు, మండల, మునిసిపల్ స్థాయి లో డిసెంబరు 21 నుండి జనవరి 4 వరకు , నియోజకవర్గ పరిధిలో జనవరి 5 నుండి జనవరి 10 వరకు, జిల్లా స్థాయి లో జనవరి 11 నుండి జనవరి 21 వరకు ఆటల పోటీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి లో గెలుపొందిన వారు , జనవరి 22 నుండి 26 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుంది అని తెలియ చేశారు.జిల్లాలోని 512 గ్రామ వార్డు సచివాలయాల్లో పురుషుల, స్త్రీల, వీక్షకుల పేర్లు నమోదు చేయాలని, ఇప్పటికే సచివాలయాలు వారీగా ఎంత మంది పేర్లు నమోదు చెయ్యవలసి ఉంటుందన్నారు. బుధవారం నాటికి 9 శాతం మేర పేర్లు నమోదు చేశారని, ప్రతి వాలంటీర్ కి ఆయా సచివాలయం పరిధిలో లక్ష్యం ఇచ్చి పేర్లు నమోదు వేగవంతం చేయాలని ఆమేరకు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్, మండల పరిధిలోని అధికారులు, డివిజనల్ అభివృద్ధి అధికారులు క్షేత్ర స్థాయి లో సమావేశాలు నిర్వహించి నమోదు వేగవంతం చేయాలని కోరారు.



# జన ప్రభంజనంతో దూసుకుపోతున్న యువగళం పాదయాత్ర.









## -టిడిపి జనసేన పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం
## -జగన్మోహన్ రెడ్డి దివాలాకోరు పాలన.
## -టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో,నవంబరు30,ప్రభాతవార్త.**

ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ ప్రజాసమస్యలపై తాను చేపట్టిన యువగళం పాదయాత్ర కు జనం ప్రభంజనంలా తరలివస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ది దివాలాకోరు పాలనని లోకేష్ ధ్వజమెత్తారు.వైసీపీ పాలనలో రోడ్లపై తట్టమట్టి పోసే నాథుడే కరువయ్యాడని ఆరోపించారు.యువగళం పాదయాత్ర ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మమ్మిడివరం నియోజకవర్గంలో సాగుతోంది.తాళ్ళరేవు మండలం లో వివిధ వర్గాల వారితో మమేక మై వారితో తో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టర్లకు దాదాపు రూ.2లక్షల కోట్లు బకాయిలు పెట్టడంతో టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదనిదీంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ గోతులమయంగా మారి గుంతల్లో రోడ్లు వెదుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీరోడ్లు నిర్మించామని టిడిపి అధికారంలోకి వచ్చాక పాడైపోయిన రహదారులను పునర్ నిర్మిస్తామని వైసీపీ కక్షపూరితంగా నిలిపేసిన బిల్లులు నిలిపివేశారన్నారు.ముఖ్యమంత్రి జగన్ కు కమీషన్లపై ఉన్న శ్రద్ధ పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనపై లేదు. చంద్రబాబు తెచ్చిన కంపెనీలను జే ట్యాక్స్ కోసం వేధించి తరిమేశాడు. జె-గ్యాంగ్ పుణ్యమా అని లక్షలాది ఉద్యోగాలు కల్పించే ఫ్యాక్స్ కాన్, లులూ, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి పరారయ్యాయి.టీడీపీ హయాంలో పరిశ్రమల ద్వారా యువతకు 6లక్షల ఉద్యోగాలు కల్పించిన వైసిపి ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా అంగీకరించింది.వైసిపి బస్సు యాత్ర తుస్సు మందని,బీసీల కు ఎవరి హయాంలో న్యాయం జరిగిందో చర్చకు నేను సిద్ధంమని బస్సు యాత్ర చేసే బ్యాచ్ సిద్దమా అని బస్సు లో తిరిగే వాళ్లకి నా సవాల్ విసిరారు. 26 వేల మంది బీసిల పై అక్రమ కేసులు పెట్టారని అమర్నాథ్ గౌడ్ ని కిరాతకంగా చంపేశారని ధ్వజమెత్తారు.కొబ్బరి రైతులు, కార్మికుల తో త్వరలోనే సమావేశం పెట్టుకొని సమస్యల పరిష్కారం కోసం భరోసా ఇస్తానన్నారు.శెట్టిబలిజలకు ఆత్మగౌరవం ఎక్కువనికష్టాన్ని నమ్ముకున్న వాళ్లు శెట్టిబలిజలని లోకేష్ కితాబిచ్చారు.సొంత కాళ్ల పై నిలబడే వారు ఎవరి నుండి సహాయం కోసం ఎదురు చూడరన్నారు. మీరే ఉన్న దానిలో సాయం చేస్తారని బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆర్, టిడిపి పేర్కొన్నారు.శెట్టిబలిజల కోసం ప్రత్యేక ఫెడరేషన్ పెట్టింది టిడిపిఅని మీ సంక్షేమం కోసం రూ.105 కోట్లు ఖర్చు చేసింది టిడిపియే నని,కల్లుగీత కార్మికులకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేసింది టిడిపి హాయాంలో మోపెడ్ లు, చెట్లు ఎక్కే యంత్రాలు కూడా అందించామనిబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషను ఇచ్చామన్నారు.జగన్ బీసీల వెన్ను విరిచాడు. నిధులు, విధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేసాడని,బీసీ మంత్రి పేషి లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి వైసిపి పాలనలో ఉందన్నారు.జగన్ బీసీ లకి 10 శాతం రిజర్వేషన్లు కట్ చేసి 16 వేల మంది బీసీలను పదవులకి దూరం చేసాడని దుయ్యబట్టారు. శెట్టిబలిజ సోదరులను రాజకీయంగా మరింత గా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు.జగన్ అప్పు చేసి బటన్ నొక్కుతున్నాడు.12 లక్షల కోట్లు అప్పు చేసాడని ఇప్పుడు బటన్ నొక్కినా డబ్బులు పడని పరిస్థితి వచ్చిందని జగన్ దిగిపోయే సమయానికి ప్రతి ఏడాది వడ్డీ నే లక్ష కోట్లు అవుతుందన్నారు.టిడిపి,జనసేన అధికారంలోకి వచ్చిన తరువాత సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని,టిడిపి జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే దామాషా ప్రకారం నిధులు కేటాయించి స్వయం ఉపాధి కోసం రుణాలు అందిస్తాం అన్నారు.జగన్ అమ్మ ఒడి, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు అయ్యే ఖర్చు బీసీ ల సంక్షేమం ఖాతాలో రాస్తున్నాడని,జగన్ పాలనలో చెట్ల పై నుండి పడిపోయి చనిపోయిన కల్లు గీత కార్మికుల కుటుంబాలకు టిడిపి - జనసేన ప్రభుత్వ వచ్చిన వెంటనే సాయం అందిస్తాం అన్నారు.టిడిపి,జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిల రక్షణ కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం అని ప్రకటించారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రెండు నియోజకవర్గాల మీదుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగింది. ముమ్మిడివరం నియోజకవర్గంసుంకరపాలెం క్యాంప్ సైట్ నుండి 213వ రోజు యువగళం యాత్ర ప్రారంభించిన లోకేష్ రాత్రికి కాకినాడ రూరల్ నియోజకవర్గాని కి చేరుకున్నారు. ఇంజరం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి సమీపంలోని ఇంజరం ప్రధాన రహదారిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరిందని తెలిపారు.జగన్ అండ్ కోకు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యల పై లేదు.టిడిపి హయాంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ బిల్లులు చెల్లించలేక మూలనబెట్టారు.కనీసం కాలువల పూడిక కూడా తీయలేని దివాళాకోరు ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిదని తీవ్రంగా విమర్శించారు.టిడిపి అధికారంలోకి వచ్చాక ఇంజరం వంతెన నిర్మాణంతోపాటు శాశ్వత ప్రాతిపదికన తూరలు ఏర్పాటు చేస్తాం. లోకేష్ ను కలిసిన బాపనపల్లి గ్రామస్తులు తమసమస్యలను వివరించారు. తాళ్లరేవు మండలం చినబాపనపల్లి, పెదబాపనపల్లి మీదుగా పల్లిపాలెం టు కాజులూరు వెళ్లే రోడ్డు 3కిలోమీటర్ల మేర పాడైపోయి గుంతలమయ మైంది.ఈ రోడ్డుపై విద్యార్థులు స్కూలుకు వెళ్లడం చాలా కష్టంగా మారింది.రైతులు పంటలను రవాణా చేయడం కష్టతరంగా మారింది.రాత్రిపూట ప్రయాణం చేసేవారు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.చిన బాపనల్లి, పెద బాపనపల్లి గ్రామాల్లో టీడీపీ హయాంలో రూ.2కోట్లతో సీసీరోడ్లు నిర్మించారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రధాన రహదారి పాడైపోతే పట్టించుకునేవారు లేరు.గత ప్రభుత్వంలో మా గ్రామానికి మంజూరైన ఇళ్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో ఇళ్లు బేస్మెంట్ స్థాయిలోనే నిలిచిపోయా యన్నారు.సీఎస్ఆర్ నిధులను పంచాయతీ పరిధిలో ఖర్చు చేయాలి.పదో తరగతి పాసైన విద్యార్థులను ఓఎన్జీసీ ఆధ్వర్యం లో చదివించేలా చర్యలు తీసుకోవాలిదేశాభివృద్ధికి ఉపకరించే ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణానికి సహకరించిన గ్రామీణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. 2011లో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం అన్యాయం.టిడిపి అధికారంలోకి వచ్చాక ఓఎన్ జిసితో చర్చించి హామీల అమలుకు చర్యలు తీసుకుంటాం.గ్రామంలో ఆసుపత్రి నిర్మాణం, వైద్య సిబ్బంది ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాళ్లరేవులోని నిరుద్యోగ యువకులకు స్థానిక కంపెనీలతో మాట్లాడి ఉద్యోగాలిచ్చేలా చర్యలు తీసుకుంటాం.యువకులు ఉద్యోగాలు వచ్చేవరకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు భృతి కల్పిస్తాం.చంద్రబాబు సారథ్యంలో రాబోయే 5ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల ఏర్పాటుతో 20లక్షల ఉద్యోగాలిస్తాం.ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తాం అన్నారు. వృద్ధ గౌతమి పాయను ఆనుకుని పిట్టల్లంక, అరటికాయ లంక, నీలపల్లి, తాళ్లరేవు, కోరంగా గ్రామాల్లో ఇసుక ర్యాంపులు వున్నాయి. ఈ ర్యాంపుల్లో సుమారు 200 నావలు ఉన్నాయి.ఒక్కో నావపై 8 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి, రవాణా రంగం నుంచి కూడా మరికొందరు జీవనోపాధి పొందుతున్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా బతుకులు చిన్నాభిన్నం అయ్యాయి.ర్యాంపుల్లో అధికారపార్టీ నాయకులు దందాలు చేస్తూ మా పొట్టగొడుతున్నారన్నారు.జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలనలో అన్నిరకాల చేతివృత్తుల వారు తీవ్రంగా దెబ్బతిన్నారు.

కుర్చీల్లేని కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, బిసి కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు.మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకం ద్వారా ఆధునాతన పనిముట్లను సబ్సిడీపై అందిస్తాం.కార్పెంటర్లకు చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేసి ఆదుకుంటాం.వడ్రంగి ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే వేదికను ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వానికి అవసరమైన కలప వస్తువులను వడ్రంగి సంఘాల ద్వారా కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తాం.ఇది తాళ్లరేవులో ఫిష్ ఆంధ్ర పేరుతో ఏర్పాటుచేసిన సర్కారు వారి చేపలు దుకాణం. నిరుద్యోగ యువత ఉపాధి కోసం చంద్రబాబునాయుడు హెచ్ సిఎల్ లాంటి ఐటికంపెనీలు, కియాలాంటి భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పిస్తే, చేతగాని ముఖ్యమంత్రి జగన్ డిగ్రీలు, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన యువకులతో చేపల దుకాణాలు, మటన్ మార్టులు పెట్టించాడని విమర్శించారు.

# శ్రీ బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.32లక్షల82వేలు.

**మామిడికుదురు.నవంబర్30 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ స్వామివారి హుండీల ఆదాయాన్ని గురువారం కోనసీమ జిల్లా సహాయ కమిషనర్ కె. ఎం.వి.డి.వి.ప్రసాద్,అమలాపురం తనిఖీదారు జె.రామలింగేశ్వర రావు ల పర్యవేక్షణలో లెక్కించగా 63రోజులకు గాను రూ.31,81,919లు అన్నదానం హుండీ ద్వారా రూ.1,00,206లు వెరశి మొత్తం ఆదాయం రూ. 32,82,125 లు, బంగారం 16గ్రాముల 300 మిల్లీ గ్రాములు, వెండి 205 గ్రాములు సమకూరినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, గ్రామ పంచాయతీ సర్పంచ్ గెడ్డం మంగా లక్ష్మి,వెంకటేశ్వరరావు పి.ఎ. సి.ఎస్.ఛైర్మన్ గెడ్డం కృష్ణ మూర్తి, ధర్మ కర్తలమండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు,గూటం శ్రీను కొమ్ముల సూరిబాబు,బత్తుల విజయ గంగా రత్నం,సేవా సంఘం సభ్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగురాలిని మోసం చేసిన మరో దివ్యాంగుడు.

## పెళ్లి నిశ్చయం జరిగాక డబ్బుతో పరార్..

**అంబాజీపేట,నవంబర్ 30, ప్రభాతవార్త..**

ఓ దివ్యాంగురాలితో పెళ్లి నిశ్చయం జరుపుకున్న ఓ ప్రభుద్ధుడు మాయ మాటలుచెప్పి ఆమె వద్ద నుండి లక్షలాది రూపాయలతో తీసుకొని పరారయ్యాడు.దీనికి సంబంధించి స్థానికపోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పసుపల్లికి చెందిన దివ్యాంగురాలునుఅయినవిల్లి మండలం వీరవల్లిపాలెంకు చెందిన మరొక దివ్యాంగరాలు విజయవాడకుచెందిన దివ్యాంగుడు న్యాయంపల్లి శ్రీకాంత్ కు కొన్నేళ్ల క్రితం పరిచయంచేసిందన్నారు. దాంతో పసుపల్లికి చెందిన దివ్యాంగురాలితో శ్రీకాంత్ తరచూ మాట్లాడుతూ ఉండేవాడన్నారు. శ్రీకాంత్, అతని అన్న నాగరాజులతో పాటు మరో ముగ్గురు కలిసి దివ్యాంగురాలితో శ్రీకాంత్ కు వివాహం చేసేందుకు సంబంధంకుదుర్చుకున్నారన్నారు. ఈ ఎంగేజ్మెంట్ను అడ్డుపెట్టుకుని వ్యాపారం చేసేందుకుడబ్బులు కావాలంటూ పలు దఫాలుగా దివ్యాంగురాలి వద్ద నుండి రూ.11.50 లక్షలనుశ్రీకాంత్ తీసుకున్నాడన్నారు. అనంతరం శ్రీకాంత్ వద్ద నుండి ఫోన్ గాని,ఎటువంటిసమాచారం లేదన్నారు. నవంబర్ 29న బాధితురాలైన దివ్యాంగురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు శ్రీకాంత్, అతని అన్న నాగరాజులతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎ.చైతన్యకుమార్ తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజలకు జగనన్న శాశ్వత భూహక్కు చట్టం వరం.

## - ప్రభుత్వ విప్ చి ర్ల జగ్గిరెడ్డి

**ఆత్రేయపురం, నవంబర్ 30( ప్రభాతవార్త)**

బడుగు బలహీన వర్గాల ఎస్సి లంక రైతులుకు జగనన్న శాశ్వత భూ హక్కు చట్టం ఒక వరం లాంటిదని రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొ త్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆయన ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో ఎస్సీ వర్గానికి చెందిన లంక రైతులు257 మందికి గురువారం శాశ్వత భూహక్కు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి డి క్లాస్, ఏక్ సా ల్ లీజు పట్టాలు ఉన్న రైతులకు భూమిపై శాశ్వత హక్కు ఉండేది కాదని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులందరికీ మేలు జరిగేలా పంట భూముల సమస్యలు పరిష్కరించి శాశ్వతంగా పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ గ్రామంలో257 మంది రైతులకు 20 నుండి 50 సెంట్ల వరకు శాశ్వత హక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. పేదలకు మంచి చేయకుండా అడ్డుకుంటున్న ప్రతిపక్షాల వైఖరులకు చరమగీతం పాడాలని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేసే ఈ ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నికలలో గెలిపించాల్సిన బాధ్యత ప్రజల పైనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కొత్తపేట ఆర్డిఓ ఎం ముక్కంటి, తాసిల్దార్ డివిఎస్ అనిల్ కుమార్, అప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల రైతు సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీను రాజు, ఎంపీడీవో నాతి బుజ్జి, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, వాడపల్లి ఆలయ కమిటీ సభ్యులుమెర్ల వెంకటేశ్వరరావు, సాకర్ సొసైటీ అధ్యక్షులు పి కృష్ణంరాజు, వైయస్సార్సీపీ నాయకులు ఈలిరాము, పెద్ద సంఖ్యలో నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# బీసీ భరోసా బాట సమావేశానికి తరలి వెళ్లిన శెట్టిబలిజ వర్గీయులు..

**అంబాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త..**

ముమ్మిడివరం నియోజవర్గం తాళ్లరేవు మండలం కోరంగిలో జరిగే జిల్లా బీసీ భరోసా బాట సమావేశానికి టిడిపికి చెందిన అంబాజీపేట మండల శెట్టిబలిజ వర్గీయులు గురువారం తరలి వెళ్లారు.రాష్ట్ర శెట్టిబలిజ సాధికార కన్వీనర్ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో నారా లోకేష్ ముఖ్య అధితిగా పాల్గొంటారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శెట్టిబలిజ సాధికార కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శెట్టిబలిజ సాధికార కన్వీనర్ ఆధ్వర్యంలో జరిగే బిసి భరోసా బాట సమావేశంలో ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొంటారన్నారు. అనంతరం మండలంలోని 16 గ్రామాలలోని టిడిపి కి చెందిన శెట్టిబలిజ సామాజిక వర్గీయులు శెట్టిబలిజ సాధికార జిల్లా కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో కోరంగికి బయలుదేరి వెళ్లారు.ఈ సమావేశానికి గుడాల ఫణి, యనమదల రాజబాబు,కేతా అర్జునరావు, దొమ్మేటి సురేష్, కడలి కొండ, పితాని కేశవ, మట్టపర్తి సతీష్, దాసరి శ్రీనివాసరావు తదితరులు తరలి వెళ్లారు.



# దండోరా వర్గంనకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలి..

**అంబాజీపేట, నవంబర్ 30, ప్రభాతవార్త..**

కోనసీమ ప్రాంతానికి చెందిన మాదిగ వర్గీయుల చిరకాల వాంఛ ఎమ్మెల్యే సీటు దక్కించుకోవడమేనని, టిడిపి ఆవిర్భావం నుండి పార్టీ విజయానికి కృషి చేస్తున్న మాదిగలకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు దండోరా వర్గీయులు వినతిపత్రంను అందజేశారు.యువగళం పాదయాత్రలో బాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటిస్తున్న లోకేష్ ను పి.గన్నవరం నియోజవర్గ టిడిపి దండోరా నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అమలాపురం పార్లమెంట్ (ఎస్సీ రిజర్వుడ్) పరిధిలోని అసెంబ్లీ ఎస్సి నియోజకవర్గాలైన అమలాపురం, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాలలోని ఒక అసెంబ్లీ సీటును దండోరా మాదిగ వర్గీయులకు కేటాయించాలని లోకేష్ ను కోరామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చిందని, టిడిపికి అండగా ఉంటున్న మాదిగ వర్గీయులకు ఎమ్మెల్యే సీటునిచ్చి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు.ఈ కార్యక్రమంలో నేదునూరి వీర్రాజు, పెదపూడి శ్రీను,మంద రాజేష్, నేదునూరి రాజ్ కుమార్, నూటికుర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే.

**సీతానగరం నవంబర్ 30 ప్రభాతవార్త.**

మండలంలో ఇటీవల ముగ్గళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన దూళ్ల దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. రాజంపేట గ్రామంలో మృతిని కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గాప్రసాద్ మృతి తనను తీవ్ర వేదనకు గురిచేసిందని తాను తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. రోడ్డు నిర్మాణం జరుగుతున్న సమయంలో ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సింగవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోస్న, కన్వీనర్ గంట శ్రీనివాసరావు, పెదపాటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# వాకపల్లిలో వనసమరాధన

**ప్రత్తిపాడు నవంబర్ 30 ప్రభాత వార్త:**

మండలంలోని వాకపల్లిలో సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో గురువారం వనసమరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి ఉసిర చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉసిరి చెట్టు దగ్గర కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్, ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, ఎంపీడీఓ కార్యాలయ సూపరిటెండెంట్ జె.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, వైసిపి మండల అధ్యక్షుడు పంచాది వీరబాబు, లంపకలోవ సొసైటీ చైర్మన్ గొంతీన సురేష్, ఏఎంసీ డైరెక్టర్ నాగులపల్లి బాబ్జి రేఖ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మద్దింశెట్టి సత్యానందంకి ఘన నివాళులు

**యానం నవంబర్ 30, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం మద్దింశెట్టి సత్యానందంకి ఇంచార్జ్ పరిపాలనాధికారి అరుల్ ప్రకాశం ఘనంగా నివాళులు అర్పించారు. ఫెర్రీ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మద్దింశెట్టి జియ్యన్న, ముత్యాల బోస్, పిఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ స్కూల్లో ఘనంగా థాంక్స్ గివింగ్ డే

**రావులపాలెం, నవంబరు 30 (ప్రభాతవార్త) :**

విద్యార్థులు చిన్న వయసు నుండే సేవాభావం, పెద్దలపట్ల గౌరవం పెంపొందించడమే నారాయణ విద్యా సంస్థల ముఖ్య ఉద్దేశమని సంస్థ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రావులపాలెం నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ రమణబాబు ఆధ్వర్యంలో గురువారం థాంక్స్ గివింగ్ డే ఘనంగా నిర్వహించారు. రావులపాలెం సీఆర్సీ వృద్ధాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎజిఎం శ్రీనివాసరెడ్డి పాల్గొని విద్యార్థులకు ఉన్నత భావాలను ఉత్తమ విలువలను ప్రతిపాదిస్తూ థాంక్స్ గివింగ్ డే నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులు సమకూర్చిన స్వీట్స్, ఫ్రూట్స్, బిస్కెట్స్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అందజేసారు. అనంతరం ఊబలంకలో గల మదర్ తెరిసా ఆశ్రమంలో అనాథ పిల్లలకు పళ్ళు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇంచార్జ్ అప్పారెడ్డి, ఏవో వెంకటరెడ్డి, కోఆర్డినేటర్ హరిత, వైస్ ప్రిన్సిపల్ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కన్నబాబు ఆధ్వర్యంలో డిసెంబర్ 4న గ్రాండ్ క్రిస్మస్.

**గోకవరం నవంబర్ 30. ప్రభాత వార్త**

డిశంబర్ 4 వ తేదీన జగ్గంపేట నియోజకవర్గం గ్రాండ్ క్రిస్మస్ నుగోకవరం లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రశాంత్ కుమార్ హాలో నెన్ గురువారం తెలిపారు. ఈ గ్రాండ్ క్రిస్మస్ గోకవరం గ్రామ శివారులో కొల్లటి శ్రీను లేఅవుట్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ గ్రాండ్ కిస్మిస్ లో క్రైస్తవ మత బోధకులు జూహాని హాల్నిన్ సర్జా బర్నబాస్, ప్రతాప్ సిన్హా, శ్యామ్ సాగర్,డి ఎస్ కుమార్, పాల్గొని క్రైస్తవ సందేశాన్ని క్రైస్తవులకు బోధిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రశాంత్ కుమార్ హాలో నెన్ విజ్ఞప్తి చేశారు



# ఆర్ అండ్ ఆర్ కాలనీలో పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం.

**గోకవరం నవంబర్ 30. ప్రభాత వార్త**

గోకవరం లో ఆర్ అండ్ ఆర్ కాలనీ నివసించేడి కొడమంచిలి నాగేశ్వరరావు, పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా. పనిచేసేవారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. లంక హరిబాబు, మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆధ్వర్యంలో వంట సామాగ్రి బియ్యం ప్యాకెట్, వంటనూనె, కూరగాయలు, కిరాణా సామాన్లు, కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఎవరు కష్టం లో ఉన్న అదుకొంటుందని, హరిబాబు, తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాలూరు బోసు బాబు, మాజీ ఎంపీటీసీ రాష్ట్ర ఎస్సీ సేల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్, గోకవరం మండల యువత అధ్యక్షులు గుండా శివ ప్రసాద్, మండల ఎస్సీ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, యూనిట్ ఇంచార్జ్ మండిగ బాలాజీ, గోకవరం టౌన్ ఉపాధ్యక్షుడు పాలడి శ్రీను, బూత్ కన్వీనర్ స్టూడియో రాజ్, కోఆర్డినేటర్ కొంగరపు రాజు, లంక పోసిబాబు, సిద్ద సత్యనారాయణ, పెనుమాకుల రత్నం, కూరసం వెంకన్న దోర, గేదెల చిన్న సుబ్బారావు, మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



# క్వాయర్ బోర్డు ఆధ్వర్యంలో అవేర్నేస్ ప్రోగ్రాం.

**మామిడికుదురు.నవంబర్30 ప్రభాతవార్త.**

మండలం లోని పెద్దపట్న%శీ%లంక గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో కోయర్ బోర్డ్ వారు ఎంటర్ప్రైన్ యువర్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ను కోనసీమ కోకోనట్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాయర్ బోర్డ్ రీజనల్ ఆఫీసర్ టీజే ఏసుదాసు, నాబార్డు ఏజీఎం సోమనాయుడు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్యాం బాబు,హార్టికల్చర్ ఆఫీసర్ శైలజ , మాధురి, కోనసీమ కోకోనట్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ వేగి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ పసుపులేటి మహాలక్ష్మి రావు , కంపెనీ డైరెక్టర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం యువతను, మహిళలను నిరుద్యోగులకు ఎంటర్ప్రెన్యువర్లుగా డెవలప్ చేయడానికి కావలసిన శిక్షణలు అందించి తద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం. నాబార్డ్ ద్వారా క్లస్టర్ను ఏర్పాటు చేసి తద్వారా కొబ్బరి కి విలువను పెంచడం ద్వారా సరైన ధర, యువతకు ఉపాధి అందించవచ్చునని నాబార్డ్ ఎజిఎం సోము నాయుడు వివరించారు. అదేవిధంగా ఎల్.డి.ఎం,

ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్,హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారు కూడా తమ డిపార్ట్మెంట్ నుంచి కావాల్సిన ట్రైనింగ్లు, సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా అన్ని డిపార్ట్మెంట్ల వాళ్ళు సూచించడం జరిగింది.



# యువ గళం పాదయాత్రను విజయవంతం చేయండి

## :మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి

**కాకినాడ రూరల్,నవంబర్ 30(ప్రభాతవార్త):**

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణమూర్తి తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు. గురువారం తమ స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ,జనసేన పార్టీ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా నారా లోకేష్ కొనసాగిస్తున్న పాదయాత్ర డిసెంబర్ ఒకటవ తేదీన కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని గురజానపల్లి గ్రామంలో నుండి ప్రారంభమై సర్పవరం జంక్షన్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను లోకేష్ ఎండ కడతారని ,ప్రజలందరూ వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం, కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అమలు చేసే కార్యాచరణ వివరాలను లోకేష్ తెలియజేస్తారన్నారు. ఈ సమావేశంలో కాళ్ళ శ్రీను, పెంకె వీరబాబు, పిల్లి విజయ్ గోపాల్,సతీష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి శరణం...

## మెర్నిపాడు లో వైభవంగా పడి పూజ...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త,**

వైఎస్సార్సీపీ నాయకుడు గారపాటి అశోక్, సర్పంచ్ సౌజన్య దంపతుల ఆధ్వర్యంలో మండలంలోని మెర్నిపాడు గ్రామంలో స్వామి అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గణపతి హోమం లక్షార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పడిపూజను ఘనంగా నిర్వహించారు. మండపేట అయ్యప్ప దేవాలయం అర్చకులు సుబ్రహ్మణ్యం నంబూద్రి పడిపూజను వేడుకగా జరిపించారు. గురుస్వాములు మేడిశెట్టి సూర్య భాస్కరరావు , భజన బృందం ఆద్యంతం భక్తులను అలరించింది. మండపేట, మెర్నిపాడు, జేగురుపాడు తదితర ప్రాంతాల నుంచి వందలాదిగా స్వాములు పడి పూజలో పాల్గొన్నారు. అనంతరం అశోక్ దంపతుల ఆధ్వర్యంలో మాలదారులకు ఒడిని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలంతా పడిపూజను తిలకించి స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు.



# శ్రీ ప్రకాష్ లో కన్నుల పండుగగా శ్రీ శృంగార వల్లభస్వామి దివ్య కళ్యాణం

**తుని(శంఖవరం) నవంబర్ 30 ప్రభాతవార్త**

దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్మ ప్రచార వారోత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ శృంగార వల్లభస్వామి వారి దివ్య కళ్యాణం గురువారం సాయంత్రం శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా ఈ కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కళ్యాణం అనంతరం ప్రసాద వితరణ జరిగింది. ఈ స్వామి వారి దివ్య కళ్యాణంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు, రామసీత దంపతులు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, సమీరా దంపతులతో పాటుగా తుని, పాయకరావుపేట కు చెందిన పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెనుగుదురులో ఆరోగ్య ఉప కేంద్రం లో అగ్ని ప్రమాదం

## :మూడు లక్షలు విలువ చేసే మందులు, సామాగ్రి నష్టం

**కాకినాడ రూరల్,కరప నవంబర్ 30(ప్రభాతవార్త)**



మండలంలోని పెనుగుదురు గ్రామంలో పిహెచ్ సి సబ్ సెంటర్లో బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని పిహెచ్సి వైద్యులు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ ప్రమాదం లో మందులు, ఫర్నిచర్, ఆక్సిజన్ సిలండర్ కాలిపోయినట్టు తెలిపారు.జగన్నాధపురం ఫైర్ నివారణ అధికారి ఏసుబాబు తమ సిబ్బందితో ఫైర్ వాహనం తీసుకొచ్చి మంటలు అదుపు చేశారు. సంఘటనా స్థలానికి కరప ఏఎస్ఐ ప్రసన్నకుమార్ సిబ్బందితో హుటా హుటిన చేరుకొని స్థానికుల చెప్పిన వివరాలు తో కేసు నమోదు చేశారు.పెనుగుదురు సచివాలయం వద్ద జరిగిన ఈ సంఘటన పై సర్పంచ్ రెడ్డిపల్లి వెంకట మాధవి రమేష్ స్వయం గా పరిస్థితి వివరాలు తెలిపారు. సబ్ సెంటర్ పక్కనే ఉండటంతో తగులుపడతాయని ఆందోళన చెందారు. అయితే పిఎస్సి సబ్ సెంటర్లో ఉన్న రికార్డులు కంప్యూటర్లు టేబుల్స్ పూర్తిగా అగ్నికి కాలి బూడిదయ్యాయి. గురువారం కరప పిహెచ్సి వైద్యాధికారి శ్రీనివాస నాయక్ పోలీస్ స్టేషన్ లో పూర్తి వివరాలు తో పిర్యాదు చేశారు.సుమారు 3 లక్షలు నష్టం కలిగిందని పిర్యాదు లో తెలిపారు.



# శిశువు మృతి ఘటనపై విచారణ

**యానాం నవంబర్ 30,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన శిశువు అనంతరం విషమస్థితిలో మృతిచెందిన ఘటనపై గురువారం పుదుచ్చేరి నుంచి వచ్చిన ఆరోగ్యశాఖ కమీషనర్, విచారణాధికారి రాజీవ్ సోనీ పూర్తిస్థాయి విచారణ నిర్వహించారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామానికి చెందిన గుడివాడ దుర్గాపైడిరాజు, దివ్య దంపతులకు నవంబర్ 15న యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడశిశువు జన్మించింది. ఈ నేపథ్యంలో తల్లి దివ్య, జన్మించిన శిశువు ఆరోగ్యంగా ఉన్నారని భావిస్తున్న తరుణంలో నవంబర్ 16వ తేదీన శిశువు ఆరోగ్యపరిస్థితి విషమించింది. దీంతో వైద్యసిబ్బందికి తండ్రి దుర్గాపైడిరాజు కుటుంబసభ్యులు శిశువుపరిస్థితి సీరియస్ గా ఉందని ఉదయం నుంచి చెప్పినప్పటికి స్పందించలేదని నిర్లక్ష్యంగా వ్యవహరించారని మధ్యాహ్నం 3 గంటలకు అంబులెన్స్ ఇచ్చి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేశారని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. ఈనేపథ్యంలో అంబులెన్స్లో ఆక్సిజన్ సరిపడినంత లేకపోవడం, సహాయక సిబ్బంది లేకపోవడంతో శివువు మార్గమధ్యలో మృతిచెందిందని విచారణ అధికారి రాజీవ్ సోనీ కి వివరించారు. దీనిపై బాధితులు బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



# యువ గళం యాత్రను విజయవంతం చేయండి

## పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

**తొండంగి ( శంకవరం) నవంబర్ 30 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ యువగళం యాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. తొండంగి మండలం ఒంటిమామిడి లో యువ గళం పాదయాత్ర పై తెలుగుదేశం జనసేన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండు రోజులు పాటు కొనసాగనున్న యువ గళం యాత్రను విజయవంతం చేయాలని , యువతకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు వారికి సంపద మార్గాలను చూపించేలా తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించిందన్నారు. అనంతరం టిడిపి ఇన్చార్జ్ యనమల దివ్య , యనమల కృష్ణుడు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో.మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు మండల జనసేన అధ్యక్షుడు బెండపూడి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తుని నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యనమల దివ్య రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు పార్టీ పరిశీలకుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు తుని నియోజకవర్గం జనసేన సమన్వయకర్త చోడిశెట్టి గణేష్ సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావు ఎస్ఎల్ రాజు మోతుకూరి వెంకటేష్ యనమల శివరామకృష్ణ కోట రమణ మాజీ ఎంపీపీ యనమల కృష్ణ దంతులూరి చిరంజీవి రాజు అంకం రెడ్డి నానబ్బాయి యన్న మురళీకృష్ణతదితరులు పాల్గొన్నారు



# కత్తిపూడి జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం.

## ఆటోను ఢీ కొట్టిన లారీ.. ఇద్దరు మృతి, ఇద్దరు తీవ్ర గాయాలు,

**శంఖవరం నవంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని కత్తిపూడి జాతీయ రహదారిపై ఆటోను లారీ ఢీకొట్టిన ఘోర ప్రమాదంలో ఇద్దరుమృతి చెందాగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కత్తిపూడి నుండి తొండంగి వెళ్తున్న ఆటో ఆరుగురు ప్రయాణికులు తో వెళ్తుండగా కత్తిపూడి శివారు పెట్రోల్ బంకు సమీపంలో అదే రహదారిపై వైజాగ్ వెళుతున్న ఒక లారీని మరొక లారీ తప్పించబోయే సమయంలో ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తొండంగి మండలం ఏవి నగరం గ్రామానికి చెందిన గంపల చంద్రావు (65) అక్కడికక్కడే మృతి చెందగా దోని కాశమ్మ(65) తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మిగిలిన నలుగురిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే ఘటన స్థలానికి అన్నవరం ఏ ఎస్సై ఐ ఆర్ వి ఎన్ మూర్తి సంఘటన స్థలానికి క్షత గాత్రులను 108 లో తుని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**గండేపల్లి నవంబర్ 30 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లిలో వేంచేసి ఉన్న విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొచ్చర్ల ప్రసాద్ సుబ్బలక్ష్మి దంపతులు,సేనాపతి సత్యనారాయణ రామలక్ష్మి దంపతులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోశ్చరణలు మంగళ వాయిద్యాలు భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామం నుండే కాకుండా ఇతర గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా గోపూజా... కార్తీకం పరమ పవిత్రం...

**మండపేట రూరల్ నవంబర్ నవంబర్ 30 ప్రభాతవార్త**

మండపేట లో ప్రసిద్ధి చెందిన శ్రీకామాక్షి ఏకాంబరేశ్వర స్వామి ఆలయంవద్ద గో పూజ కార్యక్రమం ఘనం గా నిర్వహించారు.పవిత్ర కార్తీకమాసం సంధర్భంగా గురువారం రాత్రి ఈ కార్యక్రమం నిర్వహించారు. లలితాగ్రూపు ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. గోవుకు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బంటుమిల్లి చంద్రశేఖర్ శాస్త్రి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించారు.కార్తీకమాసంలో గోపూజ చేస్తే 14 కోట్ల దేవతల అనుగ్రహం కలుగుతుందని అర్చకులు పేర్కొన్నారు. సర్వపాపాలు తొలగి పోతాయని పేర్కొన్నారు.సర్వసౌభాగ్యాలు కలుగుతాయని చెప్పారు. ఈ నమ్మకంతో గురువారం సంధ్యా సమయంలో మహిళలు పసుపు,కుంకుమ,రాసి పూలు అక్షితలతో పూజలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, ఆయన సతీమణి ఉషాకుమారి,మంగ, దుర్గాదేవి, రిక్షిక,కంచర్లసుబద్ర,గాడువాణి,లీల,కృష్ణకుమారి, వెంకటలక్ష్మి,సంధ్య,నాగిని, గౌరి, పార్వతి,యశోద,బుజ్జి, అర్చకులు ,మండూరి బద్రాచారి,సాయిసంతోష్, మణేశ్వర్, సత్యాచార్యులు, రాంబాబులు పూజలు నిర్వహించారు.



# ఉమా రామలింగేశ్వర స్వామికి విబూదాభిషేకం

**గండేపల్లి నవంబర్ 30 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామికి 108 కిలోల విభూతితో విబూదాభిషేకం చేశారు. ఆలయ పురోహితులు చంద్రమౌళి సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం రోజున ఆలయంలో ఉదయం గణపతి పూజ ఏకవార రుద్రాభిషేకం 108 కిలోల విభూదితో విబూదాభిషేకం గోపు సేవ అనంతరం అమ్మవారి కుంకుమ పూజ మంగళ హారతుల తో ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రామంలోనే కాకుండా ఇతర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు జంటలు జంటలుగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ అభిషేకాలు చేయడం ద్వారా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, జోశ్యుల రాంబాబు, తమటం నాగేంద్ర, కర్నాకుల శివయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా "బత్తుల"

**రాజమండ్రి బ్యూరో నవంబర్ 30 (ప్రభాతవార్త):**

రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం కాపవరంలో మూడు రోజుల క్రితం దళితవాడలో అద్దెకు ఉంటున్న నిరుపేద కుటుంబాలు పూడిగుడిసె అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయిన ముదాపాటి వెంకటలక్ష్మి , గుండుపల్లి సుశీల, మొహమాటి శ్రీలక్ష్మి ,మంచాల సామ్యూల్ ను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించి ప్రమాదం జరిగిన తీరుని తెలుసుకుని వారికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ కోరుకొండ మండలంలో ఫైర్ స్టేషన్ లేక సకాలంలో ఫైర్ ఇంజన్ రాక చిన్నపాటి ప్రమాదం కాస్త పెను ప్రమాదంగా మారి నిరుపేద కుటుంబాలను నిస్సహాయ స్థితిలో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా నెంబర్ వన్ నియోజకవర్గం అంటే అని ప్రశ్నించారు.భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.


వీరి వెంకట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కాపవరం గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్, నవంబర్ 30 (ప్రభాతవార్త):**



జిల్లాలో అంగన్వాడి కేంద్రాలకు వెళ్లే చిన్నారుల హాజరు శాతాన్ని పెంచే విధంగా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు తగు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి.. వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. ఆయా శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి.. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, వైద్య సిబ్బంది ఖాళీల భర్తీ, సీజనల్ వ్యాధుల నివారణ, ఫీవర్ సర్వే వివరాలు, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి అంగన్వాడీ, పాఠశాల విద్యా శాఖ కార్యకలాపాలు, ప్రభుత్వ శాశ్వత భవనాల నిర్మాణాలు ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..జిల్లా అధికారులతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య శిబిరాల్లో ప్రత్యేక కేసులకు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ లో సకాలంలో వైద్య సేవలు అందించేలా వైద్య అధికారులు పర్యవేక్షించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో రక్తహీనతను అధిగమించేందుకు చేపడుతున్న కార్యకలాపాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రధానంగా చిన్నారులు, గర్భిణీ స్త్రీలపై దృష్టి సారించాలన్నారు. వైద్య ఆరోగ్యం కుటుంబ సంక్షేమం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులు క్షేత్రసాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని, ప్రధానంగా అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులు హాజరు శాతాన్ని పెంచేందుకు అధికారులను ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యా శాఖకు సంబంధిచి గ్రాస్ఎన్రోల్మెంట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సీపీవో పి.త్రినాథ్, డీఎంహెచ్ఓ డా. జె.నరసింహనాయక్, డీఐవో డా.కె.రత్నకుమార్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఈవో జి.నాగమణి, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవో తదితరులు హాజరయ్యారు.

# పనిచేసే వ్యక్తికే సమాజంలో తగిన గుర్తింపు -ఎంపీపీ చలగళ్ళ దొరబాబు

**గండేపల్లి నవంబర్ 30 (ప్రభాతవార్త):**

ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పనిచేసినప్పుడు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని గండేపల్లి ఎంపీపీ చలగళ్ళ దొరబాబు అన్నారు. గండేపల్లి పీహెచ్సీలో పనిచేస్తున్న డాక్టర్ సౌమ్య బదిలీ కావడంతో వీడ్కోలు సభ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దొరబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుత్తల లలిత, ఎంపీటీసీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది సౌమ్య దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు.



# దమ్ము ఉంటే ఇసుక ర్యాంప్ ఆపు...

**ఎమ్మెల్యే వేగుళ్ళ కు ఎమ్మెల్సీ తోట సవాల్...**

**చారిత్రక తీర్మానం...**

**మండపేట ప్రధాన రహదారి పై అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు...**

**మండపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**



కపిలేశ్వరపురం ఇసుక ర్యాంప్ లో తాను దోపిడీ చేస్తున్నానని ఆరోపించిన ఎమ్మెల్యే వేగుళ్ళ కు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనదైన శైలి లో సవాల్ విసిరారు. ఇసుక ర్యాంప్ అక్రమమైతే ఎమ్మెల్యే వేగుళ్ళ అక్కడికి వెళ్ళి ర్యాంప్ ను ఆపాలని సవాల్ చేశారు.మండపేట వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూఇసుక, మట్టి, గ్రావెల్ పై ఎమ్మెల్యే వేగుళ్ళ విమర్శలను తిప్పికొట్టారు. వేగుళ్ళ కు సిగ్గు ,ధైర్యం ఉంటే ర్యాంప్ ఆపాలని సవాల్ విసిరారు. ఇసుక పై మాట్లాడే అర్హత ఎమ్మెల్యే కు లేదన్నారు. ఎమ్మెల్యే గతంలో ఇసుక దోపిడీ కి ఆజ్యం పోసారని ఆరోపించారు. ఈనాడు, ఎన్ టివి ల్లో ఇసుకాసురుడు అంటూ ప్రధాన శీర్షికతో వచ్చిన వార్తలు మార్చిపోయారా...అంటూ ప్రశ్నించారు. కేశవరం ప్రజలు ఎమ్మెల్యే ను రమ్మంటే ఎందుకు వెళ్లలేకపోతున్నారని ప్రశ్నించారు. ఓటమి భయం తో ఎమ్మెల్యే వేగుళ్ళ వణుకు తున్నారని పేర్కొన్నారు. ఇసుక చెన్నై కి చెందిన వారు తీస్తున్నారని దమ్ముంటే ఎమ్మెల్యే అక్కడి కి వెళ్లి ఆపాలని సవాల్ చేశారు. ఆపి చూడండి అంటూ తనదైన శైలి లో ఆగ్రహం వ్యక్తంచేశారు. మండపేట పురపాలక సంఘం కౌన్సిల్ లో చరిత్రాత్మక తీర్మానం చేసారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేట ప్రధాన రహదారి పై డాక్టర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసారని చెప్పారు. గత కొన్నేళ్లుగా ఇక్కడి దళితులు మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేయాలని కోరినా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చేయలేకపోయారని విమర్శించారు. దళిత వాడలకే వారు పరిమితం చేయాలని చూశారని విమర్శించారు. మండపేటలో కనీసం అనుమతులు లేని నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేసారే తప్ప మహనీయులు విగ్రహాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. కరాచీ సెంటర్ వద్ద ఎలాంటి తీర్మానం లేకుండా ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. తాము ఎన్టీఆర్ విగ్రహం కు వ్యతిరేకం కాదన్నారు. అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకులు ఎన్టీఆర్, వైస్సార్ లు మాత్రమే నని ఇప్పుడు వీరి సరసన జగన్ గొప్పనేత గా వారి సరసన చేరారని పేర్కొన్నారు. మునిసిపల్ కౌన్సిల్ లో జాతీయ నాయకులు విగ్రహాలు ఏర్పాటు తీర్మానం సమయంలో ఎమ్మెల్యే వేగుళ్ళ కనీసం నోరుమెదప లేదన్నారు. కనీసం మద్దతు తెలియజేయలేని దౌర్భాగ్య స్థితి లో ఎమ్మెల్యే ఉన్నారని ఎద్దేవాచేశారు. మూడేళ్ళుగా ఎమ్మెల్యే గా, చైర్మన్ గా పనిచేసిన వ్యక్తి ఈ సందర్భంగా మద్దతు కూడా ఇవ్వకపోవడం దళితుల పట్ల ఎమ్మెల్యే కున్న ప్రేమ ఇట్టే అర్థం అవుతుందని పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా వేగుళ్ళ వీర్రాజు విగ్రహం కలవపువ్వు సెంటర్ లో ఎలా ఏర్పాటు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితి ల్లో జనవరి నాటికి విగ్రహాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దీనికోసం విగ్రహాలు ఏర్పాటు కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తనపై ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలు అన్ని లెక్క పెడుతున్నానని సరైన సమయం వచ్చినప్పుడు సమాధానం ఇస్తానని పేర్కొన్నారు. ప్రజలకు గ్యారెంటీ జగన్ ఇస్తున్నారని బాబు గ్యారెంటీ పై విసుర్లు విసిరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పిల్లి గణేష్, వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, తవటిక రత్న కుమార్, సాదే రామ్మూర్తి, కొనాల సుభాష్ చంద్ర బోస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా తగ్గిన చికెన్ ధరలు... బాయిలర్ లైవ్ రూ 72... కిలో మాంసం రూ150...

**మండపేట టౌన్ నవంబర్ 30 (ప్రభాతవార్త**

ప్రస్తుతం మార్కెట్ లో చికెన్ ధరలు ఒక్కసారిగా తగ్గాయి. ఇపుడు బాయిలర్ లైవ్ ధర రు 72 గా ఉంది. మాసం స్కిన్ తో రూ 150, స్కిన్ లెస్ రూ 170 గా ఉంది. బహిరంగ మార్కెట్లో చికెన్ ధరలు భారీగా తగ్గినా ఆ మేరకు విక్రయాలు మాత్రం పెరగడం లేదు. దీనివల్ల హోల్సేల్ వ్యాపారులు నెల రోజులు క్రితం కిలో కోడి లైవ్ రూ.132కు విక్రయించగా.. ప్రస్తుతం అది కాస్తా ఏకంగా రూ.62కు పడిపోయింది. రెండు కేజీల బరువు వచ్చే వరకూ కోడిని పెంచితే సరాసరి రూ.210 వరకూ ఖర్చవుతుందని, ప్రస్తుతం ఆ బరువు కలిగిన కోడిని అమ్మితే రూ.84 వరకూ నష్టం వస్తోందని రైతులు వాపోతున్నారు. బహిరంగ మార్కెట్లో బ్రాయిలర్ కోడి కేజీ హోల్సేల్ ధర రూ.72గా ఉండగా.. చికెన్ కేజీ స్కిన్తో రూ.150, స్కిన్లెస్ రూ.170 వరకూ ఉన్నాయి ఇదే పరిస్థితి మరో నెల రోజులు కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో దాణా ఖర్చు భరించలేక కంపెనీదారులు, రైతులు ఉత్పత్తి అయిన కోళ్లను నష్టమే అయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో మార్కెట్కు తరలిస్తున్నారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా కోళ్ల ఉత్పత్తిలో రాష్ట్రవ్యాప్తంగా పేరొందిన వివిధ కంపెనీల నుంచి సాధారణంగా ప్రతి రోజూ సుమారు 350 టన్నుల బ్రాయిలర్, లేయర్ కోళ్ల ఎగుమతులు అవుతాయి. వాతావరణం సానుకూలంగా ఉండటంతో ఇటీవల కోళ్ల ఉత్పత్తి పెరిగింది. సరిగ్గా ఇదే సమయంలో కార్తిక మాసం ప్రభావంతో చికెన్కు ఒక్కసారిగా డిమాండ్ పడిపోయింది. దీంతో ప్రస్తుతం రోజుకు 200 టన్నుల వరకూ మాత్రమే ఎగుమతులు ఉన్నాయి. సరఫరా తగ్గినా విక్రయాలు లేకపోవడం ధరలు మరింతగా పడిపోవడానికి కారణమైంది.



# భవిష్యత్తు కోసం సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించండి... ఎమ్మెల్యే వేగుళ్ళ...

**మండపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రజల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట పట్టణంలో 22వ వార్డులో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు టిడిపి శ్రేణులతో కలిసి క్లస్టర్ నెలో యూనిట్ 20 లో ఎమ్మెల్యే ఇంటింటికి పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి జనసేన ప్రకటించిన సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ను అప్పుల ఆంధ్రప్రదేశ్ గా జగన్మోహన్ రెడ్డి మార్చారని విమర్శించారు. వైకాపా రాక్షస పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ లేదన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. చంద్రబాబు తోనే ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు మంచి చేసే నాయకుడు ఎవరో వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జగన్ సి ఎం కావాలి...

**ప్రజాకాంక్ష నెరవేరాలి..చైర్ పర్సన్ రాణి...**

**మండపేట టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరిగి ఈ రాష్ట్ర నికి సి ఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నుక దుర్గా రాణి పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం స్థానిక 10వ సచివాలయం ఆవరణలో కౌన్సిలర్ బొక్కా సరస్వతి,వార్డ్ ఇంచార్జ్ కంది నాగ శ్రీదేవి ల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కోప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ(రాజబాబు), టౌన్ వైసీపీ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు,షేక్%ఉ%షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా హాజరయ్యారు.ఈ సందర్భంగా 10వ సచివాలయంలో 21,22 వార్డుల ప్రజలకు నాలుగున్నర సంవత్సరాలలో వివిధ పథకాలు ద్వారా రూ.24.50కోట్ల రూపాయలతో చేకూరిన లబ్ధిని చూపే డిస్ప్లేబోర్డును ఆవిష్కరించారు. అనంతరం 22వ వార్డులో వైఎస్ఆర్సిపి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ లు పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ళ నారాయణబాబు,జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, సచివాలయ కన్వీనర్ జమ్మూ శిరీష,గృహ సారథులు జమ్మూ చిన్నారావు,జమ్మూ శ్రీను,అన్నం త్రిమూర్తులు,రుద్రక్షుల ప్రసన్న,షేక్ బీబీ జాన్,షేక్,శపాన సుల్తాన్, చింతల దుర్గ, యాళ్ల రామలక్ష్మి, వీన్నింటి అరుణ్ కుమార్,చమ్మర్తి శేష కుమారి,సరసాని నాగేశ్వరరావు, తాళ్ళపూడి వరలక్ష్మి,బేధర రాజబాబు, గుత్తుల రమణ,లేగ వెంకట దేవి,పిల్లి సత్యనారాయణ,దొడ్డి దుర్గ, సచివాలయ సెక్రెటరీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్లాదకరంగా కార్తీక వన సమారాధన...

**మండపేట రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**



ఆహ్లాదకరమైన వాతావరణం లో కార్తీక వన సమారాధనలు నిర్వహించడం హర్షణీయమని మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకేవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు.మండపేట డిగ్రీ కళాశాల బి.ఎ. విద్యార్థులు గురువారం కార్తీక వన సమారాధన నిర్వహించారు.మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.ఎ విద్యార్థులు కార్తీక మాస వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతి లో భోజనాలను ఏర్పాటు చేశారు. సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకేవీ శ్రీనివాసరావు దంపతులు, వైస్ ప్రిన్సిపాల్ ఏ ఆనందరావులు ఇతర అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను బి.ఏ విద్యార్థులు సాదరంగా ఆహ్వానించారు.ఆర్ట్స్ అధిపతి డాక్టర్ జి.నెహ్రూ నాయక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య ఐక్యత భావం పెరుగుతుందన్నారు. కార్యక్రమాల నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఖమ్మం జిల్లాలో గెలుపు, ఓటములపై భారీగా బెట్టింగ్‌లు

● ఉత్కంఠ రేపుతున్న ఫలితాలు ● జిల్లాలో 73.77 శాతం పోలింగ్ నమోదు

● భారీగా మొహరించిన పోలీసు బలగాలు ● ఎన్నికల సరళిని సమీక్షించిన కలెక్టర్, సిపి



ఖమ్మం జిల్లాలో ఓటు వాక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన మహిళలు

**ఖమ్మం, నవంబరు 30, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. చిన్నపాటి చెదురు, ముదురు ఘటనలు మినహా, పోలింగ్ ప్రశాతంగా ముగియడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఉదయం 7. గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5. గంటలకు ఎన్నికలు ముగియగా, కొన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ముగిసే సమయానికి ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరి ఉండటంతో రాత్రి సమయం వరకు పోలింగ్ కొనసాగుతూనే ఉంది. సాయంత్రం 5. గంటలకు 73.77 శాతం పోలింగ్ నమోదు కాగా, ఎన్నికల సరళి మరింత పెరిగే అవకాశం ఉంది. 1456 పోలింగ్ స్టేషన్‌లలో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 12 లక్షల 16 వేల 796 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జాబితాను అధికారులు రూపొందించారు. ఉదయం 9.గంటలకు 5 నియోజకవర్గాల వ్యాప్తంగా 10.68 శాతం పోలింగ్ నమోదు కాగా, ఉదయం 11 గంటలకు 26.03 శాతం, అదే విధంగా మధ్యాహ్నం 1.గంటకు 42.93 శాతానికి పెరిగింది.

మధ్యాహ్నం 3. గంటలకు 63.62 శాతానికి నమోదు కాగా, నిర్ణీత సమయం సాయంత్రం 5. గంటలకు 73. 77 శాతం ఓటింగ్ నమోదైంది. రాత్రి 8. గంటల వరకు కూడా కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరి ఉన్నారు. ప్రధానంగా ఈ ఎన్నికల ఫలితాలపై జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెట్టింగ్ రాయుళ్ల బెట్టింగ్‌లు కాస్తున్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తరుపున మంత్రి అజయ్‌పై పోటీ చేస్తుండగా, ఈ స్థానం ఎవరు కైవశం చేసుకుంటారనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోర ఓ అభ్యర్థి ఓటుకు రూ. 2 వేలు చొప్పున పంపిణీ చేయగా, తన సమీప ప్రత్యర్థి ఓటుకు రూ. 3 వేలు చొప్పున పంపిణీ చేశారు. ఐనా కూడా గెలుపు పై ధీమా కోల్పోయి రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ప్రతి ఓటరకు రూ. 5వేల చొప్పున పంపిణీ చేయడం విశేషం. డబ్బు పంపిణీ అంశం ఏ మేరకు ఫలిస్తుందో ఏమో కానీ ఇరువురు అభ్యర్థుల్లో మాత్రం నువ్వా, నేనా అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పాలేరులో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోటీ చేస్తుండగా, సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేంధర్‌రెడ్డిపై ఏ మేరకు మెజార్టీ సాధిస్తారో అన్న అంశంపై జోరుగా బెట్టింగ్ రాయులు పందాలు కాస్తున్నారు.

సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క మధిరలో మరో సారి విజయకేతనం ఎగరేవేసేందుకు ఎన్నికల బరిలో దిగగా, తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి డబ్బు పంపిణీ అంశంలో వెనుకబడి ఉన్నట్లు తను నమ్ముకున్న పార్టీ వారే నట్టేట ముంచి డబ్బులు అందజేయలేదని, ఎన్నికలకు ఒక్క రోజు ముందే కన్నీటి పర్యంతమైయ్యారు. దీంతో దాదాపు కాంగ్రెస్ అభ్యర్థి విజయం నల్లేరుపై నడకగానే ఉన్నట్లు తెలుస్తుంది. మిగిలిన నియోజకవర్గాలలో పోటీ నువ్వా, నేనా అన్నట్లుగా కొనసాగింది. మొత్తం మీద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 నియోజకవర్గాలు ఉండగా, ఎక్కువ మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకే చేరే అవకాశం ఉన్నట్లు ఎగ్జిట్ ఫోల్స్ సర్వేలు వెల్లడిస్తున్నాయి.

జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలులో ఉంచారు. ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుండి జిల్లా కల్టెర్ విపి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్‌లు నూతన కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల సరళిని సమీక్షించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భారీ పోలీస్ భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని చోట్ల పోలింగ్ బూత్ నెంబర్లు తెలియక ఓటర్లు ఆందోళనకు గురయ్యారు.

కొన్ని పార్టీలకు కార్యకర్తలు ఓటర్లను ప్రలోబ పెట్టేందుకు పోలింగ్‌బూత్ వద్ద హడావిడి చేశారు. కొందరు నాయకులు పోలింగ్‌బూత్ వద్దనే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ తమ అభ్యర్థికి చెందిన గుర్తులను చూపించారు. కొన్ని చోట్ల ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు చిన్నపాటి గొడవలకు దిగారు. మొత్తం మీద జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈవిఎంలను భారీ బందోబస్త్ నడుమ సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# లాసెట్ కౌన్సెలింగ్ మొదటి విడతలో 5,912 సీట్ల కేటాయింపు

## 6వ తేదీ వరకు కాలేజీల్లో చేరాలి: అడ్మిషన్ల కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా లాసెట్‌లో 5912 సీట్ల కేటాయింపు చేసినట్టు లా సెట్ కౌన్సెలింగ్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను గత నెల 11న జారీ చేయగా దరఖాస్తులు అప్‌లోడ్ చేసుకోవడానికి 23 వరకు కల్పించారు. 3 సంవత్సరాల లా కోర్సుతో పాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. 24న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటించారు. 25 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశ మిచ్చారు. 27న వెబ్‌ఆప్షన్ల ఎడిట్ సౌకర్యం కల్పించగా.. గురువారం సీట్ల కేటా యింపు చేశారు. సీటు పొందిన వారు డిసెంబర్ 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. మొత్తం 12,835 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 5912 మందికి సీట్ల కేటాయింపు చేశారు. డిసెంబర్ 4 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 4064 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 1903 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో 927 సీట్లు అందబాటులో ఉండగా.. వాటిలో మూడు సంవత్స రాల కోర్సులో 3589 సీట్లను.. 5 సంవత్సరాల కోర్సులో 1579 సీట్లను.. ఎల్ఎల్ఎంలో 744 సీట్లను కేటాయించారు. మొత్తంగా 5912 సీట్లను మొదటి విడత సీట్ల కేటాయింపులో చేపట్టారు.

# బాలల దినోత్సవాల్లో దంత సంరక్షణపై అవగాహన



చిన్నారుల చేత కేక్ కట్ చేయిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, నవంబరు 30, ప్రభాతవార్త:** బాలల దినోత్సవాల్లో భాగంగా ఎంఎన్ఆర్ డెంటల్ కళాశాల సారథ్యంలో నిర్వహించిన వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా పలువురు దంతవైద్యులు నోటి సంరక్షణను అర్థం చేసుకోవడం, సమగ్రతను కాపాడుకోవడం అన్న అంశంపై అవగాహన సదస్సును వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు నోటి ఆరోగ్యంపైన వారి తల్లిదండ్రులకు నోటి సంరక్షణపై అపోహలపై అవగాహన కల్పించారు.

బాలల దినోత్సవాల్లో భాగంగా సుమారు 1,279 మంది విద్యార్థులకు దంత పరీక్షలు అవసరమైన చికిత్సలు అందించారు. పిల్లలకు దంత పరిజ్ఞానాన్ని మెరుగుపరిచే డెంటల్ క్రాస్‌పజిల్స్, మైండ్ అండ్ బాడీ కోఆర్డినేషన్, ఆటలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, పెయింటింగ్, ఉపన్యాస పోటీలు కేజీ విద్యార్థుల నుంచి ఉన్నత పాఠశాల విద్యార్థుల వరకు నిర్వహించారు. పళ్లను శుభ్రపరచుకోవడానికి సరైన పద్ధతి, నోటి పరిశుభ్రత ప్రక్రియను వివరించారు. చిన్నారుల్లో పాలపళ్ల ప్రాధాన్యత, డెంటల్ అవల్షన్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నసీమూన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్నేహిత, పిజి విద్యార్థులు, హౌస్‌సర్జన్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుస్తోందన్న రేవంత్ ప్రకటనతో శ్రేణుల్లో ఉత్సాహం

## మంత్రి పదవులపై అప్పుడే కాంగ్రెస్ నేతల ఆశలు

## ఎవరెవరికి వరిస్తాయో అంచనాలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని సంబరాలు చేసుకోవాలని టిపిసిసి చీఫ్, ఎన్నికల సారథి ఎ రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.పదేళ్ల అధికారానికి దూరంగా ఉన్న పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. ఎగ్జిట్ పోల్ సర్వేలు కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటి స్థానాలు గెలవబోతోందని ప్రకటించడంతో వారిలో నమ్మకాన్ని పెంచాయి. డిసెంబర్ 3 న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఫలితాలు ఏ పార్టీకి అనుకూలంగా ఉంటాయో చెప్పలేం...కానీ.... గెలిచిపోయామన్న ధీమాతో పార్టీ నేతలు ఉన్నారు. అంతేకాదు...,ఎవరెవరిని మంత్రి పదవులు వరిస్తాయో కూడా లెక్కలు వేసి మరీ చెబుతున్నారు. ఒక్క సీఎం పదవి తప్ప జిల్లాల వారిగా ఎవరెవరికి మంత్రి పదవులు వస్తాయో గాంధీభవన్‌లో అంచనాలు వేసుకుంటున్నారు. మంత్రి పదవుల విషయంలో అన్ని ప్రాంతాలు, కులాలు, మతాలకు సమ ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. దక్కుతాయనుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి. సీఎం రేసులో ఉన్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క తప్ప మిగతా ఎవరెవరికి మంత్రులుగా అవకాశాలు ఉంటాయో కాంగ్రెస్ వర్గాలు చెబుతున్న వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మెల్యేలుగా గెలిస్తే మంత్రులుగా మాజీ మంత్రులు డి శ్రీధర్ బాబు (మంథని), దామోదర రాజనరసింహ (ఆందోల్ ), కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ ), కొండా సురేఖ (వరంగల్ తూర్పు ), టి జీవన్ రెడ్డి (జగిత్యాల), మహ్మద్ అలీ షబ్బీర్ (నిజామాబాద్ అర్బన్ ), తుమ్మల నాగేశ్వరరావు ( ఖమ్మం) ,గడ్డం ప్రసాద్‌కుమార్ (వికారాబాద్ ), ఉత్తమ్‌కుమార్ రెడ్డి లేదా ఆయన సతీమణి పద్మావతి ( హుజూర్‌నగర్ ,కోదాడ ), జి వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), మధుయాష్కీ గౌడ్ ( ఎల్‌బి నగర్) , అంజన్‌కుమార్ యాదవ్ (ముషీరాబాద్ ), మైనంపల్లి హన్మంతరావు ( మల్కాజిగిరి ), ప్రేమ్ సాగర్ (మంచిర్యాల), ఎస్ఎ సంపత్‌కుమార్ (అలంపూర్) తదితరులు ఉంటారు.

# ఎన్టీపిసిలో 9,697 మిలియన్ యూనిట్ల విద్యుత్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీపీసీ) రామగుండం ప్రాజెక్టులో గత నెలాఖరు వరకూ 9,697 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)లో 79.04 శాతం పూర్తి చేశారు. ఈ మేరకు ఒక ప్రకటనో ఎన్టీపీసీ అధికారులు వీటి వివరాలను వెల్లడించారు. మొత్తం 7 యూనిట్లలో 2010 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 800 మెగావ్లా యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తికి నాలుగు రోజుల క్రితం అంతరాయం కలిగింది. బూడిద వెళ్లే మార్గంలో లీకేజీ కావడంతో సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎన్టీపీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం లీకేజీకి సంబంధించిన రిపేర్ పనులు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# కమాండ్ కంట్రోల్ నుంచి ఎన్నికల సరళిని పరిశీలించిన అధికారులు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేక పోలీసు పరిశీలకుడుగా వున్న విశ్రాంత ఐపిఎస్ అధికారి దీపక్ మిశ్రా, ప్రత్యేక సాధారణ పరిశీలకుడుగా వున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి అజయ్ వి నాయక్‌లు పోలింగ్ రోజైన గురువారం నాడు బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌ను సందర్శించారు.



బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఎన్నికల సరళిని పరిశీలించేందుకు వచ్చిన ఎన్నికల పరిశీలకులతో సిటీకొత్వాల్ సందీప్ శాండిల్య

ఈ సందర్భంగా వారికి సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా స్వాగతం పలికి కమాండ్ కంట్రోల్ ప్రత్యేకతను వివరించారు. దీంతో పాటు నగర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో పోలింగ్ సరళిని ఇక్కడ వున్న ఆరు వేల సిసి కెమెరాల ద్వారా ఎలా గమనిస్తున్నదీ కూడా వివరించారు. ఈ సందర్భంగా ఇద్దరు పరిశీల కులు కొద్దిసేపు కమాండ్ కంట్రోల్‌లో గల సిసి కెమెరాలను పరిశీలించి ఇవి ఎలా పనిచేస్తాయనే దానిపై అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట సిటీ పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్‌తో పాటు కమాండ్ కంట్రోల్ ఎస్‌పిలు రాధేష్ మురళి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 4 వరకు జెఇఇ మెయిన్ దరఖాస్తు గడువు

## 6 నుంచి 8 వరకు ఎడిట్ అవకాశం

## జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మొదటి సెషన్

## ఫిబ్రవరి 2 నుంచి రెండో సెషన్‌కు దరఖాస్తులు

## ఏప్రిల్ 1 నుంచి 15 వరకు పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లోని ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 మొదటి సెషన్ దరఖాస్తుకు సంబంధించిన గడువును పెంచుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులను ఈ నెల 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపింది. వాస్తవంగా దరఖాస్తు గడువు నవంబర్ 30 వరకు ఉండగా.. దానిని కాస్త డిసెంబర్ 4వ తేది రాత్రి 9 గంటల వరకు.. ఫీజు చెల్లించడానికి రాత్రి 11.59 గంటల వరకు అవకాశం కల్పించారు.

దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులు తమ దరఖాస్తులో సవరణలు చేసుకోవడానికి ఈ నెల 6 నుంచి 8 వరకు అవకాశం కల్పించారు. మొదటి సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డులను పరీక్షలకు మూడు రోజుల ముందు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించనున్నారు. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 12న ఫలితాలను విడుదల చేయనున్నారు.

జేఈఈ మెయిన్ పరీక్షలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున.. 13 భాషల్లో నిర్వహించనున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడిశా, పంజాబీ, తమిళ్, ఉర్దూ భాషల్లో పరీక్షలను నిర్వహించను న్నారు. ఇక జేఈఈ మెయిన్-2024 రెండో సెషన్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 నుంచి మార్చి 2 వరకు స్వీకరించనున్నారు. ఇక రెండో సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఫలితాలను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నారు.

ఈసారి దేశవ్యాప్తంగా దాదాపు 8.50 లక్షల మంది దరఖాస్తు చేసే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 1.50 లక్షల మంది దరఖాస్తు చేసే అవకాశం ఉంటుందని జేఈఈ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రూ.45 వేల కోట్ల విలువైన లిథియం, కోబాల్ట్ బ్లాక్‌ల వేలం

## కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అత్యంత విలువైన మూలకాల్లో ఒకటిగా ఉన్న లిథియం, కోబాల్ట్, టైటానియం, కోబాల్ట్ మూలకాల వేలాన్ని కేంద్రం ప్రారంభించింది. ఇందులో తొలి విడతగా 20 బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. వీటి విలువ 45 వేల కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. మొత్తం 100 బ్లాక్‌లను వేలం కోసం గుర్తించినట్లు చెప్పారు. వీటిలో తొలి విడతగా 20 బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు వివరించారు. కాగా ఈ 20 బ్లాక్‌లు ఉత్తరప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, బీహార్, తమిళనాడు, ఒడిశా, చత్తీస్‌ఘడ్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈ 20 బ్లాక్‌ల్లో 16కి కాంపోజిట్ లైసెన్సులు జారీ చేస్తారు. మిగిలిన నాలుగు బ్లాక్‌లకు లైసెన్సులు జారీ చేయబడతాయి. కాంపోజిట్ లైసెన్సుల కింద నిల్వల అన్వేషణ అనుమతించబడుతుంది. టెండర్ కోడ్ చేసిన వారిలో అత్యధిక రాయల్టీ రేట్ల ఆధారంగా బ్రిడ్డర్లను కేంద్రం ఎంపిక చేయనుంది. టెండర్ల డాక్యుమెంట్ల విక్రయం ఈ నెల 29 నుండి ప్రారంభమైందని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

# కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 66.40 శాతం పోలింగ్

## అశ్వారావుపేటలో అత్యధికంగా 71.84 శాతం పోలింగ్

## కొత్తగూడెంలో అత్యల్పంగా 64.73 శాతం పోలింగ్

## 144 సెక్షన్ అమలు.. స్ట్రాంగ్‌రూమ్‌కు చేరిన ఇవిఎంలు

**కొత్తగూడెం, నవంబరు 30, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ముందు మందకొడిగా సాగిన ఓటింగ్ ప్రక్రియ తర్వాత జోరందుకుంది. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వందశాతం ఓటింగ్ జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ జిల్లాలో కేవలం 66.40 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, అధికారులు అవగాహన సదస్సులు, పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినా కానీ ఓటర్లు చాలా మంది ఓటు హక్కును వేసేందుకు ముందుకు రాలేదు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండటంతో, మావోయిస్టు ప్రభావితం ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్‌కు సమయం కేటాయించడంతో చాలా వరకు ప్రజలు ఈ విషయం తెలియక తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయి ఉంటారని పలువురు చెప్పుకుంటున్నారు.

అయితే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. వెంటనే టెక్నీషియన్లు రంగంలోకి దిగి వాటిని సరిచేశారు. మరికొన్ని ప్రాంతాల్లో ఓటర్లు తమ డిమాండ్లు పరిష్కరించలేదంటూ ఓటింగ్‌ను బహిష్కరించడంతో అధికారులు వెళ్లి వారిని సముదాయించి బుజ్జగించి వారి డిమాండ్లను నేరవేరుస్తామని హామీలు ఇవ్వడంతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు, ఆయా పంచాయతీల అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ, వృద్ధులైన ఓటర్లు ఇబ్బందులు పడకుండా ఉండేలా వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే అశ్వారావుపేట నియోజకవర్గంలో అత్యధికంగా 71.84 శాతం పోలింగ్ నమోదు కాగా కొత్తగూడెం నియోజకవర్గంలో అత్యల్పంగా 64.73 శాతం పోలింగ్ నమోదైంది.

ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ సమయం ముగిసే సాయంత్రం 4 గంటల వరకు ఉండగా, ఆ సమయం వరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న వారిని ఓటింగ్ వేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 66.40 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

### స్ట్రాంగ్‌రూమ్‌కు చేరిన ఇవిఎంలు

పోలింగ్ ప్రక్రియ మ ముగిసిన తర్వాత ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఈవీఎంలు, వీవీప్యాట్‌లతో పాటు పోలింగ్ సామాగ్రిని సురక్షితంగా అందించారు. రిసెప్షన్ కేంద్రాలకు చేరుకున్న ఈవీఎంలను అన్నింటిని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.

గురువారం రాత్రి అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీకి చేరిన ఈవీఎంలను అధికారులు లెక్కచూసుకొని అన్ని వచ్చాయా లేదా అని పరిశీలించుకున్నారు. సీసీటీవీలు ఏర్పాటు ద్వారా భద్రత మధ్య వాటిని భద్రపర్చారు. అపరిచిత వ్యక్తులను పరిసరాల్లో అనుమతించ కుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహి స్తున్నారు. డిసెంబర్ 3వ తేదీ ఆదివారం నాడు ఓట్ల లెక్కింపు జరగనుంది.

### అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్న ఎస్పీ

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ వినీత్ నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారు, గొడవలకు కారణమైన వారిని పిలిపించి ముందుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పటిష్టంగా అమలు చేశారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే అలాంటి వారిని వెంటనే పోలీసులు సముదాయించి పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలగకుండా చూశారు. అతి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల వద్ద మరింత బందోబస్తును పటిష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రతీ గంటకు ఒకసారి పోలింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుందో ఎస్పీ ఆరా తీశారు. ఏది ఏమైనా జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.



ఓటు హక్కును వినియోగించుకున్న పువ్వాడ అజయ్‌కుమార్ కుటుంబసభ్యులు

### వందశాతం పోలింగ్ ఎందుకు జరగలేదు?

ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం... ఓటుకు ఉన్న విలువ అంతా ఇంతా కాదు... కేవలం ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వాలే తారుమారు అయ్యే పరిస్థితులు. అయితే అలాంటి ఓటు వజ్రాయుధం ప్రజల చేతుల్లో ఉండటంతో ఆయా పార్టీల నాయకులు, ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులంతా వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారాలు ముమ్మరం చేశారు. అయినా ఓటర్లు ఎందుకో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు సంకుచించినట్లు అవగతమవుతోంది.

జిల్లా వ్యాప్తంగా పరిశీలన చేస్తే కొత్తగూడెంలో అత్యల్పంగా కేవలం 64 శాతం మాత్రం పోలింగ్ నమోదైంది. అంటే 36 శాతం మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోలేదు. అంటే గతంలో ఉన్న నాయకులు, పాలన నచ్చలేదా.. లేదా ఈసారి ఎన్నికల్లో తాము అనుకున్న వారు పోటీ చేయలేదా... లేదా ఈసారి బరిలో ఉన్న వారు ఎవరూ అర్హులు కారని భావించి ఓటుహక్కును వినియోగించుకోలేదా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాము అధికారంలోకి వస్తే గ్యారెంటీ పథకాలని కొందరు, తమను మళ్లీ గెలిపిస్తే అన్నింటి ధరలు తగ్గించి ప్రతీ ఒక్కరికీ లబ్ది చేకూరుతుందని మరొకరు... నేను స్థానికుడిని నాకు అవకాశం ఇవ్వండి అంటూ కొందరు... ఈసారి కొత్తవారికి అవకాశం కల్పించండి అంటూ ఇంకొందరు... నా హయాంలోనే అభివృద్ధి జరిగిందని పాతవారు... ఇలా ఎవరికి వారు ప్రచారం చేసుకున్నా కానీ కొత్తగూడెం ఓటర్లు ఎందుకో ఓటింగ్‌లో పాల్గొనలేదు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినా కానీ అధికారులు ఆశించిన స్థాయిలో పోలింగ్ నమోదు కాకపోవడంతో అధికారులు కొంత నిరాశ చెందుతున్నారు.



# చలికాలంలో సహజ సీరమ్..

శీతలగాలులకు చర్మంలో తేమ తగ్గి నిర్జీవంగా మారుతుంది. దానికి తగిన పోషకాలందిస్తూ.. మెరిసేలా చేయాలా? ఈ సహజ సీరమ్‌లను ప్రయత్నించండి.

**కమలాపండుతో..** ఒక కమలాపండు తొక్కను చిన్న ముక్కలుగా కోసి, ఎండబెట్టాలి. ఆ ముక్కలను ఒక గిన్నెలో వేసి రెండు టేబుల్ స్పూన్ల గులాబీ నీరు, అర టేబుల్ స్పూన్ గ్లిజరిన్, మూడు విటమిన్ ఈ క్యాప్సుల్స్ నూనెను కలపాలి. వీటన్నింటినీ మిక్సీలో మెత్తగా చేసి, రసాన్ని వడకట్టాలి. ఈ మిశ్రమానికి మూడు టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జు కలిపి బాగా గిలకొట్టి పొడి గాజు సీసాలోకి తీసుకుంటే సరి. ఫ్రిజ్‌లో ఉంచితే, నాలుగు నుంచి ఏడు వారాలపాటు నిల్వ ఉంటుంది. క్రీము రాయడానికి ముందు ఈ సీరమ్ నాలుగైదు చుక్కలు ముఖానికి రాస్తే సరిపోతుంది. ఇది చర్మాన్ని తాజాగా, మృదువుగా మారుస్తుంది. తర్వాత మేకప్ వేసుకున్నా సహజ లుక్ రావడం ఖాయం.

**బియ్యం కడుగుతో....** రెండు చెంచాల చొప్పున కలబంద గుజ్జు, బియ్యం కడుగు తీసుకోవాలి. ఈ మిశ్రమానికి పావుచెంచా బాదం నూనె, రెండు చెంచాల గులాబీ నీరు చేర్చి బాగా కలిపితే చాలు సహజ సిద్ధమైన సీరం రెడీ అయినట్లే. రోజూ రాత్రి నిద్రపోయే ముందు శుభ్రపరిచిన ముఖానికి రెండు చుక్కలు రాసి, ఆరాక మాయిశ్చరైజర్ పట్టిస్తే చాలు. తెల్లారేసరికి ముఖచర్మం తాజాగా మారుతుంది.



**ప్రయోజనాలు ....** ఈ సీరమ్‌ల్లోని సి విటమిన్ చర్మంలో కొలాజెన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఇది చర్మానికి తేమతోపాటు సాగే గుణాన్ని, మెరుపును అందిస్తుంది. వృద్ధాప్యం ఛాయలను దరిచేరనివ్వదు. చర్మరంధ్రాలను మూసుకొనేలా చేసి మురికి చేరకుండా సంరక్షిస్తుంది. దీంతో మొటిమలు, మచ్చలు వంటి సమస్యలూ దరిచేరవు. ❑

# అనాథల జీవితాల్లో వెలుగులు..

**అమ్మానాన్నలు లేరు.. బంధువులు దూరం పెట్టారు. అనాథాశ్రమంలో చదవుకుని, ఐటి ఉద్యోగం కొట్టిందా అమ్మాయి. అతటితో లక్ష్యం నెరవేరిందని.. తన అడుగుల్ని ఆపేయలేదు. ఒంటరి పోరాటం చేస్తున్న అనాథల జీవితాల్లో వెలుగులు నింపాలనుకుంటోంది. తననాలుగు నెలల జీతాన్ని ముఖ్యమంత్రి రిలిఫ్‌ఫండ్‌కి అందించి యువతలో స్ఫూర్తిని నింపుతోంది జగిత్యాల అమ్మాయి రుద్ర రచన.**

నాన్న ఎలా ఉంటారో నాకు తెలియదు. ఎందుకంటే నేను పుట్టిన మూడు వారాలకే ఆయన కామెర్లతో చనిపోయారు. మా సొంతూరు జగిత్యాల జిల్లాలోని రైకల్. నాన్న చనిపోయాక అమ్మ నన్నూ, అక్క రమ్యనీ తీసుకుని అమ్మమ్మ వాళ్ల ఊరు తాండ్రియాలకు వచ్చింది. బిడిలు చుట్టి మమ్మల్ని పోషించేది. ఆ పని తప్ప మాకే ఆధారం లేదు. దాంతో అమ్మ తన అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండ రెక్కలుముక్కలు చేసుకొనేది. డబ్బుల్లేక ఆసుపత్రికీ వెళ్లలేదు. నేను ఐదో తరగతిలో ఉండగా జ్వరంతో చనిపోయింది. అప్పుడే అక్క ఇంటర్ కాలేజీలో చేరింది. బంధువులు ఎవరూ మమ్మల్ని ఆదరించలేదు. ఒంటరివాళ్లమైపోయాం. ఇంటి ఎదురుగూ ఉండే అమ్మ స్నేహితురాలే అద్దె తీసుకోకుండా వాళ్ల ఇంట్లో ఉండనిచ్చారు. అక్కడ నుంచి అక్క, అమ్మలా మారింది. తను బీడిలు చుట్టి, కూలికి వెళ్లి ఇంటి అవసరాలు తీర్చేది. తీరిక సమయంలో తనకి సాయం చేసేదాన్ని. ఆ డబ్బుతోనే ఇద్దరం చదువుకొనేవాళ్లం కానీ ఎంత కష్టపడ్డా.. ఒక్కోసారి తిండిక్కూడా ఇబ్బందయ్యేది. దాంతో అక్క డిగ్రీ రెండో సంవత్సరంలో చదువాపేసింది. ఆ తర్వాత విద్యావాలంటీరుగా మారింది. ఆదివారాలు కూలీకి వెళ్లేది. మా పరిస్థితి చూసి అక్కని కులాంతర వివాహం చేసుకున్నారు. మా బావ శేఖర్. ఆ తర్వాత నేను వాళ్లకి భారం కాకూడదని జగిత్యాలలోని బాలసదన్‌లో చేరాను. పదోతరగతి వరకూ అక్కడే చదువుకున్నా. ఆ తర్వాత యూసఫ్‌గూడ స్టేట్ హోంలో ఉంటూ పాలిటెక్నిక్ పూర్తి చేశా. 2019లో ఈసెట్ రాసి హైదరాబాద్‌లోని సిబిఐటి కాలేజీలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించా. అతవరకూ నా అవసరాలన్నీ అక్కా బావా చూసేవాళ్లు. ఇంజినీరింగ్ కాలేజీలో చేరాక ఫీజులు కట్టడానికి వాళ్లకీ ఇబ్బంది అయింది.





**సమాజానికి తిరిగి ఇవ్వాలిన...** మొదటి సంవత్సరం కొంతమంది అధికారులు, మేము సైతం, 'సహాయ' సహ ఇతర ఎన్జీవోలు నాకు సాయం చేశాయి. రెండో ఏడాదీ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న సమయంలో మంత్రి కెటిఆర్ నాకు అండగా నిలబడ్డారు. నా గురించి తెలిసి చదివిస్తానని మాట ఇచ్చారు. అలా మంచి మనుషుల సహకారంతో నా ఇంజినీరింగ్ పూర్తయ్యింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా కాగ్నిజెంట్, విప్రో, ఎల్‌అండ్‌టి సహ మరో సంస్థ నుంచి పిలుపొచ్చింది. తొలి అవకాశం అందుకొని కాగ్నిజెంట్‌లో చేరిపోయా. ఈ విషయం తెలిసి.. కెటిఆర్ పిలిచి అభినందిం చారు. అంతవరకూ మా ఇంట్లో ఏ పండగలూ లేవు. అందుకే ఆయనకి రాఖీ కట్టి సంతోషపడ్డాను. కాలేజీలో చదివినంత సేపూ కనీసం పాకెట్‌మనీ కూడా లేక చాలా ఇబ్బందులు పడ్డా. అయినా సరే నా తొలి నాలుగు నెలల జీతంలో పైసా కూడా తీయకుండా లక్ష రూపాయలు దాచిపెట్టాను. ఆ డబ్బులు నాలాంటి అనాథలకి ఉపయోగపడాలని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించాను. నాకంటే కనీసం అక్కాబావ అయినా ఉన్నారు. నాతో పాటు స్టేట్‌హోంలో చదువుకన్న చాలామందికి వాళ్లూ లేరు. కనీస అవసారాలు తీరేందుకు వస్త్ర దుకాణాల్లో పనిచేసేవారు. నేనూ అంతకంటే ఎక్కువే ఇబ్బందిపడ్డా. ఫీజు కట్టడానికి నా ఆర్థిక ఇబ్బందులు గురించి చెబితే చాలామంది మంచి మనసుతో స్పందించేవారు. కొందరు అసలు వినేవారు కాదు. అనాథలు ఎవరిపైనో ఆధారపడాల్సిన అవసరం లేకుండా. వాళ్లకు ఉద్యోగాల్లో చదువులో రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుంది కదా! భవిష్యత్‌లో సివిల్స్ రాసి ఓ అనాథ అమ్మాయిని దత్తత తీసుకోవాలని ఉంది.కాస్త స్థిరపడ్డాక అనాథ శరణాలయం ఏర్పాటు చేయాలన్నది నా కల. ❑

# సమయాన్ని మిగిల్చే సౌకర్యాలు..

ఇల్లు, వంట, పిల్లల స్కూలు, ఆఫీసు అంటూ ఉదయం నుంచి పరుగులు పెడుతుంటాం. ఇటువంటప్పుడు చిన్న సౌకర్యం కూడా ఎక్కువ సమయాన్ని మిగిల్చినట్లు అనిపిస్తుంది. అటువంటివాటి గురించి తెలుసుకుందాం.



**హ్యాంగర్స్....** పిల్లలకు లేదా మనకు ప్రతి రోజూ దుస్తులను ఎంపిక చేయడం కష్టతరం. కొన్నిసార్లు సమయం సరిపోకపోవచ్చు. అదే వారానికి సరిపడా దుస్తులను సర్దుకొనే ఏర్పాటు ఇప్పుడొచ్చింది. అవే 'డే టు డే హ్యాంగర్స్' వారంలో సోమ, మంగళ అంటూ.. ఒక్కొక్క రోజు పేరుతో ఒక్కో హ్యాంగర్ ఉంటుంది. ఆయా రోజుల్లో మనం ధరించే దుస్తులను ఎంపిక చేసి ఐరన్ చేసి వాటికి గిలించి వార్డ్ రోబ్‌లో ఉంచితే చాలు. ఏ రోజుకారోజు దుస్తుల ఎంపిక పని తగ్గినట్లే. అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు ముందుగానే దుస్తులను సర్దుకుంటే చాలు. సమయం మిగిలినట్లే. అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి. వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు అలాగే రెడీమేడ్ కప్‌బోర్డులొస్తున్నాయి. వీటికున్న అలమరలో ఆయా రోజులకు తగ్గట్లు ముందుగానే దుస్తులను సర్దుకుంటే చాలు. సమయం మిగిలినట్లే.



**ఇస్త్రీ..** మైక్రో స్టీమ్ ఐరన్ పరికరం అప్పటికప్పుడు ఇస్త్రీ చేయడానికి సౌకర్యంగా ఉంటుంది. సమయం ఉన్నప్పుడు ఛార్జింగ్ పెట్టి ఉంచితే, అత్యవసరానికి పిల్లలు లేదా మన దుస్తులను క్షణాల్లో దీంతో ఇస్త్రీ చేసుకోవచ్చు.

**వృథా కాకుండా....** టూత్‌పేస్ట్, లేదా క్రీం చివరికొచ్చింది. కొత్తది కొనే సమయం లేదు. అలాంటప్పుడు అడుగున ఉన్నదాన్ని బయటకు తీసే ప్రయత్నంలో సమయం వృథి చేస్తుంటాం. ఇలాంటప్పుడు 'ప్లాస్టిక్ ట్యూబ్ స్క్వీజర్‌ని వాడండి. క్షణాలో క్రీం బయటక వచ్చేస్తుంది.

**అప్పటికప్పుడు..** సీల్.. వంట చేసే హడావుడిలో పిండి, పప్పుల కవర్లు ఓపెన్ చేసి తిరిగి మర్చిపోతుంటాం. ఇవి నేలపాలై వృథా అవుతుంటాయి. అలాకాకుండా కవర్లను తెరిచిన వెంటనే ఈ మాన్యువల్ సీలింగ్ మిషన్‌తో సీల్ చేయొచ్చు. చేతిలో ఇమిడేలా ఉండే ఈ మిషన్ సౌకర్యాన్నిస్తుంది. అలాగే ఫ్రిజ్ నుంచి తీసిన కాయగూరలు, పండ్ల కవర్లనూ అప్పటికప్పుడూ సీల్ చేసి తిరిగి ఫ్రిజ్‌లో ఉంచొచ్చు.



# ముఖం మెరవాలా..



కొంతమంది మహిళాలు పని ఒత్తిడిలో అంతగా తమపై శ్రద్ధ పెట్టకుండా ఉంటారు. ఒక వేడుక వెళ్లాల్సి వచ్చింది. అప్పటికప్పుడు ముఖంపై మెరుపునెలా తెచ్చుకోవాలో తెలియలేదు. నాలుగు దశల్లో ముఖాన్ని మృదువుగా, మెరిసేలా చేయొచ్చు అంటున్నారు సౌందర్యనిపుణులు.

- పేరుకొన్న మురికిని పోగొట్టడానికి ముందుగా క్లెన్సింగ్ చేయాలి. చెంచా శనగపిండికి నాలుగు చెంచాల టొమాటో రసం కలిపిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేస్తూ రెండు నిమిషాలు మృదువుగా రుద్దాలి. తర్వాత గోరువెచ్చని నీటిలో ముంచిన మృదువైన వస్త్రంతో ముఖాన్ని తుడవాలి.
- ముఖానికి ఇన్‌స్టెంట్ స్క్రబ్బింగ్ చేయాలి. దీనికి ఒక గిన్నెలో చెంచా కాఫీపొడి. రెండు చెంచాల తేనె, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకు రాయాలి. తడిగా ఉన్నప్పుడే మృదువుగా నాలుగైదు నిమిషాలు మునివేళ్లతో స్క్రబ్బింగ్ చేసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే, చర్మరంధ్రాల్లో పేరుకొన్న మురికి, చర్మంపై చేరిన మృతకణాలు దూరమవుతాయి.
- ఒక గిన్నెలో నాలుగైదు గ్లాసుల మరిగిన నీటిని నింపి రెండు మూడు చుక్కల రోజ్ ఎస్సెన్షియల్ నూనె వేసి ఆ నీటితో ముఖానికి ఆవిరిపట్టాలి. దీంతో చర్మంలో రక్తప్రసరణ సవ్యంగా జరగడంతోపాటు పూర్తిగా శుభ్రపడుతుంది.
- ముఖాన్ని మెరిసేలా చేయడానికి ఫేస్‌ప్యాక్ వేసుకోవాలి. దీనికోసం ఓ గిన్నెలో నాలుగుచెంచాల ముల్తానీమట్టి, చెంచా ఆర్గానిక్ పసుపు, అయిదు చెంచాల టొమాటో రసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు మృదువుగా అప్లై చేసి ఓ ఆరగంట ఆరనివ్వాలి. గోరువెచ్చని నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో ముందుగా ప్యాక్‌ను తుడిచిన తర్వాత ముఖాన్ని కడిగేయాలి. మేకప్ వేయ డానికి ముందుగా ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని మృదువుగా రుద్ది తుడిచిన తర్వాత ప్రైమర్ వేస్తే చాలు. మేకప్‌కు మీ ముఖారవిందం సిద్ధమైనట్లే. లైట్ మేకప్ కూడా మీకు ఇట్టే సరిపోతుంది. ❑

## చెలిచిట్కా



మెంతి కూరతో వంటలు చేసేటప్పుడు చేదు తెలియకుండా ఉండాలంటే కాసేపు వేడినీటిలో ఉంచి దానికి కొద్దిగా ఉప్పు, పసుపు కలిపితే సరి.

# ఉప్పుతో మిలమిల !



**వంట రుచిని పెంచడానికే కాదు ఇంటిని శుభ్రం చేయడానికీ ఉప్పు కీలకమేనండోయ్ !**

- ఫ్రిజ్‌ని ఎంత శుభ్రం చేసినా లోపల ఎంతోకొంత బ్యాక్టీరియా దాగి ఉంటుంది. అందువల్లే నిల్వ చేసిన ఆహారం త్వరగా పాడై పోయి ఫ్రిజ్ దుర్వాసన వస్తుంటుంది. ఒక లీటరు నీటిలో టీస్పూన్ ఉప్పు.. అందులోనే రెండు స్పూన్ల డిటర్జెంట్ కలపాలి. మెత్తని డిష్ వాషింగ్ స్పాంజ్‌తో ఫ్రిజ్‌ను శుభ్రం చేస్తే సరి. కొత్తదానిలా మెరుస్తుంది. అయితే ఇదంతా చేయడానికి ముందు ప్లగ్ తీసేయడం మరచిపోవద్దు.
- ఇంట్లో లేదా బాత్‌రూంలో టైల్స్ నాచే పట్టేసినట్లుగా, రంగు మారినట్లుగా కనిపిస్తుంటాయి. వాటిపై మొండి మరలను వదిలించడానికి మగ్గ నీటిలో అరకప్పు ఉప్పు, స్పూన్ బేకింగ్ సోడాలను కలిపాలి. ఈ మిశ్రమాల్ని టైల్స్ మీద వేసి రుద్దాలి. ఆపై నీటితో కడిగేస్తే సరి.
- వంట చేసేటప్పుడు కొన్నిసార్లు గిన్నెలు మాడిపోతుంటాయి. ఆ నలుపుదనం వదిలించటం కష్టమే. అలాంటప్పుడు ఉప్పులో కాస్త వెనిగర్ వేసి.. మూడు చెంచాల నిమ్మరసం కూడా కలుపుకోవాలి. దాన్ని పేస్ట్‌లా చేసుకుని, ఆ మిశ్రమాన్ని పాత్రలకు రుద్దితే సరి. గిన్నెలు తెల్లగా మారుతాయి. ❑

# మహిళా సౌభాగ్యం 'కార్తికం'



మహిళలకు కోరిన వరాలు నిచ్చే సౌభాగ్య మాసం ఈ కార్తీక మాసం, ఉదయం దగ్గర్లోనే వున్న నదీ స్నానం ఆచరించి, శివాలయానికి వెళ్లి శివలింగానికి అభిషేకం చేయడం ఉత్తమం కార్తీకం ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలోనే మహిళలు శ్రద్ధతో శివ పూజలు చేస్తారు. సాయంత్రం వాకిలి ముంగిట ముగ్గులు వేస్తారు. శ్రీలక్ష్మీదేవిని స్వాగతిస్తూ, అత్యంత భక్తి శ్రద్ధలతో కోలుస్తారు. ఈ కార్తీక మాసంలో విష్ణు సహస్రనామం జరిపించాలి. కొందరు లలితా సహస్రనామం, మరికొందరు శ్రీ దుర్గా, లక్ష్మి, సరస్వతిలను ఆరాధిస్తారు.

మానవులకు పవిత్రమైన సందేశం అందజేసినది ఈ మాసం కావడం విశేషం కొన్ని ప్రాంతాలలో ఈ మాసంలో నోములు చేస్తారు. స్త్రీలు పసువు, పారాణి, ధరించి, ఆకిట్లో ముత్యాల ముగ్గులు వేసే కార్తీక మాసంనకు శుభ ఆహ్వానం పలుకుతారు. తెలుగింటి మహిళలు భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ వాతావరణం ఈ మాసంలోనే మనకు కనిపిస్తుంది. ఈ మాసంలో సంధ్య సమయంలో దీపాలు వెలిగించి కైలాస గిరినాధుని అమ్మవారిని పూజస్తే సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. అందరికీ శుభములు కలిగించే కార్తీక మాసం. మాసం ఎంతో శుభ దాయకం. అని పండితులు చెబుతారు. ముఖ్యంగా తెలుగు వారి పండుగలు ప్రారంభం అయ్యేది. ఈ మాసంలోనే కావడం విశేషం. కార్తీక మాసంలో హయగ్రీవ అవతారం ఉద్భవించింది. ఈ లోకానికి ధర్మస్థాపన అన్ని విధాలుగా సకల శుభకార్యాలకు పండుగల స్వీకారం ఈ మాసశుభ సమయం, శుభ ముహుర్తాలు కలిగివున్న మాసం ఈ కార్తీక మాసం హిందూ ధర్మ వికాసం కోసం అన్ని విధాలుగా శుభ ప్రదం ఈ మాసం మహిళలు తమ తమ ఇష్టదైవాలనుకార్తీక మాసంలో కొలిస్తే కార్యసిద్ధి కాగలదు. విశిష్టమైన గాయత్రీ దేవి మంత్రం భువికి వచ్చిన మాసం ఈ పవిత్రమైన మాసం ఈ కార్తీక మాస శుభోదయం కావడం విశేషం. ఈ మాసంలోనే కార్తీక దీపాలు నదిలో వదులుతారు. ఇది చాలా మంచి శుభములు కలిగిస్తుంది. మహిళలు భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం. ❑

ఆధ్యాత్మికం

# ఎదిగే అమ్మాయిలకు ఆహారం..

రజస్వల వయసుకి చేరువవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం. హార్మోన్ల స్థాయుల్లో హెచ్చు తగ్గుల వల్లే ఇలా జరుగుతుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పులొచ్చినా.. వాటి ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే.. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుంచే కొన్ని పదార్థాల్ని వారికి అందించడం వల్ల.. పోషకాలన్నీ వారి శరీరానికి అంది.. ఈ దశనూ వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం..

- హార్మోన్లను సమతులంగా ఉంచడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికి ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం..వంటివి చేస్తే మంచిది.
- అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియంతో పాటు 'సి', 'ఇ', 'కె'.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరించేవే! కాబట్టి టీనేజ్ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం ఇలా వారికి నచ్చినట్లుగా అందించచ్చు.
- రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హెమో గ్లోబిన్ స్థాయుల్ని పెంచడమే కాదు. రక్తాన్నీ శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మియిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు.
- క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని వారికి అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడకపోతే.. బాదం/కొబ్బరి/సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకలీ కూడా వారికి మేలు చేస్తాయి.
- శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయుల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు సెరల్స్. వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.
- శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు.
- శరీరంలో హార్మోన్లు, ఎంజైమ్‌ల స్థాయుల్ని క్రమబద్ధీకరించి.. కండరాల్ని దృఢం చేయడంలో ప్రొటీన్ల పాత్ర కీలకం. కాబట్టి రజస్వలకు దగ్గరయ్యే అమ్మాయిలు.. ప్రొటీన్లు ఎక్కువగా లభించే చేపలు, మాంసం, పప్పులు, గింజలు, కోడిగుడ్లను ఆహారంలో చేర్చుకోవాలి. ❑



ఆట

# టి20 ప్రపంచకప్‌కు 20 టీమ్‌లు రెడీ




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఫార్మాట్ ఎలా ఉంటుందన్నది తేలిపోయింది. మొత్తంగా 20 జట్లు ఈటోర్నీలో పాల్గొంటున్నాయి. టోర్నీకి సంబంధించిన వివరాలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వనేనడ ప్రపంచకప్ 2023 రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం టోర్నీలో 10 జట్లు పాల్గొనగా ఒక్క జట్టు మిగతా టీమ్‌లతో ఒకో మ్యాచ్ ఆడింది. అయితే టి20 ప్రపంచకప్ 2024 మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. మొత్తం 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ఒక్కో గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి. గ్రూప్‌లోని జట్టు అదే గ్రూప్‌లోని మిగతా నాలుగు టీమ్‌లతో తలపడాల్సి ఉంటుంది. మొత్తంగా లీగ్‌దశలో ఒక్కోగ్రూప్‌లో టాప-2లో నిలిచిన రెండు జట్లు సూపర్-8కి అర్హత సాధిసానతయి. సూపర్-8లోనూ జట్లను మరో రెండుగ్రూపులుగా విభజిస్తారు. అందులో నాలుగేసి జట్లతో రెండుగ్రూపులను ఏర్పాటుచేస్తారు. అయితే ఈ గ్రూపులను ఎలా విభజిస్తారన్నది తెలియాలి. సూపర్ 8 పోరులో రెండుగ్రూపుల్లోను తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు సెమీఫైనల్‌కు క్వాలిఫై అవుతాయి. అందులో గెలిచిన జట్లు ఫైనల్‌కు చేరతాయి. మొత్తంగా చూసేనత ఎక్కువ మ్యాచ్‌లు జరుగుతాయి. టోర్నీకి అర్హత సాధించిన జట్లను ఐసిసి విడుదలచేసింది. వెస్టిండీస్, యుఎస్ఎ జట్లు ఆతిథ్య హోదాలో నేరుగా అర్హత సాధించాయి. 2022 టి20 ప్రపంచకప్‌లో టాప్ 8లో నిలిచిన జట్లుసైతం క్వాలిఫై అయ్యాయి. అందులో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్; పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంకలున్నాయి. టి20 ర్యాకింగ్స్ ఆధారంగా ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఈటోర్నీకి అర్హత సాధించాయి. కెనడా( అమెరికా క్వాలిఫయర్), నేపాల్, ఒమన్; (ఆసియా క్వాలిఫయర్), పపువాన్యూగునియా(ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్') ఐర్లాండ్; స్కాట్లాండ్(యూరోప్ క్వాలిఫయర్) నమీబియా, ఉగాండా(ఆఫ్రికా క్వాలిఫయర్) జట్లు కూడా టి20 ప్రపంచకప్ 2024లో భాగం కానున్నాయి.



## భారత్ సిరీస్‌లో బజ్‌బాల్‌ను కొనసాగిస్తాం
### ఇంగ్లండ్ క్రికెటర్ ఓలీ పోప్

**లండన్:** ఇంగ్లండ్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కోసం వచ్చే ఏడాదిజనవరిలో భారత్‌కు వస్తోంది. జనవరి 25నుంచి రెండుజట్లమధ్య హైదరాబాద్‌లో తొలిటెస్టు ప్రారంభం అవుతుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-2025లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది. అయితే ఈహైప్రొఫైల్ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ టెస్టు బ్యాటర్ ఓలీ పోప్ కీలక వానయఖ్యలుచేసాడు. భారత్ టెస్టు సిరీస్‌లో కూడా బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని ఓలీపోప్ ధీమా ప్రకటించాడు. కొంతకాలంగా టెస్టుల్లో ఇంగ్లండ్ బజ్‌బాల్ విధానం అనుసరిస్తోంది. అంటే దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటివరకూ ఏటెస్టుల్లో ఏవిధంగా ఆడామో అదే కొనసాగిస్తామని, ప్రతిమ్యాచ్‌లోను సెంచరీలు చేయాలని మాపై అంచనాలు ఉంటాయని, సెంచరీలు చేయకుంటే విఫలం అయినట్లు భావిస్తారన్నాడు. కొన్ని పిచ్‌ల్లో 200 కొట్టినా మంచి స్కోరు కావచునచయ. భారత స్పిన్నర్లనుంచి మారైట్‌హ్యాండ్ బాటర్లకు గట్టి సవాలు ఎదురవుతుంది. అశ్విన్‌ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ ఆతడితోపాటు రవీంద్రజడేజా, అక్షర్ వంటి అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. మేం పరుగులు సాధించాలంటే బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టడం ఒక్కటే మార్గం అని భారత్‌పరిస్థితుల్లో మ్యాచ్‌లను గెలవడం అంత సులభం కాదని, కానీ గెలిచేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తామని అన్నాడు.




### దక్షిణాఫ్రికా సిరీస్‌కు టీమ్ సెలక్షన్స్
## కెప్టెన్‌లుగా రోహిత్, రాహుల్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా, దక్షిణాఫ్రికా పర్యటనకువెళుతోంది. వచ్చేనెల 10వ తేదీ జరిగే తొలతి టి20తో టీమిండియా షెడ్యూలు మొదలు కానుంది. అయితే సఫారీలతో టి20 సిరీస్‌కోసం రోహిత్‌శర్మను కెప్టెన్‌గా వన్డేసిరీస్‌కు కెఎల్‌రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించినట్లు తెలిసింది. మొత్తం 45 మందితో జంబో టీమ్‌ను సఫారీ పర్యటనకు పంపిస్తున్నారు. ఇక టీమిండియా టి20 కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, ఏడాదితర్వాత మళ్లీ కెప్టెన్సీ తీసుకున్నాడు. ఇక సఫారీలతో సిరీస్‌కు కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్‌నుప్రకటించారు. ఇక దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా మూడు టి20లు ఆడనుండగా ఆసిరీస్‌కు రోహిత్ కెప్టెన్‌గా ఉంటాడు. ఈసిరీస్‌ముగిసాకా టీమిండియా మూడు వన్‌డేలు, రెండు టెస్టులు ఆడుతుంది. వన్డేలకు కెఎల్‌రాహుల్‌ను ఎంపికచేసానతరని తెలుస్తోంది. 2024 టి20 ప్రపంచకప్‌లో టీమిండియాను రోహిత్‌శర్మ ముందుండి నడిపించడం ఖాయం అని తెలుస్తోంది. 2022 టి20 ప్రపంచకప్ తర్వాత రోహిత్‌శర్మ టి20 ఆడటంలేదు. మరోవైపు కెఎల్‌రాహుల్‌ఋ వన్డేలకు కెప్టెన్‌చేస్తారన్న అంచనాలక్రమంలో రోహిత్ వన్డేలనుంచి తప్పుకోవచ్చున్న విశ్లేషణలు కూడా ఉన్నాయి., ఇక వైట్‌బాల్‌క్రికెట్‌నుంచి కొంతకాలం బ్రేక్ తీసుకుంటానంటూ కోహ్లీ ఇప్పటికే బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో టెస్టులకోసం మాత్రమే కోహ్లీపేరు పరిగణిసానతరు. దక్షిణాఫ్రికా పర్యటనకోసం బిసిసిఐ 45మంది ఆటగాళ్లను పంపిస్తుందని సమాచారం. ఈమేరకు వీసాకోసం కూడా దరఖాస్తుచేసారు. దక్షిణాఫ్రికాతో టి20 డిసెంబరు పదిన జరుగుతుంది. రెండో టి20 అదేనెల 12, మూడో టి20 14వ తేదీల్లో జరుగుతాయి. వన్డేలపరంగా మొదటి వన్డే డిసెంబరు 17 కాగా రెండో వన్డే డిసెంబరు 19, మూడో వన్డే డిసెంబరు 21న జరుగుతుందని అంచనా. ఇక టెస్టులపరంగా డిసెంబరు 26నుంచి 30వ తేదీవరకూ మొదటి టెస్టు, జనవరి మూడునుంచి ఏడు తేదీల్లో రెండో టెస్టు జరుగుతుంది.

## బాబర్‌పై నెటిజన్ల మీమ్స్ వెల్లువ





**న్యూఢిల్లీ:** ఉగాండా క్రికెట్‌జట్టు ప్రపంచకప్‌కు అర్హత సాధించినరకమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజం ట్రెండింగ్‌లోకి వచ్చాడు. ఇకపై తనను జిబాంబర్ అని కాకుండా బగాండా అజం అని పిలవాలని కోరతాడేమోనని నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు. య మాజీ వరల్డ్‌నంబర్‌వన్ బ్యాటర్‌పై పెద్ద ఎత్తున మీమ్స్ కూడా షేర్‌చేస్తున్నారు. జూన్ 4నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ మొదలవుతోంది. అమెరికా, వెస్టిండీస్‌ల వేదికగాజరిగే ఈ ఐసిసి ఈవెంట్‌కు ఆఫ్రికా దేశం ఉగాండా తొలిసారి క్వాలిఫై అయింది. ఆఫ్రికా రీజినల్ క్వాలిఫయర్స్‌లో భాగంగా గురువారం రువాండాను తొమ్మిది వికెట్లు తేడాతో చిత్తుచేసి అర్హత సాధించింది. ఉగాండా గెలుపును పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంతో ముడిపెట్టి నెటిజన్లు కామెంట్లు పెట్టారు. వరలఖ్డ్ క్లాస్ బ్యాటర్‌గా పేరున్న బాబర్ పసికూనలు నేపాల్; జిబాంబ్వేలపై మాత్రమే ప్రతాపం చూపిస్తాడన్న ఛలోక్తులున్నాయి. ఆసియాకప్‌లో నేపాల్‌పై 151పరుగులు, జిబాబ్వేతో మ్యాచ్‌లోను ఇన్నింగ్స్ సాధించాడు. బాబర్ విఫలం అయినపుడల్లా జింబాంబర్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేయడం పరిపాటిగా మారింది. నేను మరో వేటకు సిద్ధం కావాల్సిందే. ఇకపై నేను జింబాబర్‌కాదు. బగాండా ఆజం అయిపోతా అంటున్నట్లుగా మీమ్స్ సృష్టిస్తున్నారు. బాబర్ షికారుకు మరోపసికూన బలికావడం లాంఛనమే అని సరదా ట్రోల్స్ హోరెత్తిస్తున్నారు. మెగా టోర్నీకి ఇప్పటికే 12 జట్లు నేరుగా అర్హత సాధించాయి.

## చేతికర్రలతో నడుస్తున్న బెన్‌స్టోక్స్



**లండన్:** ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ వన్డేలకు ప్రకటించిన రిటైర్‌మెంట్‌ను కూడా పక్కనబెట్టి ఇటీవల వరల్డ్‌కప్‌లో ఆడిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో పలు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న స్టోక్స్ ఆ తర్వాత బరిలో దిగి కొద్దిమేర రాణించినప్పటికీ ఇంగ్లండ్ జట్టుకు ఘోరపరాజయాలు మాత్రం తప్పలేదు. వరల్డ్‌కప్‌లో స్టోక్స్ బ్యాటింగ్ అయితే చేసినా బౌలింగ్‌కు మాత్రం దూరంగా ఉన్నాడు. దీనితో తన ఆల్‌రౌండర్ ట్యాగ్‌కు న్యాయం చేయలేకపోయాడు. అందుకు కారణం సుదీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి గాయమే. ప్రపంచకప్ ముగియడంతో స్వదేశానికి వెళ్లిపోయిన స్టోక్స్ మోకాలికిశస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆసుపత్రి ఎదుట చేతి కర్రల సాయంతో నిలుచున్న ఫోటోను స్టోక్స్ సోషల్‌మీడియాలో పంచుకున్నాడు. ఆసుపత్రిలో చేరాను. డిశ్చార్జి అయ్యాను. శస్త్రచికిత్స జరిగింది. ఇక కోలుకోవడమే తరువాయి అంటూ ట్వీట్‌చేసాడు. స్టోక్స్ టెస్టుల్లో ఇంగ్లండ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వచ్చే ఏడాది జనవరిలో టెస్టుసిరీస్‌కోసం ఇంగ్లండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ పరనయటనకల్లా స్టోక్స్ కోలుకుని బరిలో దిగే అవకాశాలున్నాయి.

## ఉచితాలపై ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అసంతృప్తి!

**ముంబై, నవంబరు 30:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ఇటీవల అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని కామెంట్స్ వ్యతిరేకతను అందుకుంటున్నాయి. తాజాగా బెంగళూరు టెక్ సమ్మిట్‌లో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి ఉచితాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నుంచి సబ్సిడీ రేట్లలో సేవలను పొందిన తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరారు. భారత్ సంపన్నమైన దేశంగా మారాలంటే పెట్టుబడిదారి విధానం మాత్రమే పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. తాను ఉచితాలకు వ్యతిరేకిని కాదని పరిస్థితులను తాను కూడా అర్థం చేసుకోగలనని అన్నారు. తాను సైతం పేద కటుంబం నేపథ్యం నుంచి వచ్చానని, అయితే ఆ ఉచిత రాయితీలను పొందిన వారి నుంచి సమాజానికి కొంత బాధ్యతను తిరిగి ఆదేశించాలని అన్నారు. పథకాలను పొందే వ్యక్తులు వారి పిల్లలు, మనవళ్లు, భవిష్యత్తు తరాల మేలు కొరకు వారిని పాఠశాలకు పంపే విషయంలో మెరుగ్గా ఉండేలా పెద్ద బాధ్యత స్వీకరించాలని అన్నారు. దేశంలో సమర్థవంతమైన, అవినీతి రహిత, ప్రభావవంతమైన ప్రజా వస్తువులను సృష్టించడానికి, అభివృద్ధి చెందిన దేశాల్లో చూస్తున్న దానికంటే ఎక్కువ పన్నులు ఉండాలన్నారు. మనలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, చైనా, భారత్ కంటే 5-6 రెట్లు జిడిపికి చేరుకుందని మూర్తి తెలిపారు. అందువల్ల రాజకీయ నాయకులు చైనాను చాలా జాగ్రత్తగా అధ్యయనం చేసి, చైనా నుంచి మనం నేర్చుకోగల మంచి విషయాలు ఏమిటో చూడాలని అన్నారు. దీని వల్ల ఇండియా చైనాలాగా వేగంగా వృద్ధి బాట పడుతుందన్నారు.



## ఆరేళ్ల గరిష్టానికి విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు!

### ఒక్క నవంబరులోనే రూ.14,556 కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశీయ మార్కెట్లలోకి నవంబరు నెలలో విదేశీ పెట్టుబడులు భారీగా వచ్చాయి. ప్రత్యేకించి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ పరంగా చూస్తే ఆరేళ్ల గరిష్ట స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. దేశీయంగా బాండ్ల మార్కెట్ ఆశాజనకంగా ఉంది. జెపిమోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్ గ్లోబల్ బాండ్ సూచి కూడా ఆశాజనకమైన సంకేతాలివ్వడంనతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు 14,556 కోట్ల రూపాయలు ఈ నెలలోనే పెట్టుబడులు కుమ్మరించారు. ఎన్ఎస్‌డిఎల్ గణాంకాలప్రకారంచూస్తే గతఆరేళ్లలో ఇంతటి గ రిష్టస్థాయి విదేశీ పెట్టుబడులు డెట్ మార్కెట్లకు రాలేదని తెలుస్తోంది. ఎకునకవ రాబడులున్న కూపన్‌రేట్లు డెట్ మార్కెట్లలో ఇన్వెస్టర్లను ఊరిస్తున్నాయి. అందువల్లనే ఎఫ్‌పిఐ పెట్టుబడులు గణనీయంగా ఉన్నాయని రాక్‌ఫోర్ట్ ఫిన్‌క్యాప్ వ్యవస్థాపకుడు వెంకటకృష్ణన్ శ్రీనివాసన్ తెలిపారు. అమెరికా పదేళ్ల ట్రెజరీ రాబడులు గణనీయంగా తగ్గాయి. 4.30శాతానికి పడిపోయాయి. భారత ప్రభుత్వం జారీచేసిన పదేళ్ల ట్రెజరీ రాబడులను పరిశీలిస్తే తక్కువే. భారత్ బాండ్లు కూపన్‌రేటు 7.25శాతంగా ఉన్నట్లు శ్రీనివాసన్ తెలిపారు. ఇదే తీరు కొనసాగితే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు మరింతగా పెరుగుతాయని ఆయన అంచనా వేసారు.



ఇప్పటివరకూ ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు 50,057 కోట్ల రూపాయలు భారతీయ డెట్‌మార్కెట్లకు పెట్టుబడులు పెట్టినట్లు తేలింది. గత ఆరేళ్లలో డెట్‌మార్కెట్లలోకి పెట్టుబడులు ఆశాజనకంగా మెరుగుపడినట్లు తేలింది. సావరిన్, కార్పొరేట్ బాండ్లు ఈ దశలో ఉత్సాహాన్నిస్తున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు వీటికే మొగ్గుచూపిస్తున్నారు. దేశీయ ఇన్వెస్టర్ల కంటే విదేశీ ఇన్వెస్టర్లే ఎక్కువ ఇపుడు డెట్ మార్కెట్లపై దృష్టిపెట్టారు. ఇక ఇన్వెస్టర్లు ఈ తీరులో చూస్తే పదేళ్ల బాండ్లవైపు చూస్తున్నారు. సెక్యూరిటీ మార్కెట్లపైనే ఎక్కువ దృష్టికేంద్రీకరించినట్లు ఇన్వెస్టర్లు చెపుతున్నారు. జెపి మోర్గాన్ జిబిఐ ఇఎం సూచీలో భారత్ చేరడంతో మొత్తం 25 నుంచి 50 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని డెట్ మార్కెట్ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే ఇన్వెస్టర్లు ఎక్కువ రిటర్నులు వచ్చే కార్పొరేట్ బాండ్లపైనే ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ఇపుడు డెట్ మార్కెట్లలో డిమాండ్ కూడా పెరిగిందని పరిశీలకులు చెపుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఉదయం స్వల్ప లాభాల మధ్య ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 66,988 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37 పాయింట్లు పుంజుకొని 20,133 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 85 పాయింట్ల నష్టాన్ని చవిచూసినప్పటికీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 290 పాయింట్ల మేర పుంజుకుంది. ఈ క్రమంలో ఫార్మా, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లు లాభాలతో మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. ఎన్ఎస్ఇలో అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, భారతీ ఎయిర్ టెల్, సన్‌ఫార్మా, బిపిసిఎల్, ఐషర్ మోటార్స్, ఎస్‌బిఐ లైఫ్, హీరో మోటార్స్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎల్‌టి, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, సిప్లా జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టాటా కన్జూమర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ కంపెనీలతో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, ఎల్‌టిఐఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ టిసిఎస్, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, హిండాల్కో, టక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, యుపిఎల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## అంబానీతో చేతులు కలిపిన ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్


**ముంబై, నవంబరు 30:** ఫ్రెంచ్ ఫ్యాషన్ బ్రాండ్ ఎస్ఎంసిపి భారతమార్కెట్లోకి ప్రవేశించాలని నిర్ణయించింది. ఇందుకోసం అంబానీకి చెందిన రిటైల్ వెంచర్-రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. ఈ కంపెనీ సాండ్రో, మెజే, ఫోర్సెక్ బ్రాండ్ల కింద తన ఫ్యాషన్ ఉత్పత్తులను విక్రయిస్తోంది.

అంబానీతో ఒప్పందం తర్వత ఈ బ్రాండ్ దుస్తులు రిలయన్స్ రిటైల్ ద్వారా దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రియులకు విక్రయించవచ్చని తెలుస్తోంది. సాండ్రో అండ్ మజే 2024లో దేశంలో తమ మొదటి స్టోర్‌ని ప్రారంభిస్తుందని అంచనా. అంబానీతో ఫ్రెంచ్ కంపెనీ కొత్త భాగస్వామ్యం ఎస్ఎంసిపి కంపెనీని ప్రపంచవ్యాప్తంగా 47 దేశాల్లో విస్తరించడంలో భాగంగా జరిగింది. ప్రీమియం నుంచి లగ్జరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్‌ల వరకు దేశంలోని అగ్రగామి కంపెనీ అయిన రిలయన్స్ బ్రాండ్స్, బొట్టెగా వెనెటా, టిఫనీ అండ్ కో, వాలెంటినో, వెర్సేస్, జెగ్నా వంటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్రాండ్‌లతో భాగస్వామ్య కలిగి ఉంది. ఇటీవల రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్‌పర్సన్ నీతా అంబానీ రిలయన్స్ రిటైల్ మొదటి స్వదేశ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు.



## చైనా ఫుడ్ వ్యాపారంలోకి జాక్ మా..!

**చైనా, నవంబరు 30:** తాజాగా ఆలీబాబా ఫౌండర్ జాక్ మా ఆహార వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. మా కిచెన్ ఫుడ్ పేరుతో దీనిని ప్రజల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం కంపెనీ గతబుధవారం తూర్పు చైనాలోని జాక్ మా స్వస్థలమైన హాంగ్‌జౌలో స్టార్టప్ కంపెనీని రిజిస్టర్ చేశారు. ఇది ఇ-కామర్స్, టెక్ దిగ్గజం అలీబాబాకి కూడా స్థావంగా పనిచేస్తుంది. మా కొత్త వెంచర్ ముందుగా ప్యాక్ చేయబడిన ఆహారం, దిగుమతులు, ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడంపై దృష్టిపెడుతుందని నేషనల్ ఎంటర్‌ప్రైజ్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ పబ్లిసిటీ సిస్టమ్ సమాచారం ప్రకారం వెల్లడైంది. కంపెనీని 10 మిలియన్ యువాన్ల పెట్టుబడితో ప్రారంభించినట్లు తెలిసింది. జాప్ మా 100 శాతం యాజమాన్యాన్ని కలిగి ఉంది. సెటప్ చైనాలో రేడీమేడ్ మీల్స్ వ్యాపారంలో విస్తృతంగా వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు ఊహాగానాలు నడుస్తున్నాయి. చైనా ప్రధాన నగరాల్లో రెడీటూఈట్ భోజన కిట్లు, ఇతర రకాల ప్రీ - ప్యాకేజ్డ్ ఫుడ్‌లకు కూడా డిమాండ్ పెరిగింది. సాధారణ అసెంబ్లీ లేదా వంట అవసరమయ్యే ఫుడ్ బాక్స్‌ల విక్రయాలు 2018లో 10.6 బిలియన్ యూవాన్ నుంచి 29.1 బిలియన్ యువాన్‌కి దాదాపు మూడు రెట్లు పెరుగుదలను నమోదుచేసింది.



## లిస్టింగ్‌లో టాటా జోష్

**ముంబై, నవంబరు 30:** రెండు దశాబ్దాల తర్వాతటాటాల నుంచి వచ్చిన ఐపిఒ ఇన్వెస్టర్లను లాభాల్లో ముంచేసింది. తొలిరోజే ఏకంగా ఇష్యూ ధర కంటే 140శాతం లాభాలతో ప్రీమియం ధర వద్ద స్టాక్ మార్కెట్లో జాబితా చేయబడింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ పెట్టుబడిదారులకు ఊహించని లాభాలను తొలిరోజు అందించి లాభాల పంట పండించింది. చాలాకాలం ఎదురుచూపుల తర్వాతగురువారంఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో షేర్ జాబితా అయ్యిం ది. స్టాక్ 140 శాతం అద్భుత ప్రీమియం రేటు రూ.1190.95 వద్ద బిఎస్ఇలో, రూ.1200 రేటు వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ అయ్యాయి. షేర్లు లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే బిఎస్ఇలో స్టాక్ ధర ఇష్యూ రేటు కంటే దాదాపు 180శాతం పెరిగి రూ.1398కి చేరుకున్నాయి. వాస్తవానికి టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం తన షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.475-500గా ప్రకటించింది. అయితే తొలిరోజు నుంచే ఇష్యూ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను పొందింది. దీంతో గ్రేమార్కెట్లో భారీగా ప్రీమియం పెరిగింది. అయితే గురువారం మార్కెట్లో బలమైన లాభాలను పెట్టుబడిదారులకుఅందించింది. ఇది 18యేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టాటా గ్రూప్ నుంచి వచ్చిన ఐపిఒ కావడంతో అత్యధికంగా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. దీనికి ముందు చివరిగా 2004లో టిసిఎస్ ఐపిఒ టాటాల నుంచి వచ్చింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం ఐపిఒ నవంబరు 22న ప్రారంభమై నవంబరు 24న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.3,042 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. టాటా టెక్ ఐపిఒ 6.09కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్‌ను కలిగి ఉంది.

# వాణిజ్యం

## 'పోతే పోండి..బెదిరించొద్దు'.. అడ్వర్టైజర్లపై మస్క్ ఫైర్!

**న్యూయార్క్, నవంబరు 30:** తమ సామాజిక మాధ్యమం 'ఎక్స్'పై వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీలపై ఎలాన్ మస్క్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను చేసిన కొన్ని వ్యాఖ్యలను సాకుగా చూపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు. అలాంటి వారి ప్రకటనలు తమకు అవసరం లేదని, వెళ్లాలనుకునేవారు వెళ్లొచ్చని కఠినంగా వ్యాఖ్యానించారు. మరోవైపు ఇటీవల 'ఎక్స్'లో ఓ యూదు వ్యతిరేక పోస్టుకు మద్దతునిచ్చినందుకు మస్క్ తాజాగా క్షమాపణలు చెప్పారు. తాను ఇప్పటి వరకు చేసిన మెజేస్‌లలో ఇదే అత్యంత దారణమైన పోస్ట్ అని అన్నారు. 'ఎక్స్' నుంచి



వాణిజ్య ప్రకటనలను ఉపసంహారించుకోవాలని చూస్తున్న వారికి ఇది ఆయుధంగా మారిందని పేర్కొన్నారు. అయితే తాను యూదు వ్యతిరేకినని ప్రచారం చేస్తూ బెదిరించాలనుకోవద్దని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యల సందర్భంగా ఆయన ఓ అభ్యంతరకర పదాన్ని పలుసార్లు ఉపయోగించారు. అలాగే 'ఎక్స్'కు వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీల జాబితాలో ఉన్న వాల్ట్ డిస్నీ సిఇఒ బాబ్ ఇగర్ పేరును నేరుగా ప్రస్తావించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో 'గ్రేట్ రీ ప్లేస్‌మెంట్' పేరిట సామాజిక మాధ్యమాల్లో ఓ యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్న విషయం విదితమే. వామపక్షవాదులు, యూదులు కలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్వేతజాతి వ్యతిరేక ఉద్యమాన్ని నడుపుతున్నారన్నది 'గ్రేట్ రీప్లేస్‌మెంట్' సారాంశం. దీన్ని ఆధారం చేసుకొని ఇటీవల ఓ వ్యక్తి 'ఎక్స్'లో యూదు వ్యతిరేక పోస్ట్ చేశారు. దీనికి మస్క్ మద్దతు తెలిపారు. నాటి నుంచి మస్క్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం ఇజ్రయెల్‌లో ఆయన పర్యటించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్నవారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.